సాహితీ గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 299, పేజీలు : 10+4 వెల : 6.50

రేపు కడప, నంద్యాల జిల్లాల్లో సిఎం జగన్ పర్యటన 3లో

5 రాష్ట్రాలలో 1452 మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు 5లో

# ఇక భారీగా విద్యుదుత్పాదన



మంగళవారం విజయవాడలో విద్యుత్ సబ్‌స్టేషన్లు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

- రూ. 3,100 కోట్లతో 28 సబ్‌స్టేషన్లకు శ్రీకారం
- 12 కేంద్రాలు ప్రారంభం, మరో 16 స్టేషన్లకు శంకుస్థాపన
- కడపలో 750 మె.వా, అనంతపురంలో 100 మె.వా సోలార్ ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన
- భవిష్యత్తులో విద్యుత్ సరఫరా పుష్కలం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు28 ,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తురంగంలో అనేక ప్రయోజనకరమైన మార్పులు తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో మరో 25యేళ్ల వరకు కరెంటు ఉత్పత్తికి ఇబ్బంది లేకుండా విద్యుత్తురంగంలో విస్తృతస్థాయిలో పెట్టుబడులు పెడుతున్నామన్నారు.పలు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని పునరుద్ఘాటించారు.ప్రతి ప్రాంతానికి నాణ్యమైన విద్యుత్తును అందివ్వాలనేదే ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.విద్యుత్తు సబ్‌స్టేషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి కష్టాలు తీరనున్నాయన్నారు. రాష్ట్రంలో ఏకకాలంలో 28 ఎపి ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్లు, కడపలో 750 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్,అనంతపురంలో 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల నిర్ణయం తీసుకున్నారు.నిర్దేశిత విద్యుత్తు సబ్‌స్టేషనులు ప్రారంభం, శంకుస్థాపనల బృహత్తర కార్యక్రమానికి.సోలార్ ప్రాజెక్టుల పనుల ప్రారంభానికి మంగళవారం సిఎం జగన్ మజిలీ కార్యాలయం నుంచి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.3100కోట్లు విలువైన ఎపి ట్రాన్స్‌కు చెందిన 28 సబ్‌స్టేషనులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది, వీటిలో 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవం సిఎం జగన్ వర్చువల్‌గా నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, సత్యసాయి, ప్రకాశం, గుంటూరు, ఏలూరు, పశ్చిమ గోదావరి, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పల్నాడు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, అన్నమయ్య జిల్లా పరిధిలోని 28 ప్రాంతాల్లో 132/33 కేవీ,220/132 కేవీ, 400/220 కేవీ,400/132 కేవీ సామర్థ్యాలతో ఈ సబ్‌స్టేషన్లు ఏర్పాటు ≫2



చంద్రబాబు బెయిలు రద్దుపై 'సుప్రీం' విచారణ

## డిసెంబర్ 8కి వాయిదా

ఈలోగా కౌంటర్ దాఖలుకోసం బాబుకు నోటీసులు జారీచేసిన సుప్రీంకోర్టు

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసుల తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు హైకోర్టు ఇచ్చిన సాధారణ బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టు విచారణను డిసెంబర్8కి వాయిదా వేసింది.ఈ లోపుగా కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీం కోర్టును ఎపి సిఐడి ఆదేశించింది.స్కిల్ స్కామ్ కేసులో విజయవాడ ఎసిబి కోర్టు చంద్రబాబుకు జ్యూడిషియల్ కస్టడీ విధించింది.ఆయనకు ఎసిబి కోర్టు బెయిల్‌కు నిరాకరించడంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.అక్కడ ఆయన నాలుగు వారాలు మధ్యంతర బెయిల్‌ను ఆరోగ్యకారణాల రీత్యా హైకోర్టు మంజూరు చేసింది.అనంతర పరిణామాల్లో చంద్రబాబు తరపు న్యాయవాదులు ఆయన సాధారణ బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో వాద,ప్రతివాదనలు జరిగాయి.ఈ క్రమంలో ఈ నెల 20న స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కీలక నిందితునిగా ఉన్న విపక్షనేత చంద్రబాబు ≫2



మంగళవారం బట్నవిల్లిలో యువతతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న నారా లోకేశ్

## రాష్ట్రాన్ని గంజాయి కేపిటల్‌గా మార్చిన జగన్

ఓటుతో యువత పవర్ చూపించాలి

టిడిపి, జనసేన ప్రజా ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు

మార్పుకోసం యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి

యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 28, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ అధినేత సిఎం జగన్ ఎపిని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశాడని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. అమలాపురం నియోజకవర్గం బట్నంవిల్లిలో యువతతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్ యువత అడిగిన పలు ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. అమలాపురంకి ట్రైన్ సౌకర్యం ఉంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, మాకు నిరుద్యోగ భృతివద్దు ఉద్యోగాలుకావాలని విద్యార్థులు అన్నారు. విద్యార్థులతో లోకేష్ మాట్లాడుతూ నాది కాలేజ్ లైఫ్ అని జగన్‌ది జైల్ లైఫ్‌అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు హయాంలో ఎపి జాబ్ క్యాపి ≫2

## తెలంగాణలో ముగిసిన ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు28:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. దాదాపు నెల రోజులుగా హోరెత్తించిన మైకులు బంద్ అయ్యాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగిసింది. అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9వ తేదీన ప్రకటన వెలువగా... ఈనెల మూడో తేదీన నోటిఫికేషన్ విడుదలైంది. ప్రకటన కంటే ముందే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. నామినేషన్ల ఘట్టం పూర్తయ్యాకి ప్రచారం మరింత ఉధృతంగా సాగింది. ప్రచార రథాలు, పాటలు, బహిరంగ సభలు, పాద యాత్రలు, ర్యాలీలు, బైక్ షోలు ఒకవైపు సాగగా, మరోవైపు అభ్యర్థులు, వారి అనుచరులు గడపగడపకు వెళ్లి ఓటర్లను కలవడం ఇలా తమకు తోచిన పద్దతులలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

ప్రచారం జరిగినన్ని రోజులు అభ్యర్థులు ఉదయాన్నే సభల నిర్వహణకోసం జనసమీకరణ చేసుకొని సభల్లో పాల్గొని తర్వాత రాత్రికి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలవ డంతో ముగించేవారు. అధికార భారత్ రాష్ట్ర సమితితో పాటు ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి విస్తృతంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాయి. మజ్లీస్, బిఎస్పీ, వామపక్షాలు సహా ఇతర పార్టీలు,స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించాయి. ఆయా పార్టీల తరఫున అగ్రనేతలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార సభలు, సమా వేశాలు,ర్యాలీలు, రోడ్‌షోలలో పాల్గొన్నారు.విమ ర్శలు, ప్రతి విమర్శలతో ఎన్నికల ప్రచారం కదన రంగాన్ని తలపించింది.

బిసిల అభ్యున్నతికోసం

## పలు సంక్షేమ పథకాలు

మహాత్మా జ్యోతిరావుపూలే జాతి మరువలేని మహనీయుడు

ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్



**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు,బలహీనవర్గాల అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పూలే ఆదర్శాలు, ఆశయాల కనుగుణంగా తమ ప్రభుత్వ బడుగు,బలహీనవర్గాల సంక్షేమానికి పలు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. బలహీనవర్గాల్లో మహిళలుచదువుకోవాలని ఆశించారన్నారు. దేశంతో మహిళావిద్యకోసం పూలే స్ఫూర్తితోనే తొలి మహిళా విద్యాలయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడ,సంఘం సేవకుడిగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను మరువలేమన్నారు. వై(ట్విటరు)లోను ఆయన సిఎం జగన్ పూలేకి ఘన నివాళిని అర్పించారు. ఈ సందర్భంగాను, సిఎంవో కార్యాలయ వర్గాల ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి జ్యోతిరావు పూలే సామాజానికి చేసిన సేవలను స్మరించారు. పేదల సంక్షేమానికి, బడుగు బలహీన, అణగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేసారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహనీయుడు సైతం ఆయనను ఆదర్శనీయంగా తీసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తోందన్నా, ప్రధానంగా బిసిల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు,బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సేవలందిస్తూ వస్తోందన్నారు. మంత్రివర్గంలో బిసిలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు..ఉప ముఖ్యమంత్రి పదవితో కలిపి ఏడుగురికి మంత్రివర్గంలో స్థానం కల్పించామన్నారు.బీసీలకుశాసన సభ స్పీకరు పదవినిచ్చామన్నారు.. బీసీల స్థితిగతుల అధ్యయనం, వారి సమస్యలకు శాశ్వత ప్రతిపాదికన పరిష్కారానికి బీసీ కమీషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.వివిధ పథకాల ద్వారా గత 55 నెలల్లో మొత్తం సుమారు.2.90కోట్ల మంది బీసీలకు దాదాపు 50వేల కోట్లుపైగా పయోజనం కల్పించినట్లు చెప్పారు.

ప్రతి బీసీ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు, వృత్తుల పరంగాను, విద్యా విషయకంగాను, ఆర్థికంగాను వారికి అండగా నిలుస్తోందన్నారు. బిసిలకు కులాల వారిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తానన్న ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకున్నట్లు సిఎం జగన్ తెలిపారు. వాగ్దానానికి అనుగుణంగా బిసి కులాలకు ప్రత్యేకంగా సంక్షేమ,ఆర్థిక సంస్థలు(కార్పోరేషన్లు) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ ≫2

## రాష్ట్రంలో సాగుతున్న సంస్కరణల పాలన

నెల్లిమర్లలో సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో మంత్రి ధర్మాన

పేద, బలహీనవర్గాల సంక్షేమానికి పలుచర్యలు: డిప్యూటీ సిఎం రాజన్నదొర



మంగళవారం నెల్లిమర్లలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రలో మాట్లాడుతున్న ధర్మాన

**నెల్లిమర్ల ( విజయనగరం జిల్లా) నవంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి సంస్కరణల పాలన అందిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా నెల్లిమర్ల నగరపంచాయితీలోని మొయిద జంక్షన్ వద్ద ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ధర్మాన మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలతో ముందుకు వెళ్తూ సిఎం జగన్మోహనరెడ్డి అణగారిన వర్గాలకు, పేద, బడుగు బలహీన వర్గాలకు మంచి జరిగే విధంగా సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన వివరించారు.జగన్ పాలన గొప్పదని అన్నారు. పాలనను సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకు తీసుకువెళ్లారని అన్నారు. గత పాలనలో లంచాలతో బెంబేలెత్తిపోయిన జనం నేడు ఎలాంటి లంచాల వ్యవస్థ లేకుండానే నేరుగా పథకాలు, ఆర్థిక సదుపాయాలు అందుకుంటున్నారని అన్నారు. సిఎం జగన్ అధికారానికి ముందే పూర్తి ఆలోచనలతో వచ్చారని, వాటిని ముఖ్యమంత్రి హోదాలో అమలుచేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్య రంగాల్లోచేసిన అభివృద్ధి విశేషంగా చెప్పుకోవచ్చని ≫2



నెల్లిమర్ల సభకు హాజరైన జనసందోహం



మంగళవారం టన్నెల్ నుండి బయటకు వచ్చిన కార్మికుడిని పూలమాలతో స్వాగతిస్తున్న సిఎం పుష్కర్‌సింగ్

ఎట్టకేలకు బాహ్య ప్రపంచంలోకి

## 41 మంది 'టన్నెల్' కూలీలు

ఫలించిన ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నిక్

41 అంబులెన్స్‌ల్లో ఆసుపత్రులకు తరలింపు

టన్నెల్ వద్ద పూలమాలలతో స్వాగతించిన సిఎం పుష్కర్‌సింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా వద్ద ఉన్న సొరంగంలో చిక్కుకుని పోయిన 41 మందిని ఎట్టకేలకు సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారు. ఇందుకు సాహసోపేతంగా కృషిచేసిన ఎన్‌డిఆర్ఎఫ్, ర్యాట్‌హోల్ డ్రిల్లింగ్ సిబ్బందిని ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి అభినందించారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటలు దాటిన తర్వాత మొత్తం 41 మంది సొరంగంలోని కార్మికులను బయటకు తీసినట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం 60 మీటర్ల రాక్ ప్రాంతాన్ని ఎంతో ధైర్యంతో ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నిక్‌తో తవ్వి వారందరిని ఒక పెద్ద పైపులైన్‌ద్వారా బయటకు తీసుకురాగలిగారు. ప్రతి కార్మికుడు అనేక వాతావరణ పరిస్థితులను ఎదుర్కొన్నారు. సుమారు 14 డిగ్రీల సెల్సియస్ మాత్రమే ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యేకంగా రూపొందించిన స్ట్రెచర్లపై కార్మికులను బయటకు తీసుకువచ్చారు. రెండు మీటర్ల వెడల్పు ఉన్న పైపులైన్‌ను రంధ్రాల్లోకి చొప్పించి కొండప్రాంతాని తవ్వారు. ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది ముందు పైపులను లోపలికి పంపించి చిక్కుకుపోయిన కార్మికుల పరిస్థితిని అంచనా వేసారు. తదనంతరం క్షణం ఆలశ్యం చేయకుండా రక్షణ కార్యకలాపాలు ప్రారంభించారు. 60 మీటర్ల లోతున ఉన్న సొరంగం ప్రాంతం నుంచి కొండగరాయి, శిథిలాలనువేరుచేస్తూ కార్మి ≫2

## ఇద్దరు ఐఎఎస్‌లకు జైలు, జరిమానా

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం కీలక శాఖలో ఐఎఎస్ అధికారులుగా ఉన్న ఇద్దరికి హైకోర్టు నెల రోజుల పాటు జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా రూ.1000 జరిమానా విధించింది.ఈ ఇద్దరు అధికారులు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఒక కేసు విషయంలో విస్మరించారని న్యాయస్థానం ఆరోపణ,దీనిపై పూర్వాపరాలను విచారించిన హైకోర్టు ఐఎస్ అధికారులు శ్యామలరావు, పోలా భాస్కర్‌లు ఉద్దేశపూర్వకంగా హైకోర్టు ఆదేశాలను పాటించలేదని భావించింది. వారిద్దరు కోర్టు దిక్కారణకు పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలున్నందున వారికి శిక్షను ఖరారు చేసింది. కోర్టు దిక్కారణ పరిధిలో అధికారులు ఇద్దరు నేరస్తులుగా హైకోర్టు భావించింది.వారిద్దరికి నెల రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించింది.

వారు వచ్చే నెల 8వ తేదిలోపుగా రిజిస్ట్రార్ జ్యూడిషియల్ వద్ద లొంగిపోవాలని హైకోర్టు ఆదేశించింది. లభించిన సమాచారాన్ని అనుసరించి ఐఎస్ అధికారులు శ్యామలరావు, పోలా భాస్కర్‌లు హైకోర్టును తమ శిక్షణ విషయంలో పునఃసమీక్షను జరిపాలని అభ్యర్ధించినట్లు సమాచారం.తమ న్యాయవాదుల ద్వారా హైకోర్టులో అభ్యర్ధన పత్రాలు సమర్పించినట్లు సమాచారం.



మంగళవారం న్యూఢిల్లీలో న్యాయసహాయ సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ము, సిజెఐ చంద్రచూడ్

# సంస్కరణల పాలన

అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఏం అభివృద్ధి సాధించిందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసి ఎలాంటి అభివృద్ధిని సాధించలేకపోయారని అన్నారు. జన్మభూమి కమిటీలు పెట్టి జేబులు నింపేసుకున్నారని అన్నారు. 1,208 కోట్ల రూపాయిలతో భూములను కొనుగోలు చేసి, 32 లక్షల కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేసి ఊళ్లకు ఊళ్లే నిర్మించిన ఘనత జగన్మోహనరెడ్డిది అని అన్నారు.2 లక్షల 40 వేల కోట్ల రూపాయిలను సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జమ చేయడం జరిగిందని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి హక్కులైతే పేదలకు సుమారు 37 లక్షల ఎకరాలపై హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత 76 సంవత్సరాలుగా ఎవరూ చేయని భూ సమగ్ర సర్వేకు జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టడం గొప్ప విషయమని అన్నారు. దీని ద్వారా ఎన్నో దశాబ్దాల సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని అన్నారు. సర్వే ప్రయోజనాలను రైతులను అడిగితే తెలుస్తుందని ధర్మాన అన్నారు. పేదలకు మంచి విద్య నందించే కార్యక్రమాన్ని జగన్మోహనరెడ్డి చేపట్టారని అన్నారు. చంద్రబాబునాయుడు చేసిన తప్పిదం వల్ల మన రాష్ట్ర రాజధాని ఏదో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. పదేళ్ల పాటు అప్పటి రాజధాని హైదరాబాద్‌లో ఉంటూ కొత్త రాజధాని నిర్మాణం చేసుకోవచ్చని విభజన సమయంలో కమిటీ చేసిన సూచనలను చంద్రబాబు నిర్లక్ష్యం చేశారని అన్నారు. అన్ని రంగాలూ అభివృద్ధి చెందిన విశాఖను జగన్ పాలనా రాజధానిగా ప్రకటిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు చేయడం దారుణమని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ పాలనా రాజధాని ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విశాఖ రాజధానిని ఎవరు వ్యతిరేకించినా వారికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబుతారని అన్నారు. రోడ్ల గుంతలు పదినెలల మాత్రాన పరిపాలన బాగోలేదని విమర్శించడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికే ఎన్నో సమస్యలు పరిష్కారం చేశామని, మరింతో అభివృద్ధి సాధించామని అన్నారు. మిగిలిన సమయంలో మరి కొన్ని సమస్యలను పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనకు, తాజా వైఎస్సార్సీపీ పాలనకు తేడాను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి వల్లనే అన్ని సామాజిక వర్గాలకు మంత్రి పదవులు వచ్చాయని ఆయన వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా రాజకీయ రాజ్యాంగ బద్ధ పదవులు ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం జగన్మోహనరెడ్డి వల్లనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు అన్ని రకాలుగా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులను, డ్వాక్రా మహిళలను మాఫీ పేరుతో మోసం చేశారని అన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి అవకాశం ఉన్న మేరకు ఆయన కుటుంబీకులకే పదవులు ఇచ్చుకున్నాడని అన్నారు.రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు జగన్మోహనరెడ్డి ఒక్కరేనని అన్నారు.విజయనగరం జిల్లా భోగాపురంలో 5 వేల కోట్ల రూపాయిలతో నిర్మిస్తున్న విమానాశ్రయం వల్ల ప్రపంచ పటంలో భోగాపురానికి గుర్తింపు వచ్చిందని అన్నారు.

# ఇక భారీగా విద్యుదుత్పాదన

చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఇవాళ ప్రారంభించిన సబ్‌స్టేషన్లను స్థానికులకే అంకితం ఇస్తున్నామన్నారు. రైతులకు తొమ్మిదిగంటల పాటు పగటి పూట విద్యుత్తు అందిస్తున్నారు.ఇది అధికారంలోకి రాగానే తీసుకున్న నిర్ణయం అన్నారు. దేవుడి దయ,ప్రజలందరి చల్లని దీవెనలతో ఈ రోజు మంచి కార్యక్రమం చేస్తున్నా మన్నారు.14 జిల్లాల్లో విద్యుత్తు పంపిణీ వ్యవస్థ తాము తీసుకున్న నిర్ణయం వలన బలోపేతమవుతుందన్నారు.28 సబ్‌స్టేషన్‌ల్లో కొన్నింటిని ప్రారంభించామన్నారు.కొన్నింటికి శంకుస్థాపన చేసామన్నారు.రికార్డు స్థాయిలో పనులు ప్రారంభించిన సబ్‌స్టేషన్లు పూర్తి అవుతాయన్నారు.గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు,వీఆర్‌పురం,ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవల తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయన్నారు.ఆ సమస్యను పరిష్కరిస్తూ అక్కడ సబ్‌స్టేషన్లు ఇవాళ ప్రారంభించానన్నారు. వాటినీ తాను ప్రజలకు అంకితమిచ్చానన్నారు.దాదాపు రూ.3099 కోట్లతో సబ్‌స్టేషన్లకోసం ఖర్చు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించామన్నారు. రూ.3400 కోట్లతో 800 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రారంభపనులు చేపడుతున్నామన్నారు. విద్యుత్తు రంగంలో తాజా పెట్టుబడుల వలన అదనపు ఉద్యోగాలు వస్తాయన్నారు.20 విద్యుత సబ్‌స్టేషన్‌ల్లో 200మందికి ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు. 85- మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్టు వల్ల 1700మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. హెచ్‌పిసిఎల్‌తో రూ.10వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం పెడుతున్నామన్నారు. సోలార్,విండ్.పీఎస్పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను వీరు పెడుతున్నారన్నారు. దాదాపుగా 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యరహిత విద్యుత్తు రాష్ట్రానికి మేలు చేస్తోందన్నారు. పలు విద్యుత్తు ప్రాజెక్టులను ఈ రోజు ఇక్కడి నుంచి ప్రారంభిస్తూ ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా,వర్చువల్‌గా పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు అన్నారు. వీటన్నింటి కోసం దాదాపుగా రూ.6500కోట్లు పెట్టుబడి అవుతుందన్నారు.మరో వైపున అవేరా స్కూటర్లు తయారీ సంస్థకు శ్రీకారం చుడుతున్నామన్నారు.ఇప్పటికే ఇందులో 100కి ఉపాధి ఉంటే,మరో 100కి ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్రంలో ట్రాన్‌మిషన్ కెపాసిటిని పెంచుతూ నాణ్యమైన రైతుకు విద్యుత్తును అందిస్తున్నామన్నారు. ఇది మరింతగా పెంచాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.విద్యుత్తు రంగంలో మనం అనుహ్యమైన మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు.ఈ రంగంలో మనం తీసుకుని వస్తున్న మార్పులు సామాన్యులనుంచి అందరికి ఉపయోగమన్నారు. రైతులకు ఎటువంటి విద్యుత్తు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇంధన రంగంలో మనం ఆహ్వానించిన మేరకు పెట్టుబడులు వస్తున్నాయి.ఇవి రాబోయే రోజుల్లో మరింత విస్తృతమవుతాయన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ. పారిశ్రామిక, డోమెస్టిక్ రంగాల్లో విద్యుత్తు సమస్యలు ఉండకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. డిస్కమ్‌ల పరిధిలో ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్తును అందుబాటులో ఉంచే ప్రయత్నం జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో భవిష్యత్తులో అన్ని ప్రాంతా లకు అందుబాటులో ఉండే విధంగా సబ్‌స్టేషన్లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.శివారు ప్రాంతాలకు సైతం విద్యుత్తును నిరాటకంగా సరఫరా అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

వీటిని మరింత పటిష్టం చేస్తామన్నారు.ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు రంగంలో ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు. సిఎం జగన్ ఇచ్చిన మాటను అనుసరించి వ్యవసాయం, ఆక్వా, పశుసంవర్ధకం, ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఇతరులు 39.64 లక్షల మంది లబ్ధిదారులకు ఈ అక్టోబరు నెలాఖరు నాటికి రూ.46,581 కోట్లు రాయితీ ఇచ్చామన్నారు.పెట్టుబడుల సదస్సులో జరిగిన ఒప్పందాలను అనుసరించి రూ.52,015 పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయన్నారు. అంతేకాకుండా ఈ రంగంలో 12,686 మందికి ఉద్యోగవకాశాలు కల్పించామన్నారు.

ఉచిత విద్యుత్తు కోసం రూ.1700కోట్లు ఖర్చు పెట్టామన్నారు. పూర్తి స్థాయిలో ఫీడర్లు ఏర్పాటు చేసామన్నారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,ఎండి ఎపి జెన్కో,జెఎండీ ఎపి ట్రాన్స్‌కో కెవీఎన్ చక్రధర్‌బాబు, జెఎండి విజిలెన్స్ సెక్యూరిటీ బి,మల్లారెడ్డి ఆయా డిస్కంల సిఎండిలు పృధ్వీతేజ్, జె.పద్మజనార్ధనరెడ్డి, కె.,సంతోషరావు, సోలార్ పవర్ కార్పోరేషన్ ఇంచార్జి ఎండీ/సిఇఒ కమలాకర్ బాబు, ఎపి ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్ ఏవీకే భాస్కర్, డైరెక్టర్ ఫైనాన్స్ టీ.వీరభద్రరెడ్డి, ట్రాన్స్‌కో విజిలెన్స్ జెఎండీ మల్లారెడ్డి, ఆయానా, స్ప్రింగ్ అగ్నిత్రా, సోలార్ ఎనర్జీ, ఎపి సిక్స్ ప్రైవేటు లిమిటెడ్, అవేరా ఏఐ మెబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం హైదరాబాద్‌లో జిహెచ్‌ఎంసి కార్మికులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# డిసెంబర్ 8కి వాయిదా

నాయుడుకు ఎపి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్‌ను అనుసరించి ఆయన ఈ నెల 28న రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్ళాల్సిన అవసరంలేదని హైకోర్టు స్పష్టం చేసింది. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిసాయని స్పష్టం చేసింది.29వ తేది నుంచి రాజకీయ ర్యాలీలు,సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే ఈ నెల 30న ఎసిబి కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాలని చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు ఆదేశించారు. చికిత్సకు సంబంధించిన నివేదికను ఎసిబి కోర్టులో అందించాలని ఆదేశాలు జారీచేసారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఈనెల 20వ తేదిన ఇచ్చిన సాధారణ బెయిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భారత అత్యున్నత న్యాయ స్దానంలో పిటిషన్ దాఖలు చేసింది.

ఈ పిటిషన్‌పై ఈ నెల 28వతేది మంగళ వారం సుప్రీంకోర్టు విచారణ నిర్వహించే అవకాశాలున్నాయి. జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలో 16వ కోర్టులో ఐటం నెంబరు 64కింద ఈ కేసు లిస్టు అయింది.స్కిల్ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి,ఆ నిధులను తెలుగుదేశం పార్టీ ఖాతాలకు మళ్లించారనేందుకు సిఐడి ఎలాంటి ఆధారాలు సమర్పించలేదంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు ఎపి హైకోర్టులో వాదించారు. సిఐడి న్యాయవాదులు తమ వాదనను విన్పించారు.అయితే ఆరోగ్యకారణాలు, చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని ఎపిహైకోర్టు చంద్రబాబుకు సాధారణ బెయిల్ ఇచ్చింది.అయితే సందర్భంలో హైకోర్టు న్యాయమూర్తి మిని ట్రయల్ నిర్వహించడంతో పాటు, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడంలో పొరబడిందని,అందువలన చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఎపి సిఐడి సుప్రీం కోర్టును ఈ నెల 21 ఆశ్రయంచింది, మెరిట్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయడం ద్వారా హైకోర్టు తన పరిధిని ఉల్లంఘించిందని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సిఐడి భారత అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్ధించింది.ఈ నేపథ్యంలో మంగళవారం చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం చంద్రబాబు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు అంశాన్ని వచ్చే నెల 8న వరకు స్కిల్‌స్కామ్ కేసులో ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది. అయితే ర్యాలీలు,రాజకీయ కార్యకలాపాల్ల పాల్గొనవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# పథకాలు

చేయడంతో పాటు,ఆయా కార్పోరేషన్లు నామినేటేడ్ ఛైర్మనులను ఏర్పాటు చేసామన్నారు. ఇందులో మహిళలకు ఛైర్మన్ పదవుల్లోను,డైరెక్టరు పదవుల్లోను 50శాతానికిపైగా అవకాశం కల్పించామన్నారు.139 బీసీకులాలకు న్యాయం చేసే దిశలో 56 బిసి కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు. బిసి, ఉపకులాలకు ప్రాతినిధ్యం వహించేవిధంగా 56 బిసికార్పోరేషన్లు పనిచేస్తాయని సీఎం జగన్ స్పష్టం చేసారు.ప్రభుత్వం ఇస్తున్న సామాజిక భద్రతా పించన్లకు మాజీ జడ్పీటిసి, మాజీ ఎంపిటీసి, మాజీ సర్పంచ్‌లను కూడా అర్హులుగా నిర్ధారిస్తూ తక్షణం ఆదేశాలు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసామన్నారు.

| SINGAM KUIL GREEN TUESDAY | |
|---|---|
| DrawDate on:28/11/23 | |
| DAY - SINGAM SERIES Dr No:215 | DAY - KUIL SERIES Dr No:215 |
| 1st Prize Rs.100000/- 551478 | 1st Prize Rs.100000/- 723659 |
| 2nd Prize Rs.7000/- 37505 | 2nd Prize Rs.7000/- 95303 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01512 03914 27407 35487 36881 | 02643 13484 28652 66029 67002 |
| 61600 61799 85125 91249 96254 | 73270 74345 75063 75821 78718 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1180 2308 3173 5642 7124 7421 8630 | 1583 3586 4169 5459 6839 7146 7814 |
| 8850 9174 9352 | 8014 8087 8151 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0055 1575 2040 2321 2882 4208 5230 | 0883 1628 2369 2877 3263 5272 6113 |
| 6271 8460 8468 | 7489 8256 8291 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 1693 3802 5113 5974 7339 8863 | 0062 1389 2970 4415 5753 7559 9160 |
| 0455 2064 3815 5218 6096 7348 8944 | 0151 1484 2977 4435 5841 7591 9267 |
| 0586 2145 3833 5253 6135 7499 9082 | 0163 1760 3061 4468 5912 7663 9454 |
| 0677 2224 3908 5321 6218 7502 9369 | 0166 1870 3180 4480 6096 7672 9527 |
| 0734 2231 3963 5332 6366 7865 9384 | 0230 1926 3221 4566 6153 7736 9608 |
| 0781 2409 4045 5333 6379 7875 9494 | 0466 2081 3356 4594 6212 7747 9657 |
| 0799 2466 4141 5374 6437 8063 9507 | 0597 2118 3379 4688 6220 7930 9668 |
| 0992 2487 4256 5514 6546 8095 9512 | 0669 2212 3469 4750 6684 8234 9672 |
| 1030 2554 4264 5533 6818 8198 9788 | 0730 2216 3572 4838 6857 8293 9709 |
| 1152 2641 4608 5541 6859 8251 9962 | 0787 2442 3673 4984 7062 8442 9883 |
| 1300 2917 4616 5590 6970 8305 | 0819 2504 3889 5218 7164 8507 |
| 1304 2965 4679 5839 7018 8360 | 0918 2526 3972 5288 7316 8544 |
| 1399 3223 4760 5928 7102 8443 | 0929 2575 4296 5536 7318 8869 |
| 1441 3332 4823 5935 7169 8521 | 1104 2718 4297 5581 7535 9023 |
| 1449 3481 4877 5969 7329 8837 | 1118 2943 4351 5725 7551 9158 |

| ROSA DEAR SUPER TUESDAY | |
|---|---|
| DrawDate on:28/11/23 | |
| DAY - ROSA SERIES Dr No:215 | DAY - DEAR SERIES Dr No:215 |
| 1st Prize Rs.100000/- 898824 | 1st Prize Rs.100000/- 237980 |
| 2nd Prize Rs.7000/- 30447 | 2nd Prize Rs.7000/- 38159 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01952 31022 35791 45674 50427 | 12635 19208 37153 39725 61944 |
| 56006 56731 74724 97657 98664 | 67179 71442 72937 75579 94230 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0673 1008 2408 4543 6297 7151 7596 | 0170 0412 1308 1450 3663 5843 6964 |
| 7854 9351 9448 | 8914 9469 9960 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1125 1154 1788 3250 4693 5266 6320 | 3214 4825 5317 6829 6904 7390 7872 |
| 6554 7583 9672 | 8988 9491 9565 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0090 1728 2920 4290 5921 7554 8943 | 0084 1739 3534 4353 5723 7595 9108 |
| 0137 1891 2926 4438 6059 7571 9099 | 0115 1788 3543 4370 5825 7655 9217 |
| 0144 1973 3034 4758 6092 7761 9475 | 0229 1893 3578 4500 6062 7703 9315 |
| 0284 1987 3073 4864 6247 7777 9536 | 0275 1919 3674 4609 6133 7760 9410 |
| 0715 2109 3166 5188 6258 7815 9557 | 0313 2208 3721 4615 6179 7817 9511 |
| 0734 2335 3174 5267 6278 7827 9605 | 0427 2263 3724 4652 6181 7848 9580 |
| 0763 2390 3296 5515 6321 7987 9654 | 0448 2302 3761 4731 6235 7858 9645 |
| 0818 2399 3340 5533 6460 8070 9835 | 0584 2415 3778 4733 6266 7925 9755 |
| 1131 2427 3397 5565 6685 8113 9986 | 0715 2698 3818 4765 6549 7938 9798 |
| 1175 2481 3444 5576 6840 8238 9996 | 0841 2715 3930 4815 6616 8083 9914 |
| 1351 2615 3774 5618 6868 8325 | 1280 2836 3948 5001 6751 8165 |
| 1390 2772 3800 5738 7240 8437 | 1306 2863 3960 5325 7279 8279 |
| 1442 2840 3999 5755 7324 8576 | 1346 3212 4027 5351 7395 8360 |
| 1574 2859 4007 5855 7402 8757 | 1405 3341 4065 5416 7482 8659 |
| 1642 2873 4117 5864 7509 8760 | 1489 3346 4348 5619 7526 8697 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY | |
|---|---|
| DrawDate on:28/11/23 | |
| DAY - THANGAM SERIES Dr No:215 | DAY - VAIRAM SERIES Dr No:74 |
| 1st Prize Rs.100000/- 488126 | 1st Prize Rs.50000/- 371312 |
| 2nd Prize Rs.7000/- 58476 | 2nd Prize Rs.7000/- 12848 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15790 43384 55026 56124 64404 | 17299 24896 30684 53319 60190 |
| 76011 82669 93614 94417 95011 | 69046 77147 79761 91296 98997 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1059 3293 3522 3776 6515 6658 6704 | 2136 3488 3740 4771 5970 6498 8128 |
| 7141 8038 9414 | 8512 9586 9783 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1742 2430 2467 3138 5165 5260 6856 | 1160 2139 2223 3869 4531 5948 6612 |
| 7336 8687 9517 | 9246 9306 9359 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0173 1510 2928 4570 5991 7121 9156 | 0085 2023 3443 4338 5752 6825 8920 |
| 0309 1612 2976 4642 6025 7283 9175 | 0166 2113 3451 4379 5788 6876 9065 |
| 0366 1755 3072 4907 6036 7288 9244 | 0225 2143 3462 4398 5863 6959 9107 |
| 0582 1766 3108 4968 6138 7334 9315 | 0331 2183 3505 4642 5927 7079 9150 |
| 0924 1899 3157 5174 6167 7412 9474 | 0449 2313 3514 4765 5956 7243 9169 |
| 0944 2005 3265 5181 6296 7421 9479 | 0507 2338 3516 4826 6026 7344 9256 |
| 0956 2229 3399 5304 6388 7985 9535 | 0508 2433 3663 4889 6033 7549 9341 |
| 0963 2355 3495 5322 6409 8019 9750 | 0552 2528 3752 5069 6149 7680 9372 |
| 1102 2396 3502 5331 6471 8182 9948 | 0609 2535 3790 5181 6292 7813 9444 |
| 1131 2519 3539 5354 6503 8244 9978 | 0691 2728 3936 5208 6399 7843 9992 |
| 1245 2580 3632 5811 6673 8278 | 1697 2744 3955 5246 6512 8123 |
| 1258 2607 3643 5839 6697 8588 | 1708 3058 3957 5396 6555 8221 |
| 1324 2743 3814 5843 6720 8807 | 1724 3252 4112 5440 6556 8384 |
| 1459 2854 4259 5951 6806 8853 | 1820 3302 4174 5508 6570 8394 |
| 1466 2915 4365 5952 6966 9017 | 1917 3351 4312 5559 6734 8662 |

| NALLANERAM MANI CHANCE TUESDAY | |
|---|---|
| DrawDate on:28/11/23 | |
| DAY - NALLANERAM SERIES Dr No:215 | DAY - MANI SERIES Dr No:74 |
| 1st Prize Rs.50000/- 413249 | 1st Prize Rs.50000/- 625161 |
| 2nd Prize Rs.7000/- 43570 | 2nd Prize Rs.7000/- 12841 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04919 09472 15260 16673 20505 | 14433 15531 16790 38760 61610 |
| 31501 39217 43092 52281 72609 | 63842 66443 69332 85178 85930 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0028 1770 4196 4248 4796 5342 6397 | 0757 2521 3003 4651 5367 5452 5625 |
| 6826 7958 9294 | 6343 7311 9388 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1078 1091 1769 2233 2871 2879 3681 | 0410 1300 1591 2069 3152 3903 5354 |
| 4608 8374 9492 | 5502 6623 9142 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 2058 3766 5220 6458 7926 8543 | 0024 1552 3305 4753 5802 6810 8262 |
| 0444 2078 3916 5329 6589 7959 8845 | 0081 1635 3326 4776 5805 6959 8290 |
| 0450 2082 3988 5507 6768 7989 8919 | 0164 1661 3376 4795 5985 7139 8372 |
| 0619 2104 4088 5643 6804 8121 9034 | 0276 1667 3471 5053 6020 7159 8481 |
| 0770 2203 4135 5769 7052 8131 9109 | 0353 1669 3525 5086 6081 7245 8610 |
| 1044 2318 4175 5791 7135 8153 9291 | 0395 1746 3884 5152 6127 7531 8700 |
| 1048 2646 4376 5810 7190 8158 9423 | 0416 1799 3896 5207 6136 7539 9164 |
| 1200 2863 4447 5907 7235 8242 9455 | 0599 1938 4074 5215 6137 7545 9420 |
| 1263 2916 4554 5922 7371 8253 9502 | 0601 2030 4193 5232 6293 7727 9492 |
| 1337 3010 4555 6066 7404 8339 9696 | 0817 2192 4259 5393 6303 7799 9694 |
| 1429 3315 4780 6077 7461 8344 | 0974 2204 4368 5441 6344 7803 |
| 1476 3350 4967 6107 7667 8415 | 1150 2364 4377 5529 6640 7816 |
| 1500 3541 5099 6125 7744 8489 | 1313 2473 4398 5546 6749 8080 |
| 1783 3606 5135 6208 7837 8492 | 1338 2504 4399 5563 6753 8107 |
| 1851 3686 5167 6394 7876 8493 | 1525 2585 4653 5742 6773 8132 |

| KUMARAN VISHNU MOON TUESDAY | |
|---|---|
| DrawDate on:28/11/23 | |
| DAY - KUMARAN SERIES Dr No:215 | DAY - VISHNU SERIES Dr No:215 |
| 1st Prize Rs.50000/- 632784 | 1st Prize Rs.50000/- 138451 |
| 2nd Prize Rs.7000/- 22890 | 2nd Prize Rs.7000/- 63542 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09728 23387 28594 29325 29526 | 19867 27572 40207 49445 51075 |
| 31421 50282 55388 82865 94230 | 55444 57086 74060 81717 95117 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0957 0961 1283 5559 6571 7069 7573 | 0820 0966 2103 3426 3749 5629 8532 |
| 7899 9235 9590 | 8540 8635 8705 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0454 2552 3308 4100 4848 6709 7234 | 1803 2304 2617 3206 3567 4291 5386 |
| 7647 8126 8851 | 6790 6856 9447 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0195 1646 2810 3948 6105 6955 8730 | 0107 2117 3220 4586 5579 6848 8843 |
| 0222 1651 2902 4476 6120 6957 8869 | 0139 2240 3486 4654 5667 6888 9123 |
| 0237 1719 3108 4887 6137 7011 8916 | 0190 2286 3536 4877 5682 7459 9133 |
| 0298 1857 3115 4914 6174 7084 8963 | 0295 2308 3546 4897 5685 7558 9159 |
| 0732 1858 3220 4927 6394 7140 9286 | 0364 2336 3700 4917 5709 7655 9502 |
| 0799 1882 3293 4980 6467 7221 9463 | 0388 2681 3716 5027 5792 7870 9515 |
| 0825 1948 3353 5165 6490 7236 9606 | 0553 2687 3756 5059 5983 7995 9559 |
| 1137 1982 3392 5484 6501 7596 9927 | 0570 2709 3948 5078 6106 8212 9612 |
| 1191 2211 3590 5549 6569 7715 9959 | 0737 2834 4235 5114 6131 8258 9956 |
| 1197 2220 3766 5553 6601 7793 9988 | 0999 2841 4312 5175 6156 8519 9962 |
| 1484 2377 3819 5628 6621 7836 | 1129 2875 4408 5223 6166 8602 |
| 1507 2527 3865 5720 6628 8007 | 1311 2980 4429 5292 6495 8704 |
| 1553 2600 3897 5745 6640 8073 | 1441 3056 4459 5296 6690 8774 |
| 1575 2706 3898 5792 6719 8557 | 1911 3104 4493 5395 6758 8800 |
| 1600 2730 3903 5873 6794 8714 | 2025 3172 4563 5523 6805 8829 |

| SWARNALAXMI LION CORAL TUESDAY | |
|---|---|
| DrawDate on:28/11/23 | |
| SWARNALAXMI SERIES Dr No:215 | DAY - LION SERIES Dr No:74 |
| 1st Prize Rs.50000/- 948410 | 1st Prize Rs.50000/- 836743 |
| 2nd Prize Rs.7000/- 61875 | 2nd Prize Rs.7000/- 25676 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15457 26642 37221 37927 48842 | 14101 25187 36640 47171 47922 |
| 59528 61249 72755 83638 94711 | 58591 69596 71279 82326 93520 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0194 0526 2531 3053 3469 4427 4849 | 2635 2724 2759 3333 4159 6230 7679 |
| 6411 8733 9945 | 9741 9877 9907 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1099 1154 3022 3330 4210 4823 5165 | 0437 0966 1384 4828 5054 5483 5580 |
| 8523 8728 9546 | 5811 6581 7802 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 1721 3113 4165 6193 7161 8416 | 0349 1995 3915 4833 6132 7842 9164 |
| 0151 1724 3133 4306 6215 7277 8639 | 0474 2269 3998 4834 6195 7945 9263 |
| 0202 1861 3270 4351 6278 7326 8982 | 0765 2316 4120 4922 6232 7967 9388 |
| 0206 2027 3338 4482 6372 7371 9137 | 0767 2332 4143 4954 6249 8084 9427 |
| 0208 2139 3581 4586 6419 7599 9409 | 0890 2395 4147 4967 6361 8122 9575 |
| 0428 2182 3590 4592 6537 7731 9434 | 0971 2488 4245 5065 6445 8250 9695 |
| 0450 2221 3750 4773 6554 7732 9435 | 1082 2536 4273 5319 6558 8322 9827 |
| 0552 2249 3930 4797 6647 7741 9517 | 1123 2786 4308 5324 6616 8360 9864 |
| 0715 2264 3940 5242 6654 7813 9829 | 1126 2857 4310 5367 6665 8469 9929 |
| 0733 2353 3959 5291 6714 7814 9844 | 1330 3090 4326 5423 7110 8650 9951 |
| 0770 2636 3964 5296 6737 7886 | 1559 3221 4333 5521 7117 8681 |
| 0897 2712 4002 5340 6781 8079 | 1710 3323 4479 5689 7158 8704 |
| 1142 2730 4038 5505 6803 8200 | 1739 3843 4668 5715 7247 8890 |
| 1184 2801 4077 5628 6818 8208 | 1798 3898 4750 5725 7261 8909 |
| 1536 3107 4155 5907 7061 8210 | 1962 3909 4752 5866 7503 8951 |

# గంజాయి కేపిటల్‌గా మార్చిన జగన్

టల్ ఆఫ్ ఇండియాగా ఉండేదని కియా, ఫాక్స్ కాన్ లాంటి కంపెనీలు వచ్చాయన్నారు. జగన్ హయాంలో బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మోడల్ వచ్చాయని యువత పవర్ ఏంటో మొదటి సారి ఓటర్లుగా మీరు జగన్‌కి చూపించాలని హితవుపలికారు. దివంగత బాలయోగి అమలాపురం రైల్వే లైన్ కోసం ఎంతో కృషి చేశారని పనులు మధ్యలోనే ఆగిపోయాయని 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రాన్ని ఒప్పించి చంద్రబాబు పనులు ప్రారంభించేలా చేశారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు నిలిపివేశారన్నారు. 25కి 25 పార్లమెంట్ సీట్లు టిడిపికి ఇవ్వండి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో అమలాపురం రైల్వేలైన్‌తో పాటు మెరుగైన రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అని ఎవరైనా అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా చేశాడని సిఎం జగన్‌ని దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వం అడ్వకేట్లను కూడా ఇబ్బంది పెడుతుందని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూ వివాదాల పరిష్కారం కోర్టులో కాకుండా రాజకీయ నాయకులు ప్రమేయంతో జరిగే వ్యవస్థ తీసుకురావాలని అనుకుంటున్నా రన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తులపై పెత్తనం చెయ్యాలని జగన్ ఆలోచిస్తున్నాడని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తెచ్చిన కొత్త ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ప్రకటించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభిస్తామని టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభిస్తామని యువత రాజకీయాల్లోకి రావాలని మహిళలు రాజకీయాల్లోకి రావాలని మార్పు కోసం మీరు ముందుకు రావాలని సూచించారు. టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.20లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రతీ ఏడాది ఒక పద్ధతి ప్రకారం పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులు భర్తీ చేస్తామని ప్రతీ ఏడాది నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. జగన్ పాలన ముగిసేసరికి ఎపి అప్పు రూ.12 లక్షల కోట్లకు చేరుతుం దని జగన్ త్రో ఇంజిన్‌ని ఆపేశాడని ఆరోపించారు. జగన్ వలన రాష్ట్రం పరువు పోయిందని అమర్‌రాజా లాంటి అనేక కంపెనీలను పక్క రాష్ట్రానికి తరిమేశాడని దుమ్మెత్తి పోశారు. రాష్ట్రంపై పోయిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదని రాష్ట్రం పరువు నెలబెట్టడం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీ నుండి పిజి వరకూ సిలబస్ ప్రక్షాళన చేస్తామని విద్యార్థి స్థాయి నుండే మహిళలు విలువ తెలిపి గౌరవించే విధంగా ప్రత్యేక పాఠాలు ప్రవేశ పెడతామని మహిళల్ని ఇబ్బంది పెట్టే వారిని శిక్షిస్తామన్నారు. జగన్ భర్తీ చేస్తానని అన్న 2.30 లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. జగన్‌వలన ఎపిలో ప్రతీ వీధిలో గంజాయి దొరుకుతుందన్నారు. స్కూల్ దగ్గర నుండి మెడికల్ కాలేజ్ వరకూ అందర్ని గంజాయికి బానిసలుగా చేస్తున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు.

# 41 మంది 'టన్నెల్' కూలీలు

కులను మొత్తంగా బయటకు తీసుకురాగలిగారు. మొత్తం అందరినీ అంబులెన్స్‌ల్లో సమీప ఆసుపత్రులకు తరలించారు. అంతేకాకుండా అత్యవసర సమయంలో వైద్యసేవలకోసమని ఆర్మీకి చెందిన చినూక్ హెలికాప్టర్‌ను కూడా తీసుకువచ్చారు. అంతేకాకుండా మొత్తం 41 మంది కార్మికులకోసం 41 అంబులెన్స్‌లు కూడా సిద్ధంచేసారు. అలాగే అత్యవసర వైద్య సేవలు అందుకునేందుకు వీలుగా ఈ 41 అంబులెన్స్‌లకు దారి ఇచ్చేందుకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటుచేసారు. ఈ వైద్య సాయం కేంద్రం 30 కిలోమీటర్ల దూరంలోని చిన్యాలిసౌర్‌వద్ద ఏర్పాటుచేసారు. ఉత్తరకాశి టన్నెల్ ఆపరేషన్‌లోభాగంగా 4.5 కిలోమీటర్ల నిర్మాణంలో ఉన్న సొరంగంలో ఈకార్మికులు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ప్రతిష్టాత్మకమైన చార్‌ధామ్ ప్రాజెక్టులో భాగంగా ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టారు. అన్ని వాతావరణపరిస్థితుల్లోను తట్టుకుని నిలిచేవిధంగా కనెక్టివిటీని పెంచేందుకు ఈ టన్నెల్ నిర్మాణం అవుతోంది. ఉత్తరాఖండ్, బద్రీనాథ్; కేదార్‌నాత్; గంగోత్రి, యమునోత్రిలను కలిపేందుకు వీలుగా ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్‌నే సిల్‌క్యాకరా టన్నెల్ అని పిలుస్తారు. దండల్‌గాంవ్‌లోని సిల్‌క్యారా ప్రాంతాన్ని ఈ టన్నెల్ కలుపుతుంది. డబుల్‌లేన్ టన్నెల్‌గాను చార్‌ధామ్ ప్రాజెక్టులో అత్యంత పొడవైన టన్నెల్‌గా ఉంది. సిల్‌క్యారా వైపు 2.4 కిలోమీటర్లు, 1.75 కిలోమీటర్లు ఇతరవైపున ఈ టన్నెల్ నిర్మాణం చేస్తున్నారు. పూర్తి అయితే గంటసమయం ఆదా అవుతుంది. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టింది. ఇలాంటి ఎన్నో ప్రాజెక్టులు గతంలోచేసిందని అధికారులు చెపుతున్నారు. ఈనెల 12వ తేదీ 205నుంచి 260 మీటర్లమధ్యలోని టన్నెల్ ఒక్కసారిగా కూలిపోయింది. 260 మీటర్లవద్ద కార్మికులు చిక్కుకుపోయారు. వారు బయటకు వచ్చే మార్గం పూర్తిగా మూసుకుపోయింది. దీనితో గడచిన 17 రోజులుగా కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. చివరకు ప్రభుత్వ కృషి, ఎన్‌డిఆర్‌ఎఫ్; ర్యాట్‌హోల్‌మైనింగ్ నిపుణుల కృషితో 41 మందిని వెలికి తీసుకురాగలిగారు. ముందు 57 మీటర్ల పొడవున పైపులైన్ వేసి కార్మికులవద్దకు చేరాలని నిర్ణయించిన అధికారులు ఆగర్ యంత్రంతో డ్రిల్లింగ్‌చేపట్టారు. ఈ మిషన్ 47 మీటర్లు తవ్విన తర్వాత ప్రమాదవశాత్తూ సొరంగంలోని ఇనుప పట్టీని ఢీకొనడంతో బ్లేడ్లు విరిగిపోయి పనిచేయలేదు. కొండపైనుంచి నిట్టనిలువునా డ్రిల్లింగ్ పనులుచేపట్టారు. అదేసమయంలో సొరంగంలో చిక్కుకున్న అగర్‌మిషన్ శిథిలాలను కట్టర్‌తో తొలగించారు. 12 మంది ర్యాట్‌హోల్ మైనర్ల సాయంతో డ్రిల్లింగ్ పనిచేపట్టి పూర్తిచేసారు.

**తొలిసారిగా బయటకు వచ్చిన కూలీకి సిఎం ధామి స్వాగతం**

సిల్‌క్యారా టన్నెల్‌లో కూలిపోయి 17 రోజులపాటు సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను ఎట్టకేలకు బయటకు తీసుకువచ్చారు. హైవే శాఖలమంత్రి వికెసింగ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామిలో సొరంగం ప్రాంతం వద్దనే ఉండి పరిశీలించారు.మొదటిసారిగా బయటకు వచ్చిన కూలీని సిఎం పుష్కర్‌సింగ్, కేంద్రమంత్రి వికెసింగ్‌లు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఒక్కో కార్మికుడిని ఐదునుంచి ఏడు నిమిషాలలోపే మొత్తం అందరినీ బయటకు తీసుకునివచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 29-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ మ.1.57, మృగశిర మ.1.58,
వ.రా.10.44-12.24, దు.ఉ.11.33-12.17
శుభసమయం ఉ.6.00-6.40
అనురాధ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** బాధ్యతల నిర్వహణలో వెనుకడుగు వేయరు. శుభకార్యాలు సానుకూల పడతాయి.

**వృషభం:** వ్యక్తిగత రహస్యాలు బయటకు వెల్లడి చేసే వారితో తగు జాగ్రత్తలు వహించండి.

**మిథునం:** సహోద్యోగులతో సఖ్యతను కలిగి ఉంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు

**కర్కాటకం:** ఆర్థిక వ్యవహారాలను ఒక గాడిలోనికి తీసుకు రాగలుగుతారు. ధనలాభం.

**సింహం:** సంతాన విద్యా, విషయాలపైన దృష్టిని కేంద్రీకరిస్తారు. ఉత్తరప్రత్యుత్తరాలను సాగిస్తారు.

**కన్య:** అనుకున్న విధంగా నూతన కార్యక్రమాలను ప్రారంభించగలుగుతారు.

**తుల:** ఆస్తి తగాదాలు తీరి లబ్ధిని పొందుతారు. దూరప్రాంత ప్రయాణ సూచన. వస్తులాభం.

**వృశ్చికం:** ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. వాహనయోగం.

**ధనుస్సు:** బాధ్యతల బరువుకన్నా కొండను మోయడం తేలికని భావిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**మకరం:** వీసా,పాస్ పోర్ట్ వంటి అంశాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థికంగా బాగుంది.

**కుంభం:** ప్రత్యర్థుల బలాబలాలను తెలుసుకుంటారు. మానసిక వత్తిడి అధికంగా ఉంటుంది.

**మీనం:** వాయిదా పడుతున్న ఒక మొండి విషయంలో అనుకూల ఫలితాలను నేడు సాధించగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీకాళహస్తిలో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక చింతన

**శ్రీకాళహస్తి, నవంబర్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వెంగల్రాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. మనుకొత్తే రాజాంతర రెడ్డి నోటు చేసుకుంది,స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. సోమవారం ఓమోస్తారు వర్షం కురిసినా మంగళవారం ఆలయానికి భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. పట్టణానికి ఓ వైపు దుర్గంభా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని వెంగల్రాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టే ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

కుమారస్వామి ఆలయాలకు పోటెత్తిన భక్తులు:

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్క్ చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలును, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు అట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వెల్లివేసిన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కజితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి



పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరిణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# తిరుమల సమాచారం

## ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్!

### సామాన్యభక్తులకే వైకుంఠద్వార దర్శనం

### డిసెంబర్ 23నుండి 2024 జనవరి 1వరకు

**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి,ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తారు. ఈ ఏడాది కూడా తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్లైన్లో ఇప్పటికే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు,శ్రీవాణి రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన 20వేలు విడుదల చేశారు. ఆఫ్లైన్లో తిరుపతి,తిరుమలలో విడుదల చేయడానికి టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ఆఫ్లైన్లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేయనున్నారు.

డిసెంబర్ 23వతేదీ నుండి జనవరి 1వతేదీ వరకు తిరుమలేశుని ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేయడం జరిగింది.



# జగన్‌ది స్టిక్కర్ల ప్రభుత్వం

## పురందేశ్వరి ఆక్షేపణ

**విజయనగరం అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త :** నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తరువాత విభజన చట్టంలో ఏపీకి అమలు చేయాల్సిన హామీలను నెరవేర్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మంగళవారం విజయనగరం వచ్చిన ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికార, అనధికారికంగా ప్రభుత్వ ఆస్తులను తనఖా పెడుతున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని ఆక్షేపించారు. ఏపిని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ఆమె అభివర్ణించారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఆయన అనుయులు మాత్రమే లబ్ది పొందుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పేట్రేగిపోయిందని ఆరోపించిన ఆమె సామాజిక సాధికారత యాత్ర చేసేందుకు వైసిపికి ఏం హక్కు ఉందని ప్రశ్నించారు. ఎస్.సి. లకు చెందిన 27 పథకాలు ఎత్తివేశారని, రేషన్ బియ్యం కేంద్రం ఇస్తుంటే జగన్ మాత్రం స్టిక్కర్లను అంటించుకుని అంతా తానే చేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

# నేటి నుండి రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ : డాక్టర్ అపర్ణ

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 28, ప్రభాతవార్త:** నేటి నుండి విజయవాడలో రెండురోజులపాటు 31వ రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహించ నున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాస్త్రసాంకేతిక మండలి(ఆప్‌కాస్ట్) మెంబర్ సెక్రటరీ డాక్టర్ వై.అపర్ణ తెలిపారు. విజయవాడ భవానీపురంలోని ఆప్‌కాస్ట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం విలేకర్ల సమావేశంలో ఆమె కార్యక్రమం ఏర్పాట్లను వివరిస్తూ పిల్లలు పరిశోధనలు అర్ధం చేసుకోవటానికి, పరిసరాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాలను వెతకటానికి శాస్త్రీయపద్ధతులు తెలుసుకోవటానికి ఈకార్యక్రమం వేదికగా ఉపయోగపడు తుందన్నారు. రాష్ట్రప్రభుత్వ అనుమతితో రాష్ట్రశాస్త్రసాంకేతిక మండలి ఈకార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె చెప్పారు. వడ్డేశ్వరంలోని కె.ఎల్.డీమ్డ్ యూనివర్శిటీలో జరిగే ఈకార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి బాలశాస్త్రవేత్తలు, గైడ్స్, ఎస్కార్ట్ టీచర్లు, జిల్లాకోఆర్డినేటర్లు, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్లతోసహా మొత్తం 500మంది పాల్గొంటారని తెలిపారు. విచారణ ఆధారిత అభ్యాస కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట ఫోకల్ థీమ్‌పై నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాస్థాయిలో బాలశాస్త్రవేత్తలు 4వేల ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించగా 26 జిల్లాల నుండి 182 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు అపర్ణ వివరించారు. జాతీయస్థాయి ప్రదర్శనలో మనరాష్ట్ర కోటమేరకు 17 ప్రాజెక్టులను ప్రదర్శించే అవకాశం ఉన్నందున ఇక్కడ ప్రదర్శనకు వచ్చిన వాటిలో అత్యుత్తమమైన వాటిని ఎంపిక చేసి జాతీయప్రదర్శనకు పంపించనునట్లు ఆమె తెలిపారు. గత ఏడాది జాతీయబాలల సైన్స్ కాంగ్రెస్ విజేతగా నిలిచిన ఎస్.లావణ్యను, ఏప్లస్ గ్రేడ్ సాధించిన జి.దర్శితను ఈసందర్భంగా అభినందించారు. రాష్ట్ర భూగర్భ వనరులశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరు కానున్న ఈకార్యక్రమంలో మంత్రులు బొత్స సత్యన్నారాయణ, ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పర్యావరణ అడవులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్‌ప్రసాద్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తదితరులు హాజరుకానున్నట్లు అపర్ణ వివరించారు.



బాలల సైన్స్ కాంగ్రెస్ వివరాలను వెల్లడిస్తున్న డాక్టర్ వై.అపర్ణ

# అందరి సమన్వయంతో ప్రధాని మోడీ పర్యటన విజయవంతం


## - అనంతపురం రేంజి డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలోని పోలీసుశాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం, టిటిడి అధికార గణం అందరి సహకారంతో భారత ప్రధాని నరేంద్రమోదీ తిరుమల పర్యటన ప్రశాంతంగా, విజయవంతమైందని అనంత పురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. తిరుమలలో భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. భక్తుల రక్షణలో పోలీసులు అంకితభావంతో సేవలందిస్తున్నారని కితాబిచ్చారు. ప్రముఖుల భద్రతతో బాటు సామాన్య భక్తులకు తమవంతుగా పోలీసులు పనితీరు బావుందన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన డిఐజి అమ్మిరెడ్డి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# రేపు తిరుమలకు టిడిపి అధినేత చంద్రబాబు

**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత నారాచంద్రబాబు నాయుడు ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి గురువారం తిరుమలకు విచ్చేస్తున్నారు. డిసెంబర్ 1వతేదీ శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకోనున్నారు. టిడిపి రాష్ట్రపార్టీ నుండి టిటిడికి సమాచారం అందింది. ఈనెలలోనే చంద్రబాబు రాజమండ్రి జైలనుండి విడుదలైన తరువాత నేరుగా తిరుమలకు వస్తారని భావించారు. అయితే కొన్ని కారణాలతో ఆయన పర్యటన రద్దయ్యింది. గురువారం సాయంత్రం తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రిహోదాలో ఆయన దర్శన ఏర్పాట్లు చేయనున్నారు. 30వతేదీ గురువారం సాయంత్రం 4గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకోనున్నారు. అక్కడ నుండి నేరుగా రోడ్డుమార్గంలో సాయంత్రం 5గంటలకు తిరుమలలోని రచన అతిధిగృహం విచ్చేస్తారు. రాత్రికి కొండపైనే బసచేయనున్న ఆయన డిసెంబర్ 1వతేదీ శుక్రవారం ఉదయం ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొంటారు. అనంతరం 9.30గంటలకు తిరుమల నుండి తిరుగుప్రయాణమవుతారు. ఈ సందర్భంగా ఆయనకు భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. టిడిపి పార్టీశ్రేణులు కూడా అధినేతకు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.



# శ్రీవారి ఆశీస్సులందుకున్నాం

## - విశ్రాంత ఐజి జొన్నలగడ్డ

**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని, ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థించినట్లు విశ్రాంత పోలీసు ఐజి జొన్నలగడ్డ ప్రభాకర్‌రావు తెలిపారు. కుటుంబసమేతంగా మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# రేపు కడప, నంద్యాల జిల్లాల్లో సిఎం జగన్ పర్యటన

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నంద్యామల,కడప జిల్లాల పర్యటన ఖరారైంది.సీఎంవో నుంచి ఈ పర్యటన షేడ్యూల్ విడుదలయింది. ఈ నెల 30వ తేదిన నంద్యాల, కడప జిల్లాల్లో ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.నంద్యాల జిల్లాలో అవుకు రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు.అదే రోజు కడప పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాల్లో పాల్గొంటారు.ఆయన పర్యటన కోసం ఈ నెల 30వ తేదిన ఉదయం 10గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలు దేరతారు. మొదట నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి చేరుకుంటారు.అక్కడి నుంచి అవుకు రెండవ టన్నెల్ సైట్‌కు చేరుకుంటారు.నీటిని విడుదల చేసి రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు.అక్కడ ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి పైలాన్‌ను ఆవిష్కరించారు.అక్కడి నుంచి నేరుగా కడపకు సీఎం జగన్ చేరకుంటారు.కడప పెద్ద దర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాలల్లో పాల్గొంటారు.అనంతరం అక్కడ నుంచి రెండు జిల్లాల పర్యటన ముగించుకుని 30వతేదిన సాయంత్రం తాడేపల్లికి తిరుగు ప్రయాణమవుతారు.

## కోడికత్తి కేసులో సిఎం జగన్ పిటిషన్‌పై ఎన్ఐఎ రాష్ట్ర హైకోర్టులో కౌంటరు

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** కోత్తికత్తితో తనపై జరిగిన హత్యాయత్నంపై లోతుగా విచారణ చేయాలని ఏపీ సీఎం జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఎన్ఐఎ కౌంటరు దాఖలు చేసింది.విజయవాడ ఎన్‌డిఏ కోర్టులో గతంలో ఈ కేసులో కుట్ర కోణం దాగి ఉందని, లోతుగా విచారణ జరపాలని సీఎం జగన్ తరపు న్యాయవాది ఎన్ఐఎ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.అయితే ఆ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.దాంతో సీఎం జగన్ తరపు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై ఎన్ఐఎ కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ హైకోర్టు కోరింది.ఈ కేసులో కుట్ర కోణం లేదని ఎన్ఐఎ పేర్కొంది. మరింత లోతైన దర్యాప్తు అవసరం లేదని ఎన్ఐఎ తన కౌంటరు పిటిషన్‌లో దాఖలు చేసింది.నాలుగున్నర ఏళ్ళకు పూర్వం విపక్షనేతగా ఉన్న సీఎం జగన్ వైజాగ్ విమానాశ్రయంలో ఉండగా అతనిపై శ్రీనివాస్ అనే వ్యక్తి కోడికత్తితో దాడి చేసారు.దాంతో జగన్ తన ప్రచార కార్యక్రమాలు రద్దు చేసుకుని హైదారాబాద్‌లో చికిత్స చేయించుకున్నారు.తరువాత ప్రచార కార్యక్రమాల్లో యధావిధిగా పాల్గొన్నారు.అప్పట్లో పోలీసు యంత్రాంగం ఈ కేసును హత్యయత్నంగా స్పష్టం చేసినా,తరువాత ఎన్ఐఏకి బదలాయించింది.నాలుగేళ్ళకుపైగా ఈ కేసులో నిందితుడు జ్యూడిషియల్ కస్టడీలోనే ఉన్నాడు.

# అమృత్ నిధులతో మున్సిపాలిటీల్లో మంచినీటి పథకాలకు మోక్షం

### రాష్ట్రంలో 12 మున్సిపాలిటీలకు 207 కోట్లతో టెండర్లు

### తూర్పు గోదావరిలో 93 గ్రామాలకు 215 కోట్లతో మంచినీటి పథకం

**రాజంపేట అర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ ద్వారా రాష్ట్ర వాటాతో కలిపి మున్సిపాలిటీల్లో చేపడుతున్న మంచినీటి పథకాలకు మహర్దశ లభించింది. కేవలం మంచినీటి పథకాలకే నిధులు మంజూరు చేస్తున్న ఈ పథకం ద్వారా చిన్న చిన్న మున్సిపాలిటీలకు వరంగా మారింది. తాజాగా రాష్ట్రంలో రాజంపేటతో కలిపి 12 మున్సి పాలిటీల్లో 207 కోట్ల వ్యయంతో ప్రజా ఆరోగ్యశాఖ టెండర్లు పిలిచింది. రాజంపేట మున్సిపాలిటీల్లో 50 ఏళ్ల క్రితం నాటి పైపులైను వ్యవస్థ రూపురేఖలు మార్చేందుకు 30.12 కోట్ల వ్యయంతో మంగళవారం ప్రజా ఆరోగ్యశాఖ టెండర్లు పిలిచింది. అలాగే కడపజిల్లాలో మైదుకూరు మున్సిపాలిటీలో 3.96 కోట్లతో టెండర్లు పిలిచారు. గొల్లపల్లె రిజర్వాయర్ నుంచి పెనుకొండ మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా చేసేందుకు 87 కోట్లతో టెండర్లు పిలిచారు. గుంతకల్ మున్సిపాలిటీలో 22.17 కోట్లతో, హిందూపూర్‌లో 6.48 కోట్లతో, కదిరి మున్సిపాలిటీలో 15.21 కోట్లతో, పుట్టపర్తిలో 6.04 కోట్లతో, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో 13.54 కోట్లతో, గుత్తి మున్సిపాలిటీలో 11.28 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. అలాగే చిత్తూరు జిల్లాలో బి.కొత్తకోట 2.70 కోట్లతో, మదనపల్లెలో 5.46 కోట్లతో, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో 3.52 కోట్లతో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం టెండర్లు పిలిచింది.

**తూర్పు గోదావరి జిల్లాలో 93 గ్రామాలకు 215 కోట్లతో మంచినీటి పథకం**

తూర్పుగోదావరి జిల్లాలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల పరిధిలోని 93 గ్రామాలకు సామూహిక రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేసేందుకు 215 కోట్ల వ్యయంతో చేపట్టేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రక్షిత మంచినీటి పథకానికి సంబంధించి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి టెండర్లు పిలిచేందుకు జుడిషియల్ సమీక్ష క్లియరెన్స్ కోసం ప్రతిపాదనలు పంపారు. వచ్చే నెలలో ఈ రక్షిత మంచినీటి పథకానికి టెండర్లు పిలిచే అవకాశం ఉందని ఆర్‌డబ్ల్యుఎస్ వర్గాల ద్వారా సమాచారం అందింది.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే పాలనా రాజధానిగా విశాఖ

## - జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా ) నవంబరు 28 ప్రభాతవార్త :** ఇంత కాలం వెనుక బడి ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విశాఖను పాలనా రాజధానిగా చేశారని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) వెల్లడించారు. వైసిపి మంత్రుల సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రారంభించే ముందు నెల్లిమర్లలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం పార్టీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధికి నోచుకోలేదని ఆయన విమర్శించారు. అలాగే అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలనే ఆలోచనతో సిఎం జగన్మోహనరెడ్డి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లాలో మూల పేట పోర్టు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. భోగాపురం విమానా శ్రయానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్ర విమాన యాన శాఖ మంత్రిగా పనిచేసిన అశోక్‌గజపతిరాజు కేవలం శంకుస్థాపన చేసి చేతులు దులిపేసుకున్నారని చిన్న శ్రీను విమర్శించారు. అశోక్ అధికారంలో ఉండి కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేశారని అన్నారు. జగన్ మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో విమానాశ్రయ అభివృద్ధి పనులు పరుగెట్టిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విజయనగరం జిల్లాకు ప్రత్యేకత లభించిందని ఆయన వివరించారు. తారక రామ తీర్థ సాగర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు టిడిపి హయాంలో నిలిచి పోయాయని, తాజాగా ఆ ప్రోజెక్టు నుంచి అటు సాగునీరు, ఇటు విజయనగరం పట్టణానికి తాగు నీరు అందేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విమానాశ్రయానికి కూడా ఇక్కడి నుంచే నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విజయనగరం జిల్లాలో గిరిజనులకు కళాశాల, విజయనగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు సిఎం జగన్మోహనరెడ్డి ఘనతేనని చిన్న శ్రీను చెప్పారు. జెఎన్‌టియును గురజాడ యూనివర్శిటీగా పేరు పెట్టి గురజాడకు సముచితమైన గౌరవం ఇచ్చామని అన్నారు.సీఎం జగన్ అభివృద్ధి ,సంక్షేమం రెండింటికి ప్రాధాన్యం ఇచ్చి ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. అంబేద్కర్, పూలే, తదితరుల స్ఫూర్తితో సిఎం ముందుకు వెళ్తూ బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు రాజ్యాంగ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. తామంతా వేదిక మీద ఉన్నామంటే జగన్ మోహనరెడ్డి చలవేనని అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్మోహనరెడ్డిల హయాంలోనే రాష్ట్రంతో పాటు ప్రధానంగా నెల్లిమర్ల నియోజక వర్గం అభివృద్ధి చెందాయని అన్నారు.తారక రామ తీర్థసాగర్ 2004లోఅప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి మంజూరు చేసిన విషయం ప్రతి ఒక్కరు మరిచిపోరాదని అన్నారు. రామతీర్థం దేవాలయం పై జరిగిన దాడికి స్పందించిన సిఎం జగన్మోహనరెడ్డి తక్షణమే 3.50 కోట్ల రూపాయిలు మంజూరు చేసి కొండపై కోదండరామాలయాన్ని నిర్మింపజేశారని అన్నారు. అలాగే మరో కోటిన్నర రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.మళ్లీ జగనే సిఎం అవుతారని అన్నారు. టిడిపి నాయకుల మాటలను నమ్మవద్దని అన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ తన పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో ఇంత వరకు జరిగిన నాలుగు బస్సు యాత్ర సభలు విజయవంతం అయ్యాయని అన్నారు. కేవలం సంక్షేమ పథకాల వల్లనే జగన్‌మోహనరెడ్డి పై ప్రేమతో బస్సు యాత్రకు అపరిమితంగా ప్రజలు వస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌ఏలు బడ్డుకొండతో పాటు కడుబండి శ్రీనివాసరావు, కంబాల జోగులు,నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, శోభ హైమావతి, జిసిసి ఛైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి,ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ భావన,ఎంపీపీ అంబళ్ల సుధారాణి,జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ, సీనియర్ నాయకుడు



# కామలోలునికి బైండోవర్‌తో సరి!

### నారాయణ కాలేజ్ బూతు వీడియోల కేసుపై విమర్శలు

### క్రైమ్ జరిగిన స్టేషన్ పరిధి.. సెటిల్మెంట్ జరిగిన స్టేషన్ పరిధి వేర్వేరు

### బ్లాక్మెయిల్ చేసినట్లు ఆధారాలున్నా సరైన చర్యలు లేని కేసు

### అసలు వ్యవహారంపై ఫిర్యాదు లేదంటూ కప్పిపుచ్చిన పోలీసులు

**కర్నూలు, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఓ పెద్దమనిషి నీతి నియమం లేకుండా మహిళలను, విద్యార్థులను లోబర్చుకొని కళాశాలలో రాసలీలలు జరిపాడు... ఆ విషయాన్ని వీడియోలు తీసి కొందరు బ్లాక్మెయిల్ చేశారు... చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు కేసులు నమోదు చేయకుండా సెటిల్మెంట్ చేశారన్న విమర్శలు వచ్చాయి. కళాశాలలో కామ పురాణం జరిగిందనడానికి వీడియోలు... బ్లాక్ మెయిలింగ్ చేశారనడానికి ఆధారాలు ఉన్నప్పటికీ ఐపీసీ సెక్షన్లు సరిపోవు అంటూ కేవలం బైండోవర్ కేసుతో సరిపుచ్చారనే చర్చ జరుగోతంది. ఇదంతా సదరు రాసలీలల పెద్దమనిషికి పోలీస్ డిపార్ట్మెంట్ ఇచ్చిన మద్దతు అనే విమర్శలు పోలీసు ప్రతిష్టను మసకబారుస్తున్నాయి. ఈ విషయంపై ఖచ్చితమైన చర్యలు తీసుకొని కళాశాలలో కామపురాణంపై పోలీసులు విచారణ చేసి తమ సిన్సియారిటీ నిరూపించుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కర్నూలు నగరంలోని నారాయణ కళాశాలలో అక్కడి సీఈవో లింగేశ్వర్ రెడ్డి కొందరు మహిళలతో అత్యంత సన్నిహితంగా ఉండటాన్ని కొందరు వీడియోలు తీశారు. బ్లాక్ మెయిల్ చేశారు. వారికి డబ్బుతో పాటు ఇల్లు. ఇంటి స్థలాలు ఇచ్చాడు. మళ్లీ బ్లాక్ మెయిల్ చేయడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఇక్కడే పోలీసులు తమ సిన్సియార్టీ ప్రజలకు అర్థమయ్యేలా వ్యవహరించారు. సదరు బూతు పురాణం జరిగిన కళాశాల కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. కానీ ఈ కేసుకు సంబంధంలేని కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లో విచారించారు. సెటిల్‌మెంట్ చేశారు. బ్లాక్‌మెయిలర్‌ను దండించి వారి నుంచి డబ్బు, ఇంటి స్థలాలు వెనక్కు తీసుకున్నారు. అక్కడే బైండోవర్ కేసు నమోదు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ల పరిధి మార్పు ఎందుకు జరిగింది అనే విషయం మొదటి ప్రశ్న. ఆ స్టేషన్ పరిధిలో బెదిరించారని కథ చెబుతున్నట్లు చర్చ జరుగుతోంది. తర్వాత లింగేశ్వర్‌కు సంబంధించిన వీడియోలు పోలీసుల వద్దకు చేరాయి. కానీ సదరు వీడియోలు చూసి ఆనందించారో లేక అభినందించారో తెలియదు గానీ ఆ వీడియోలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫిర్యాదు లేదు కావున వీడియోలలో ఉన్న మహిళలు వచ్చి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. ఈ కేసులో స్టేషన్ పరిధి కాకుండా వ్యవహరించడంపై భిన్న కథనాలు విన్పిస్తున్నాయి. సదరు రాసలీలలు నడిపిన సీఈవోకు మిత్రుడు అయిన మరో పోలీసు అధికారి పక్కన ఉన్న నంద్యాల జిల్లాలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఆయనకు కర్నూలు నగర పరిధిలో పనిచేసే ఒక అధికారి పరిచయం అంటున్నారు. ఆయన ఈయన కలిసి సీఈవోకు సహాయం చేయాలనుకున్నట్లు అని చర్చ జరుగుతోంది. మహిళా రక్షణ కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి కామాంధులకు పోలీసులు సహకరించారనే అపవాదు నుంచి పోలీస్ శాఖ బయటపడాల్సిన అవసరం ఉంది.

వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో ఆవశ్యకం.

- రోష్ ఫోకాల్డ్

# ప్రకృతితో చెలగాటాలొద్దు


విశ్వవ్యాప్తంగా మానవతప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసు కువస్తున్నాయి. అపారప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణా న్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్ర వేత్తలు, ప్రేమికులు,దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుం డాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యా వరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో ఏడెనిమిదేళ్లలో ఇండియా జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్టుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగా అటవీసంపద హరించుకుపో తుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ముప్ఫైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించారు. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలో ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికి వేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్స రాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధిం చినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరు స్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యం నియంత్రణ మాటలకే పరిమితం అవుతున్నది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్య కు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యం పెరిగిపోతు న్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నా యి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతు ల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవక పోవడం, కురిస్తే ఒకేప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచ వ్యాప్తం గా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతీ, న్యూజిలాండ్, నేపాల్ లాంటి ఎన్నోదేశాల్లో ఈ యేడాది వచ్చిన భూకం పాలు ప్రళయమే సృష్టించాయని చెప్పొచ్చు. మొన్న ఫిబ్ర వరిలో సిరియాలో భూకంపం కారణంగా దాదాపు యాభై తొమ్మిది వేల మందికి పైగా అసులువు బాసారు. సెప్టెం బరులో మొరోకలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవ సమాధి అయిపో యాయి. ఇక పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో సెప్టెంబరులో వచ్చిన భూప్రకంపనాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. ఇప్పటికీ ఆ బాధితులు కోలుకోలేకపోతున్నా రు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనాలు కన్పిస్తూనే ఉన్నాయి. చెన్నై, పూనె, ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ, లాంటి దాదాపు డెబ్బైఎనభై నగరాలకు భూకంపాలు పొంచి ఉన్నట్లు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు.పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్తల వల్ల ఉపద్రవాలకు సంబంధించి ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడు తున్న ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతు న్నారు. ఇక వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలవుతున్నది. తుఫాన్‌ల బారి నుంచి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మనుషులందరూ మట్టి నుంచి వచ్చినవాళ్లే. వారు పరస్పరం గౌరవ ప్రదంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.



అంబేద్కర్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమిమీద బతకడం నేర్చుకోలేదు.



బెట్రాండ్ రస్సెల్

# మేనిఫెస్టోల్లో కనిపించని 'అప్పులు'!

*రాష్ట్రంలో ఉన్న అప్పు ఎంత? అదనంగా వీటికోసం చేయాల్సిన అప్పుఎంత? వీటిని నెరవర్చేం దుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారు? వాటి పట్ల పార్టీలకు ఉన్నటువంటి విధానాలు ఏమిటి? ఈ కుప్పలు తెప్పలు అడ్డగోలుగా చేసే అప్పుల వల్ల ప్రతి మనిషి తలపై, భవిష్యత్తు తరంపై మోపబడుతున్న అప్పుభారం ఎంత? అనేటువంటి విష యాలను కూడా మేనిఫెస్టోలో ఎందుకు చేర్చరు? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల ఆలోచన ధోరణి ఒకటే కదా? ఈ పార్టీలన్నీ ఒక్కతీరు ఆలోచనలతోనే ప్రజలను మభ్యపెట్టి ఎక్కువో, తక్కువో పైసలు పంచి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తాయి. కానీ నిజంగా సమాజంలోని అసమానతలు పోగొట్టడానికి అందరికీ సమాన అవకాశాలు, అందరికీ గౌరవప్రదమైన జీవన ప్రమాణాల మేర జీవించే సౌకర్యాలను కల్పించడానికి కృషి చేయవు.*

**వి. దిలీప్**

రాష్ట్రమంతా క్రమంగా చలి పెరుగుతుంటే అంతే సమాం తరంగా నిత్యం వేడి కూడా పెరుగుతున్నది. కాకపోతే అది రాజకీయ వేడి. ఎన్నికల వేడి. కొన్ని కలలు, కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ తనను తాను అవలోకించుకుంటున్నది. తనలోనే తాను మాట్లాడుకుంటున్నది. ఎందుకోసం ఈ బిడ్డలు ఇంతగా ప్రాణాలకు తెగించి కొట్లాడింద్రు అని. మొత్తం సమాజం ఒక నివురుగప్పిన నిప్పులా ఉన్నది. ఏ గొంతును తడిమినా పదేళ్లపాలన పట్ల నిరసన వేడి తగులుతున్న ది. అట్లా అని కొత్త ప్రభుత్వంపైన ఆశావాహదృక్పథంలో ఏమీ లేదు. కొంత ఉపశమనం కోసం తండ్లాడుతున్నది.వీళ్లింతే, ఎవరో ఒకరులే కాసింత ఊపిరిపీల్చుకునే సమయమైనా కాసిన్నిరోజులు దక్కుతాయని, ఓటు వేయక తప్పదు కాబట్టి ఎవరో ఒకరు వారి మొఖాన పడేద్దాం అనే తలపుతో ఓట్లు వేస్తున్నారు. కానీ నిజంగా ఈ రాజకీయ పార్టీలు ఏవి కూడా సామాన్య ప్రజల జీవితాలను మరుస్తాయనే ఆశ ప్రజల్లో లేదు. వాటికి ఆయా రాజకీయ పార్టీల ఎన్నికల హామీపత్రాలే నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీల మేని ఫెస్టోల్లో ఉన్న ఏకైక సాధారణ సూత్రీకరణ ఏదైనా ఉన్నదా అంటే అది సంక్షేమం పేర డబ్బు పంచడం. ఎక్కువో తక్కువో తేడాలు తప్పితే అందులో ప్రత్యేకతలు ప్రధాన రాజకీయ పార్టీలుగా ఉన్న ఏపార్టీ మేనిఫెస్టోలో లేవు. ప్రజల సుస్థిరాభివృద్ధికి, గౌరవప్రద మైన జీవనానికి అవసరమైన ప్రణాళికలను ఏ పార్టీ అయినా చూపిస్తదేమో అని వెతికితే కూడా దొరకని స్థితి ఉన్నది. డబ్బులు పంచడాన్నే సంక్షేమంగా చూపించే స్థితికి దిగజారిన రాజకీయ పార్టీలన్నీ ప్రజల తక్షణ ప్రయోజనాల, అవసరతలను, బలహీనత లను ఆసరాగా చేసుకుని డబ్బుపంపిణీతో అధికారంలోకి రావడా నికి ప్రయత్నం చేస్తున్న వారందరూ ఎన్నికంటే ఓటరు స్లిప్పులు లెక్కలు మాత్రమే చూస్తున్నారు కానీ ఆ స్లిప్పులకు ఒక విలువ ఉంటుందని, వాటిని కలిగిన ఉన్న మనుషులకు కొన్ని విలువలు, హక్కులు ఉంటాయని వాటికి దఖలు పడి పనిచేయడమే ప్రజా ప్రతినిధులుగా తమ పని అనే విషయాన్ని విస్మరించి రాజకీయా లను పూర్తిగా వ్యాపార వస్తువుగా మార్చిన ఘతనమాత్రం నాయ కులందరికీ దక్కుతుంది. ఇవ్వాలా ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టో ఏది చూసినా ఏమి కనపడుతుంది అంటే దానికిన్ని పైసలు ఇస్తాం, దీనికిన్ని పైసలిస్తాం అని అంకెల తేడా మాత్రమే తప్పా ఆలోచనల తేడా ఏమీ లేదు. నూటికి డెబ్బై శాతంపైగా నివసి స్తున్న గ్రామీణ జనాభాలో అధికశాతం మంది వ్యవసాయం, వ్యవ సాయ కూలీల మీద ఆధారపడి వారి జీవితాలను కొనసాగిస్తున్నా రు. ఏ వైపున ఏ ప్రకృతి విపత్తు వచ్చి ఆరుగాలం పడ్డ శ్రమను నీళ్లపాలు చేస్తుందో తెలియని భరోసా లేని రైతుల బతుకులకు నిజంగా కావల్సింది ఏమిటి? వీళ్ల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడి పొందేటువంటి రైతు బందో, మరే పేరుతోనో పొందే డబ్బు లా లేక వారి పంటలకు పంట నష్టానికి బీమా కల్పిస్తే గౌరవంగా పరిహారం పొందే హక్కా? నిజంగా ఏది రైతుల శ్రమకు తగిన పరిహారాన్ని, గౌరవాన్ని ఇనుమడింపచేస్తుంది. కౌలు రైతులను గుర్తించమని కొందరు అంటుంటే కౌలు రైతులకు పైసలిస్తాం అని ఇంకొకరు అంటున్నారే కానీ పంట పండించుకునే ప్రతిరైతుకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఎవరి మేనిఫెస్టోల్లో మచ్చుకైనా కనపడటంలేదు ఎందుకని? ఎందుకంటే ఈ రాజకీయ పార్టీలన్నీ పని చేసేది వారి వారి అనునాయ దళారీ బంటుల కోసమే. ఇవ్వా లా ప్రతి పేద కుటుంబ సంపాదనలో నూటికి డెబ్బైశాతం డబ్బు లను విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారు అనేది మనందరి అను భవపూర్వక అవగాహన.రోగమొచ్చి దవాఖానలోపడితే ఇన్ని లక్షలు ఇస్తాం అంటున్నాయి. కానీ ఆ అనారోగ్యజీవి సంపూర్ణ ఆరోగ్యవం తులుగా తిరిగి వచ్చేదాకా ప్రభుత్వాల బాధ్యత అని అనట్లేదు ఎందుకు? ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసి ప్రైవేట్ వైద్యాన్ని పరిమితం చేస్తామని హామీ లేదు ఎందుకు? కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందిస్తామని ప్రభుత్వ వైద్యాన్ని అవమానపరుస్తున్న



రాజకీయ నాయకులు నాణ్యమైన వైద్యం అందించడం మా ప్రభుత్వాల బాధ్యత అని మాట్లాడటం లేదు ఎందుకో? ఆలోచిం చండి. మళ్లీ విద్యావిధానంలో కూడా అందరిదీ ఒకటే భావజాలం. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తామని అంటాయే కానీ అన్ని విద్యాసంస్థల్లో ఒకేరకమైన, నాణ్యమైన విద్యను అందిస్తామని హామీ ఇవ్వడం లేదు ఎందుకో? కోట్లకు కోట్లు రూపాయలనువారి అనుచర దోపిడీ విద్యావ్యాపారస్తులకు కట్టబెట్టడం కోసం తాపత్ర యపడే పాలకులు ఫీజు నియంత్రణ చట్టాన్ని తయారు చేసి ప్రైవేట్ విద్యాదోపిడీదారులను కట్టడి చేయడం లేదు ఎందుకు? ఎందుకంటే ఇవ్వాలా మొత్తం ప్రభుత్వాలను నడిపేది ఈ విద్య, వైద్య వ్యాపారస్తులు కాబట్టి. ఇవన్నీ ఆలోచించి అంబేద్కర్ మహా శయుడు ఆనాడే అన్నాడు 'ఈ రాజకీయ నాయకులు మీకు అన్ని ఉచితంగా ఇస్తారు కానీ ఒక్క విద్య,వైద్యాన్ని మాత్రం ఉచితంగా ఇవ్వరు' అని ఒకేలా అని గనుక ఇస్తే ప్రజలందరూ చదువుకుని ప్రశ్నించే శక్తులుగా మారుతారు. రోగాలకు, నొప్పులకు పేదల సంపదను కార్పొరేట్ జలగలు పీల్చుకుంటే సగటు కుటుంబంఆర్థిక బలిమితో ఆత్మగౌరవ జెండాలనెత్తుతారు. అలా చైతన్యంతో ఆర్థిక బలిమితో కూడిన ఆత్మగౌరవం కలిగిన ప్రజలుగా ఉంటే ఆయా పార్టీల వారి రాజకీయ క్రీడలు అంత సులభంగా సాగవనే పేద లకు ఈ రెండింటినీ అందివ్వకుండా జాగ్రత్తపడతారు మన పాల కులు. నిరుద్యోగ భృతిగా డబ్బులు ఇస్తున్నాం అంటున్నారు. కానీ అత్యధిక గ్రామీణ నిరుద్యోగాన్ని కలిగిన ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి కల్పనపట్ల వారికున్న ప్రణాళికలు ఏమిటో ఏ రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టలేదు. ఎందుకంటే ఉద్యోగాల కల్పన పట్ల ఈ పాలకులకు స్పష్టమైన అవగాహనలేదు. అసలు నిజంగా ఉన్నది ఉన్నట్టు మాట్లాడాలి అంటే ఉద్యోగాల నియామకం అనేది అన్ని పార్టీల అతిపెద్ద అబద్ధం.అత్యంత అసహ్యకరమైన విషయం ఏమిటంటే మొత్తంగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు యథేచ్ఛగా పారుతున్న మద్యపానం పట్ల మద్యపాన నియంత్రణ గురించివారి విధానాలను మేనిఫెస్టోల్లో ప్రకటించినవా? అవి ఎందుకు ప్రకటిం చలేదు అంటే అవన్నీ కూడా వారిచ్చిన డబ్బులు పంచే హామీల పథకాల అమలుకు ఈ మద్యపానం ద్వారా వచ్చే ఆదాయాన్ని నమ్ముకునే ఇచ్చినవి కాబట్టి. రాష్ట్రంలోని అన్నిరాజకీయ పార్టీలు ప్రజలను తాగుడుకు అలవాటు చేపించి కుటుంబాలను చిత్రం చేసే దౌర్భాగ్యం ఇవ్వాలా తెలంగాణ ఏపల్లెలో పోయినా కనపడు తున్నది. ఆ పార్టీ, ఈపార్టీ అనితేడా లేకుండా నిసిగ్గుగా ఎన్నికల్లో డబ్బులు పెంచడాన్ని సమర్థిస్తున్నవే. ఏ పార్టీ ఇచ్చినా తీసుకోండి అని ప్రోత్సహిస్తున్నారు కానీ అసలు డబ్బులు ఎందుకు పంచుతు న్నారో అని ప్రశ్నించమని ఏ పార్టీ చెప్పడం లేదు. ఎందుకంటే అన్ని రాజకీయ పార్టీలు ఒకేతానులో ముక్కలు. ఇక్కడ అసలు ఒక ముఖ్య విషయాన్ని ప్రస్తావించాలి. ఎన్నికల్లో మేమిచ్చే హామీ లు అమలు చేయకుంటే, మేనిఫెస్టోలో చేర్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్ములను బాహాటంగా నిలదీస్తే ప్రజలపై నిర్బంధాన్ని, బలప్రయోగాన్ని మోపమని ఏ రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టలేదు ఎందుకు?కనీసంగా పబ్లిక్ మీటింగ్‌లలో కూడా ఆ ప్రస్తావన తీసుకురారు ఎందుకు?సంక్షేమం పేరు మీద ప్రభుత్వాలు ప్రకటిస్తున్న డబ్బులు పంచే పథకాలకు ఎంత ధనం అవసరమవుతుంది. ఇప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న అప్పు ఎంత? అదనంగా వీటికోసం చేయాల్సిన అప్పుఎంత? వీటిని నెరవర్చేం దుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారు? వాటి పట్ల పార్టీలకు ఉన్నటువంటి విధానాలు ఏమిటి? ఈ కుప్పలు తెప్పలు అడ్డగోలుగా చేసే అప్పుల వల్ల ప్రతి మనిషి తలపై, భవిష్యత్తు తరంపై మోపబడుతున్న అప్పుభారం ఎంత? అనేటువంటి విష యాలను కూడా మేనిఫెస్టోలో ఎందుకు చేర్చరు? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల ఆలోచన ధోరణి ఒకటే కదా? ఈ పార్టీలన్నీ ఒక్కతీరు ఆలోచనలతోనే ప్రజలను మభ్యపెట్టి ఎక్కువో, తక్కువో పైసలు పంచి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తాయి. కానీ నిజంగా సమాజంలోని అసమానతలు పోగొట్టడానికి అందరికీ సమాన అవకాశాలు, అందరికీ గౌరవప్రదమైన జీవన ప్రమాణాల మేర జీవించే సౌకర్యాలను కల్పించడానికి కృషి చేయవు. ●

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత

**దుంగ జయరాం**

అడవుల నిర్మూలన వలన, వాతావరణం ప్రతికూలత వలన, మానవుని చర్యల వలన సారవంతమైన భూమి బంజరు భూమి అంటే ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా పోవడాన్ని ఎడారీకరణ అని అనొచ్చు. ఒక ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పండవలసిన పంటలు పండకపోతే దానిని కరవు అంటారు. ఎడారీకరణ, కరవు రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నా యి. వాతావరణంలో వచ్చిన ఆకస్మిక మార్పులు, పశువులకు, ఇతర జంతువులకు మేత కొరకు ఎక్కువ పచ్చికను ఉపయోగిం చుకోవడం, అటవీ నిర్మూలన, సహజ వృక్ష సంపదను తొలగిం చడం, ఒక ప్రాంతంలో ఒకే పంటను దీర్ఘకాలికంగా పండించ డం వంటి కారణాలు వలన నేల ఎడారీకరణ, కరవులు ఏర్పడ తాయి. ఐక్యరాజ్యసమితి దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రెండువేల సంవత్సరం నుండి కరవులు 29 శాతం పెరిగింది. 2.3 బిలియన్ల మందికి తాగడానికి మంచినీరు లేదు.2040 సంవత్సరం నాటికి 25శాతం పిల్లలు నీటి కొరత ను ఎదుర్కొంటారు. 2050సంత్సరం నాటికి ప్రపంచ జనాభా లో 75 శాతం మంది కరవులకు లోనవుతారు. ఇక మనదేశానికి సంబంధించి మొత్తం భౌగోళిక ప్రాంతం 328.72 మిలియన్ హెక్టార్లలో 29.7 శాతం అంటే సుమారు 97.85 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం భూమి క్షీణతకు గురైంది. నీతి ఆయోగ్ ప్రకా రం ప్రతీ సంవత్సరం 12 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం (నిమి షానికి 23 హెక్టార్లు) కరవు, ఎడారి కారణంగా నష్టపోతున్నా యి. ఇక్కడ 20 మిలియన్ టన్నుల ధాన్యం పండించవచ్చు. రాజస్థాన్‌లో 21.23 హెక్టార్ల ఎడారి భూమి ఉండగా, మహా రాష్ట్ర, గుజరాత్‌లో వరుసగా 14.3 మిలియన్ హెక్టార్లు, 1.02 మిలియన్ హెక్టార్లు క్షీణించిన భూమి ఉంది. ఇస్రో స్పేస్ అప్లి కేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90 శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయ రంగం కుదేలైపో తోంది. భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకు గాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది.రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపో తున్నాయి. మిజోరంలో లంగ్లే ప్రాంతంలో నేల పెలుసుబారడం మరీ ఎక్కువగా పెరిగిపోతోంది. 5.8 శాతంగా ఇది ఉంది. 2003-11 మధ్యలో అత్యధికంగా 1.8 మిలియన్ హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది.ఆంధ్రప్రదేశ్ 14.35 శాతం, తెలంగాణలో 31.40శాతం భూములు నిరుపయోగంగా మారాయి. ఏపిలో అనంతపురం ఉమ్మడి జిల్లా, తెలంగాణలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది. ఈ ఎడారీకరణ, కరవుల వలన వృక్షసంపద నాశనం అవుతుం ది. నేల కోతకు గురవుతుంది. నేల వంధ్యత్వంలోకి లోనవుతుం ది. నీటి కాలుష్యం, కొన్ని రకాల జాతులు అంతరించిపోయి ప్రకృతి జీవవైవిధ్యాన్ని కోల్పోతుంది. పేదరికం పెరుగుతుంది. వలసలు ఎక్కువవుతాయి.ఆహార భద్రత సమస్యలు ఏర్పడతా యి. దేశ ఆర్థికాభివృద్ధి జరగదు.అందుకే అడవులను కాపాడుకో వాలి. వృక్షాలను పెంచడం, పచ్చదనం పెంపు, వర్షం నీరు నదులు సముద్రాలలో కలసిపోకుండా చెక్ డ్యామ్‌లను నిర్మించి నీటి వనరులను సంరక్షించాలి. నేల స్థిరీకరణ కోసం షెల్టర్ బెల్టులను, ఉడ్లాట్‌లను ఉపయోగించాలి. భూసార పరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతో పాటుగా వ్యవసాయ భూములలో గృ హాలు, పెద్దపెద్ద భవనాలు నిర్మాణాలు చేయకూడదు. పరిమితికి మించి వ్యవసాయ బోర్లు తవ్వకూడదు. ●

# ప్రజావాక్కు



## మద్యం మహమ్మారిని అరికట్టాలి

మద్యం మహమ్మారిని అరికట్టకపోతే మరెన్నో ప్రమాదాలు జరిగిప్రాణాలు గాలిలో కలిసిపోతాయి.విశాఖపట్నం హార్బర్‌లో బోటు ప్రమాదం మద్యంపార్టీలో ఒక వ్యక్తి మద్యం తాగి విచ క్షణారహితంగా కాల్చిన సిగరేట్ వేరే బోటుపైకి విసరడంతో మంటలు చెలరేగి వారి నిర్లక్ష్యానికి మూల్యంగా కోట్ల నష్టం వాటిల్లింది.ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు మీడి యా మొదలుకొని అందరూ తెగ హడావిడి చేయడం, తర్వాత దాన్ని గురించి మరిచిపోవడం షరా మామూలే. అనుకోని సంఘటనలతో ప్రభుత్వానికి ఎక్స్‌గ్రేషియా రూపంలో కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ప్రజాధనం ఈ రకంగా కూడా వృధాఅవుతోంది. రాజుల కాలంలో మొదలైన సురా పానం తర్వాత వైద్య చికిత్స సమయంలో మత్తుకోసం, ఆ తర్వాత తరాల్లో అది అలవాటలైన సారాపానంగా మారి మన దేశంలోని స్వదేశీ మద్యంతో బ్రిటిష్ వాళ్ల పుణ్యాన విదేశీ మద్యంతోడై నేటికి మద్యం సేవించేవారి సంఖ్య దేశవ్యాప్తంగా 50 శాతానికి దగ్గరవుతోంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## నోటాకు ప్రాధాన్యత

ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యానికి ప్రాణం లాంటివి. అలాంటి ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే మంచి అభ్యర్థులను ఎన్నుకోవడం పౌరుల కనీస బాధ్యత. కానీ రాజకీయపార్టీలు నేరచరితులు, కులం,మతం, డబ్బు, అధికారం వంటి విషయాల ప్రాతిపది కంగా ఎన్నికల్లో అభ్యర్థుల్ని నిలబెడుతున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరూ నచ్చలేదని తెల్పడానికి నోటా అనే ఆప్షన్ ఉన్నప్పటికీ నోటాను ఒకఅభ్యర్థిగా పరిగణించడంలేదు. నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చినప్పటికీ పోటీచేసే అభ్యర్థులలో ఎవ రికి ఎక్కువ ఓట్లు వస్తే వారిని ఎన్నికైనట్లు ప్రకటిస్తున్నారు. ఇలా నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటించడం అసలైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## అతివిశ్వాసం పనికిరాదు

తెలంగాణలో బిఆర్ఎస్ మూడోసారి గెలుస్తోందని కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారని ప్రతి ఎన్నికల సభలోనూ చెప్పుకుంటున్నారు బిఆర్ఎస్ నాయకులు. అయితే ముందు ముందు ఏం జరగనుందో ఓటరు మన సులోఏముందో ఎన్నికల సమయం వచ్చేసరికి పరిస్థితులు ఎవరికిఅనుకూలంగా ఉంటాయో ఎవరుచెప్పగలరు! .

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ప్రచార రథాలకు విరామం

నెలరోజుల నుండి ప్రతి ప్రచారరథం వారి అభిమాన నాయ కుని గొప్పతనం వివరిస్తూ, పోటీలోఉన్న అభ్యర్థి ప్రత్యేక పాట లను రూపొందించడం జరిగింది.ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పదిగంటల వరకు ప్రచారంజోరుగా సాగింది.ప్రతి నియో జకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. కళా కారుల ప్రత్యేక ప్రచార రథాలు కళాకారులు చేసే ఆటపాటలు, కళారూపాలు, ప్రసంగాలు,ఓటర్లను ఆలోచింపచేశాయి.ఏ గల్లికి వెళ్లినా ప్రచార రథాల పాటలు ఆటలు వివిధ వాహనాలకు ప్రత్యేకంగా రూపొందించిన పోటీ చేస్తున్న అభ్యర్థుల ఫొటోలు, రాష్ట్రస్థాయి నాయకులు, జాతీయస్థాయి నాయకుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు, ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోతో కూడిన పోస్టర్లు,బ్యానర్లు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఏదిఏమైనా ఏ నియోజకవర్గంలో ఏపార్టీ ఎవరిది విజయమో, ఎవరిది అప జయమోడిసెంబర్3న జరిగే ఓట్లలెక్కింపుగురించివేచి చూద్దాం.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## ప్రలోభాలకు లొంగకూడదు

ఈనెల 30న తెలంగాణలో జరగబోయే ఎన్నికలు ప్రజల అయి దేళ్ల భవితవ్యాన్ని నిర్దేశించేవని గుర్తుంచుకోవాలి.గెలుపే లక్ష్యం గా కొన్నిపార్టీలు మద్యం డబ్బులను విచ్చలవిడిగా పంపిణీ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఎన్నికలకు ముందు ఒక మాట, గెలిచాక ఒక మాట మాట్లాడే పార్టీల వల్ల కొన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగ విద్యార్థులు వారి విలువైన కాలం కోల్పో యారు. ఉద్యోగశ్రేణిలో కొత్త రకం చేరకుండా పాలనలో నవ్యత రాదన్నసంగతి తెలియకుండా నాయకులు దశాబ్దకాలంగా ఉద్యో గార్థులను నియామకాల కోసం ఎదురు చూపులకే పరిమితం చేయడం శోచనీయం. సంక్షేమం,అభివృద్ధి అనేవి ప్రభుత్వానికి రెండుకళ్లు.ఈఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇవ్వాలి.

-సుగంధ శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

## పెరుగుతున్న యాచకవృత్తి

ఈ మధ్యకాలంలో చాలా మంది సర్వాంగాలు సక్రమంగా ఉన్నా యాచక వృత్తిలోకి వచ్చేస్తున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద,ట్రాఫిక్ సిగ్నల్స్ పడినప్పుడు చిన్నారులు వాహనాల దగ్గరకు వచ్చి భిక్షాటనచేస్తున్నారు. ఇటువంటి చిన్నారుల ను సంబంధిత అధికారులు గుర్తించి, వసతి గృహాలకు తరలించాలి. వారికి చదువు చెప్పించి వారిని యాచకవృత్తి నుంచి బయటకు తీసుకురావాలి.


-షేక్ అస్లాం , శాంతినగర్

# ఉచితాలతో సాధించే అభివృద్ధి ఎంత?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ఉచితాల మేనిఫెస్టోలతో ప్రజలను ఓటు అడిగితే మన పాలకులు దేశంలో చేపట్ట బోయే ఆర్థిక అభివృద్ధి వ్యూహం ఏది? ఆర్థిక వృద్ధి ప్రక్రియలో ప్రజ లను ఎలా కలుపుకొని పోతారు అనేది కదా ముఖ్యం. తద్వారా రేపు ప్రజలు ఉచితాల కోసం ఎదురు చూడని పరిస్థితి ఏర్పడాలి కదా. దేశం స్వయం సమృద్ధి సాధించాలి కదా. తద్వారా ప్రజలు ఉచితాలు మాకు ఎందుకని అనాలి కదా. ఉచితాల వలన మనిషి ఆధారపడి జీవించే అలవాటుపోవాలి. సంక్షేమ పథకాల ద్వారా పేదలను స్వతంత్రులను చేస్తాయి. ఐదుట్రిలియన్ డాలర్ల అభివృద్ధి పథంలో ఉన్న భారత్‌లో ఉచితాలేంటి? ఈ స్థాయి జిడిపి దేశం లో ఉంటే ప్రజలకు అందే తలసరి ఆదాయం ఎంత? తలసరి ఆదాయం రీత్యా మనదేశం ప్రపంచంలో 194 దేశాలలో 142 ర్యాంకు అనే దానిని ఎలా అర్థంచేసుకోవాలి. అంటే జిడిపి అంద రిదీ కదా. కొందరిదేనా. నేడు దేశంలో ఒక శాతం ధనికులు 41 శాతం దేశ సంపదను కలిగి ఉండగా కింది భాగంలో ఉన్నపేదలు 50 శాతం కేవలం మూడు శాతం సంపదనే పొంది ఉన్నారు. మనదేశం ఒకవైపు బిలియనీర్ల రాజ్యంగా మరోవైపు నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్న దేశంగా ఉంది. వాళ్ల ఇన్‌క్వాలిటీ రిపోర్టు ప్రకారం 2022 ప్రపంచ పేదల 1/4వంతు పేదలు మనదేశ ప్రజలే. అంతేకాకుండా ఈ ప్రపంచంలో ఎక్కువగా ఆదాయ అస మానతలు ఉన్న దేశం కూడా మనదే. అమెరికా కన్నా బ్రిటన్, జపాన్, జర్మనీ, సౌత్‌ఆఫ్రికా కన్నా ఎక్కువ ఆదాయ అసమాన తలు మనదేశంలోనే ఉన్నాయి. నేడు దేశాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం లేనందున రిజర్వేషన్ల కోసం వెనుకబడిన వర్గాలు తాము నిరుపేదలుగా ఉన్నామని, ఆర్థికంగా అత్యంత అసమాన తలతో వెనుకబడి ఉన్నామని తలచుకుంటున్నారు. సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించుకోవాలని ఆనాటి పాలకులు కాంక్షిం చినా అలాంటి అభివృద్ధి వ్యూహాన్నిగాని, అందరిని కలుపుకొని పోయే అభివృద్ధి గాని జరగనందున నేడు కొందరు బాగా వెనుక బడిన వర్గాలుగా మిగిలినందున కొన్నికులాలే ఆధిపత్యం చేస్తూ దేశాన్ని ఏలిన కారణంగా నేడు 75 యేళ్ల తర్వాత కులగణన అవసరమని తెలుస్తున్నది. తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కులాల వారి వృద్ధి వ్యూహాన్ని ఆచరించి ఉంటే నేడు ఈ పరిస్థితి దాపురించి ఉండేది కాదని కొందరు సామాజిక శాస్త్రవేత్తల వాదన. నేడు అశేష ప్రజానీకం ఆకలితో ఉన్నదేశం మనది గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 2023లో మొత్తం 125 దేశాలలో భారత్ స్థానం 111వదిగా ఉన్నదని తెలియచేశారు. మరి ఎవరు ఈ ఆకలి బాధలు అనుభవించుతున్నారు తెలుసుకోవాలి కదా? ఎవరు ఆకలితో నిద్రపోకూడదని ఉచితంగా ఐదు కిలోల బియ్యం



రాబోయే ఐదుసంవత్సరాలలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ద్వారా నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద 80 కోట్ల మందికి లబ్ధి చేకూర్చాలని గౌరవ ప్రధాని నిర్ణయించడం మంచిదే కానీ మరిదేనికి సంకేతం ఇది? అంటే ఇంతవరకు మనం సంక్షేమ రాజ్యాన్ని నిర్మించుకోలేదన్నమాట.సంక్షేమ రాజ్యం అంటే అందరికీ కనీస అవసరాలు లభించాలి. విద్య, ఉపాధి, తిండి, ఇల్లు ప్రతి మనిషికి ఉండాలి. ఆర్థిక వృద్ధికాదు ముఖ్యం అందరూ ఆదాయాలు పొందాలి. దేశంలో ఆర్థిక అభివృద్ధితోపాటు ఉద్యో గాలు పెరిగితే అది వెనుకబడిన వర్గాల వృద్ధి ప్రక్రియలో మమేకం చేయగలిగితే వారికి ఆదాయాలు దక్కితే దానిని ఆర్థిక అభివృద్ధి అంటారు. ఉద్యోగాల కోసం యువత విదేశాల బాటలో ఉన్నారు. స్వతంత్ర భారత్‌లో 75 సంవత్సరాల తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు కల్పించలేక విదేశాలకు పంపే దుస్థితికి మనం తలదిం చుకోవాల్సిందే కదా? ఉండే చోట ఉపాధి దొరకక కూలీలు పక్క రాష్ట్రాలకు వలసపోతుంటే దేశంలో ఉపాధి దొరకని యువత లక్షలలో విదేశాలకు పరుగులు తీస్తున్నారు. అక్కడే సెటిల్ అయి పోతున్నారు.మనదేశంలో ఏముందిలే మన భవిష్యత్తు అనిబాధతో యువత ఉంది. ఉద్యోగాల కోసం రిజర్వేషన్ల కోసం దేశంలో 90 శాతంపైగా కులాలు వేచి ఉన్నారు. జనాభాలో 50 శాతంపైగా వెనుకబడినవర్గాల వారు ఉద్యోగాల రీత్యా పదవులు రీత్యా తమ వాటా తమకు దక్కనందున అత్యంత వెనుకబాటు తనంలో ఉండ డం వలన ఇకవారికి ఉచితాలే గతి అయినందున పాలకులు దీనిని ఆసరాచేసుకొని లెక్కలేనన్ని ఉచితాలు ప్రకటించి దేశ పాలకులుగా ఆర్థిక వృత్తిని తమ గుప్పెట్లో పెట్టుకొని సింహభాగం ఆదాయాన్ని దక్కించుకొని 90శాతం జనాభాను పేదరికంలోకి నెట్టివేసి వారికి ఉచితాలు కల్పించుతూ మనదేశం ప్రపంచంలో జీడీపీరీత్యా నాలు గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని మురిసిపోవడం విచిత్రమైన అసాధా రణమైన పరిస్థితి. నిరుద్యోగంతో ఆర్థిక అసమానతలతో సంపద కేంద్రీకరణతో పెరిగిన జిడిపి ఎవరికోసం? ఆర్థిక వ్యవస్థ అంతా ప్రైవేట్‌రంగం వైపుగా రైళ్ల విమానాలు ఓడరేవులు విద్యుత్ శక్తి ఇలా ముఖ్యమైన రంగాలు ప్రైవేట్‌పరం చేశారు. నీళ్ల భూమి ప్రకృతి అంతా ప్రైవేట్‌పరం పెట్టుబడులు మా దగ్గర లేవని పాల కులు ప్రైవేట్ పెట్టుబడిదారులను ప్రోత్సహించే ప్రక్రియ ఇది అం టున్నారు.ధనికుల దగ్గర డబ్బు పేదలకు ఏమో ఉచితాలు. భారత్ బ్రిటిష్ రాజ్యం నుంచి బిలీనియ రాజ్యాంగ మారిందేమో అని అనుమానం రాక మానదు. ఆహార భద్రత స్థిర నివాసం లేనివారు దేశంలో పెరిగిపోవడం ప్రపంచ దేశాలలో ఇండ్లు లేని వారి రీత్యా మనదేశం స్థానం ఆరవది. ఆకలితో ఉండడంగానీ, ఇండ్లు లేకపో వడం కానీ డబ్బులు లేకనేకదా? దేశంలో కావాల్సి నన్ని ఆహార ధాన్యాలు ఉన్నాయి. ఇండ్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో వ్యవ సాయ రంగాన్ని పట్టణ ప్రాంతంలో చిన్న కుటీర పరిశ్రమలను నిర్లక్ష్యం చేయడంవలన అల్పాదాయాలు ఆకలి,దేశంలో విలయ తాండవం చేస్తున్నది. పేరుకేమో మన ఆర్థికవ్యవస్థ 3.75 ట్రిలి యన్ డాలర్లు నెలసరి ఆదాయం ఏమో 2022-23లో 98374 రూపాయలు. ఇవి ప్రభుత్వ లెక్కలు.మరి దేశంలో ఆకలి ఎందుకు ఉన్నది ఇల్లు లేనివారు ఎవరువారే కదా వెనుకబడిన వర్గాలు వెనుకబడిన కులాలు. అందుకే నేడు 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కులగణన అవసరం ఏర్పడింది. వారి ఆర్థిక సామా జిక స్థితిగతులను అంచనా వేసే ప్రయత్నం జరగాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఐస్‌లాండ్‌లో ఒకేరోజు 700 భూకంపాలు



## అగ్నిపర్వత విస్ఫోటన ముప్పు

**ఐస్‌లాండ్, నవంబర్ 28:** ఐరోపాలో అత్యధిక క్రియాశీలక అగ్నిపర్వత వ్యవస్థలకు నిలయమైన ఐస్‌లాండ్‌లో ఆదివారం 700 భూకంపాలు సంభవించాయి. సోమవారంఉదయం గ్రిందావిక్ పట్టణానికి సమీపంలో 48 గంటల్లో బలమైన భూకంపం సంభవించినట్లు ఇండిపెండెంట్ ఒక నివేదికలో పేర్కొంది. అగ్నిపర్వత విస్ఫోటనం సంభావ్యత ఉందని ఐస్లాండ్ మెటీరియాలజికల్ ఆఫీసు హెచ్చరికలు చేసింది. అక్టోబర్ చివరలో రాజధాని రేక్‌జావిక్‌కు సమీపంలో ఉన్న ప్రాంతంలో భూకంప కార్యకలాపాలు, భూగర్భ లావా ప్రవాహాలు పెరిగినప్పటి నుంచి ఐస్‌లాండ్ అధిక ప్రమాద ముప్పును ఎదుర్కొంటోంది. ఆదివారం దాదాపు 300 భూకంపాలు సంభవించాయి. పట్టణానికి సమీపంలో అర్ధరాత్రి ఒక గంటలకు పైగా ఇవి కొనసాగాయి.

ఈ నెల 26న గ్రిందావిక్‌కు ఉత్తరాన ఉన్న డైక్ సమీపంలో దాదాపు 700 భూకంపాలు గుర్తించాం అని పేర్కొంది. గత 48 గంటల్లో 2.7 తీవ్రతతో బలమైన భూకంపం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. నగరం అంతటా పెద్ద అగాధాలు కనిపించడంతో భూకంప కార్యకలాపాలు అగ్నిపర్వత విస్ఫోటనం పొంచి ఉన్నందున పౌరులు గ్రిందావిక్‌ను వదిలి వెళ్లాలని ఆదేశించారు. ఇది ఇప్పటికీ ఇక్కడ ప్రమాదకరం. నేను ఇంతకు ముందెన్నడూ చూడలేదు. సాధారణంగా బయటికి వెళ్లడానికి కొన్ని నిమిషాల హెచ్చరిక ఉంటుంది. కానీ ఈ రోజు ఉన్న వాతావరణం మాకు ఇంకా తక్కువ ఉంది అని పౌర రక్షణ అధికారి ఒకరు చెప్పారు. ప్రతిదీ నమ్మశక్యంగా లేదు. నేను డిస్టోపియన్ సినిమాలో ఉన్నట్లు భావిస్తున్నాను. నేను ఈ పీడకల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నాం అని గ్రిందావిక్ పట్టణానికి చెందిన ఆండ్రియా అనే ఓ వ్యక్తిఅన్నారు. అయిదుగురు ఐస్‌లాండ్ మంత్రులు శుక్రవారం గ్రిందావిక్‌కు పట్టణానికి చెందిన ఆండ్రియా అనే ఓ వ్యక్తి అన్నారు. అయిదుగురు ఐస్‌లాండ్ మంత్రులు గ్రిందావిక్‌ను సందర్శించారు. అక్కడ నుంచి ఖాళీచేసిన నివాసితులను తమ వ్యక్తిగత వస్తువులను తీసుకోవడానికి అనుమతించారు. అయితే మౌలికసౌకర్యాలు దెబ్బతినడంతో అక్కడి ప్రజలు తిరిగి గ్రిందావిక్‌కి రావడానికి కొన్ని నెలల సమయం పడుతుందని పబ్లిక్ సేఫ్టీ డైరెక్టర్ విదార్ రేనిసన్ చెప్పినట్లు ఐస్‌లాండ్ మీడియా పేర్కొంది.




# యుఎస్ఏ ప్రార్థనా స్థలాల్లో రాజకీయాలొద్దు

## ఖలిస్థానీల దుశ్చర్యపై 'సిఖ్స్ ఆఫ్ అమెరికా' ఖండన

**వాషింగ్టన్, నవంబరు 28 :** అమెరికాలో గురుద్వారాకు వెళ్లిన భారత రాయబారి తరణ్‌జీత్ సంధూను ఖలిస్థాన్ మద్దతు దారులు అడ్డుకోవడాన్ని 'సిఖ్స్ ఆఫ్ అమెరిక్లా తీవ్రంగా ఖండించింది. అమెరికాలో గురుద్వారాకు వెళ్లిన భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధూను ఖలిస్థానీలు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ దుశ్చర్యను అక్కడి సిక్కు సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని 'సిక్స్ ఆఫ్ అమెరికా కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. గురుద్వారాలు ప్రార్థనా స్థలాలని.. వాటిని వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాల నుంచి దూరంగా ఉంచాలని పేర్కొన్నట్లు పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. 'న్యూయార్క్‌లోని గురుద్వారాలో భారత రాయబారి తరణ్‌జిత్ సింగ్‌ను కొంతమంది అగౌరపర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వారంతా గురుద్వారా సాహిబ్ శాంతి, పవిత్రతలను ఉల్లంఘించారు. ఎటువంటి భయం, ఒత్తిడిలేకుండా భక్తులు స్వేచ్ఛగా గరుద్వారాకు రాయగలిగేలా.. ఈ ఘటనలో ప్రమేయం ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను కోరుతున్నాం. గురుద్వారాలు ప్రార్థనా స్థలాలు. వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాల నుంచి వాటిని దూరంగా ఉంచాలి అని సిక్స్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ జస్టిప్ సింగ్ జస్సీ అధ్యక్షుడు కన్వల్‌జిత్ సింగ్ సోనీ ఒక ప్రకటనలో కోరారు.

సిక్కుల గురుపూర్ణిమ సందర్భంగా న్యూయార్క్‌లోని హిక్స్‌విల్ గురుద్వారాకు భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధూ వెళ్లారు. ఈ క్రమంలోనే నిజ్జర్‌హత్యకేసులో భారత్ ప్రమేయంపై ఖలిస్థాన్ ఉగ్రవాది పన్నూ హత్యకు జరుగుతున్న కుట్రపై ప్రశ్నలు సంధిస్తూ ఖలిస్తాన్ మద్దతుదారులు.. సంధూపైకి దూసుకు వెళ్లేందుకు యత్నించారు. దీంతో గురుద్వారాలోని సిక్కులు వారిని అడ్డుకుంటూ.. తరణ్‌జీత్ చుట్టూ కవచంగా ఏర్పడి ఆయనను సురక్షితంగా బయటికి పంపారు. గతంలోనూ భారత హైకమీషనర్ విక్రమ్ దొరైస్వామిని గురుద్వారాలోకి వెళ్లకుండా అడ్డుకున్న విషయం తెలిసిందే.

## పాక్ సహా మూడు దేశాలను కుదిపేసిన భూకంపాలు

**ఇస్లామాబాద్, నవంబరు 28:** పాకిస్థాన్, న్యూగినియా, టిబెట్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుఝామున భూకంపాలు చోటు చేసుకున్నాయి. పాకిస్థాన్‌లో 4.2 తీవ్రతతో మంగళవారం తెల్లవారుఝామున 3.38 గంటలకు భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. భూకంపకేంద్రాన్ని 34.66 డిగ్రీల ఉత్తర అక్షాంశం 73.51 డిగ్రీల తూర్పు రేఖాంశం మధ్య 10 కిలోమీటర్ల లోతులో గుర్తించినట్లు పేర్కొంది. అయితే భూకంప కారణంగా ఆస్తి, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం తెలియరాలేదని ఎన్‌సిఎస్ వెల్లడించింది. అయితే, దీనికి ముందు పపువా న్యూగినియా తీరంలో రిక్టర్ స్కేల్‌పై 6.5 తీవ్రతతో భూకంపం చోటు చేసుకుందని చెప్పింది. మంగళవారం తెల్లవారుఝామున 3.16 గంటలకు భూకంపం వచ్చిందని తెలిపింది. అమెరికా జియోలాజికల్ సర్వే మాత్రం భూకంప తీవ్రతను 6.6గా పేర్కొంది. ఆస్ట్రేలియా వాతావరణ విభాగం మాత్రం ఈ భూకంపం వల్ల తమ తీరానికి ప్రస్తుతం సునామీ ముప్పు లేదని పేర్కొంది. ఇక, చైనా సరిహద్దుల్లో టిబెట్ లేదా జియాంగ్‌లో ఉదయం 3.45 గంటలకు రిక్టర్ స్కేల్‌పై 5.0 తీవ్రతతో భూకంపం సంభవించిందని, భూకంప కేంద్రం 140 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించింది. మంగళవారం ఉదయం కొద్ది నిమిషాల వ్యవధిలోనే మూడు వేర్వేరు దేశాల్లో భూకంపాలు నమోదయ్యాయి.

# అమెరికా అభ్యర్థనకు ఓకే.. కెనడాకు మాత్రం నో

## కీలక కేసుల దర్యాప్తుపై భారత దౌత్యవేత్త వ్యాఖ్యలు



**ఒట్టావా,నవంబరు 28 :** ఖలిస్తా ఉగ్రవాదులు నిజ్జర్,పన్నూలకు సంబంధించిన కేసులల్లో అమెరికా, కెనడా కోరిన దర్యాప్తులకు భారత్ వేర్వేరుగా స్పందించింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో అమెరికా దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ వెల్లడించారు. కానీ, నిజ్జర్ హత్య కేసులో మాత్రం కెనడా దర్యాప్తునకు ఢిల్లీ కారణంగానే భారత ప్రభుత్వం స్పందన కూడా వీరి విషయంలో భిన్నంగా ఉందని ఆయన వివరించారు. కెనడాలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజయ్ కుమార్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు.

నాకు తెలిసినంత వరకు (పన్నూ హత్య కుట్రకేసు) దర్యాప్తునకు సంబంధించి అమెరికా అధికారులు నిర్దిష్టమైన గురించి ఆ దేశం కీలక సమాచారం అందించింది. ఈ కుట్రలో భారత్‌లోని వారికి సంబంధం ఉండొచ్చని అమెరికా భావించింది. ఇక్కడ భారత్‌కు సంబంధం అంటే.. ప్రభుత్వానికి అని కాదు. 140కోట్ల మందిలో ఎవరో ఒకరికి అని. న్యాయపరంగా ఆ సమాచారం సమర్థించదగినది కావడంతో అమెరికా దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంద్ని అని సంజయ్ వర్మ వ్యాఖ్యానించారు. ఇక, నిజ్జర్ కేసు విషయానికొస్తే.. దీని దర్యాప్తునకు సంబంధించి కెనడా నుంచి ఎలాంటి నిర్దిష్టమైన సమాచారం లేదా ఆధారాలు అందలేదు. కేసు గురించి ఎలాంటి వివరాలు లేనప్పుడు.. మేం దానిపై ఎలా స్పందించగలం? అందుకే, అధారాలివ్వండని మేం అడుగుతున్నాం. ఆ సమాచారం ఇవ్వనంతవరకు కెనడా దర్యాప్తుపై మేం ఎలాంటి నిర్ణయం తీసుకోలేం. ఈ రెండు కేసుల్లో స్పందన భిన్నంగా ఉండడానికి కారణమిద్దే అని సంజయ్ వర్మ వెల్లడించారు.

# పురాతన శిల్పాల వివాదం, ప్రధానుల భేటీ రద్దు



**లండన్,నవంబరు 28 :** పురాతన శిల్పాలను తిరిగిచ్చే విషయంలో తలెత్తిన వివాదం కారణంగా ..గ్రీక్ ప్రధానితో సమావేశాన్ని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ రద్దుచేసుకున్నారు.పురాతన శిల్పాలను తిరిగిచ్చే విషయంలో తలెత్తిన వివాదం.. బ్రిటన్-గ్రీస్ మధ్య దౌత్యపరమైన వివాదానికి కారణమైంది. దీంతో బ్రిటన్ ప్రధానిపై గ్రీస్ ప్రధాని ఆరోపణలు చేశారు. వివరాల్లోకి వెళితే.. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ మంగళవారం లండన్‌లో గ్రీస్ ప్రధాని కిరియా కోస్ మిత్సటాకిస్‌తో సమావేశం కావాల్సి ఉంది. అనూహ్యంగా ఈ భేటీని రిషి సునాక్ రద్దు చేసుకున్నారు. బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న 2500 ఏళ్లనాటి పార్థినాన్ శిల్పాలను తిరిగిచ్చే విషయంలో గ్రీస్ పట్టుదలగా ఉండడం, దాని గురించి ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందన్న అనుమానాలతో భేటీని రద్దు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. "కేవలం శిల్పాల కోసం సమావేశం నిర్వహించాలనుకుంటే.. అది సరైంది కాదు" అని బ్రిటన్ ప్రభుత్వాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. వాటిని గ్రీస్‌కు తిరిగి ఇచ్చే ఆలోచన తమకు లేదని తెలిపారు."పార్థినాన్ శిల్పాల విషయంలో గ్రీస్ వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. బ్రిటన్ ప్రధానితో వీటి గురించి చర్చించే అవకాశం ఉంటుందని ఆశించా. తమ పదవి ప్రాధాన్యత, దానిపై న్యాయపరమైన నమ్మకం కలిగిన వారు ఇతరుల వాదలను ఎదుర్కొనేందుకు భయపడరు. ముందే షెడ్యూల్ చేసిన సమావేశాన్ని కొన్ని గంటల ముందు బ్రిటన్ ప్రధాని రద్దు చేయడంపై నాకు కలిగిన చిరాకును వారికి తెలియజేస్తాను' అని గ్రీస్ ప్రధాని తెలిపారు. పార్థినా శిల్పాలను బ్రిటన్ మ్యూజియంలో ఉంచడం అంటే.. మోనాలిసా పెయింటింగ్‌ను రెండు భాగాలు చేయడంతో సమానమని కిరియోకోస్ మిత్సటాకిస్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత సమస్య ఆ శిల్పాల యమజాని ఎవరనే దాని గురించి కాదు, వాటిని ఒక్కటిగా కలపడం గురించి కాదు, వాటిని ఒక్కటిగా కలపడం గురించని కిరియాకోస్ బిబిసి ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. మరోవైపు గ్రీస్ ప్రధానితో సమావేశం రద్దుపై బ్రిటన్ ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.గ్రీస్‌తో సంబంధాలు కలిగి ఉండటం బ్రిటన్‌కి ఎంతో ముఖ్యం. అక్రమ వలసలపై ఇరు దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంద్ని అని తెలిపింది. అయితే,గ్రీస్ ప్రధానితో చర్చలు జరిపేందుకు ప్రధాని రిషి సునాక్‌కి బదులు, ఉపప్రధాని ఒలివర్ డౌడెన్ అందుబాటులో ఉంటారని ప్రకటనలో పేర్కొంది.

## కోటలో 28కి పెరిగిన విద్యార్థుల ఆత్మహత్యలు



**కోట(రాజస్థాన్), నవంబరు 28:** విద్యార్థుల పోటీపరీక్షలకు శిక్షణ హబ్‌గా మారిన కోటలో విద్యార్థుల బలవన్మరణాలు కొనసాగుతున్నాయి. ఆత్మహత్యలను నిలువరించేందుకు అధికారులు ఎంతటి చర్యలు చేపట్టినా ఫలితం శూన్యంగా మారింది. విదానయర్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. పరీక్షల భయం, మానసిక ఒత్తిడితో అర్థాంతరంగా తనువుచాలిస్తున్నారు. తాజాగాకోటాలో మరోవిద్యార్థి ఉరేసుకుని ప్రాణాలు విడిచాడు.

దీనితోఈ ఏడాదిలో కోటలో ఇప్పటి వరకూ ఆత్మహత్య చేసుకున్నవారి సంఖ్య28కి చేరింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన 20 ఏళ్ల ఫరీద్ హుస్సేన్ కోటాకు వచ్చి వైద్యవిద్యలో అర్హతకోసం నిర్వహించే నీట్‌పరీక్షకు సన్నద్ధం అవుతున్నాడు. వక్ఫ్‌నగర్ ప్రాంతంలో ఇతర విదానయర్థులతో కలిసి గది అద్దెకుతీసుకుని ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం సాయంసత్రం గదిలో ఒంట రిగా ఉన్న హుస్సేన్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని సోమ వారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బయటకు పోయిన స్నేహితులు రాత్రి ఏడు గంటలకు గది వద్దకు వచ్చేసరిక గడియపెట్టి ఉంది. ఆనుమానం వచ్చి కాల్‌చేయగా ఫోన్‌లో స్పందించకపోవడంతో తలుపులు పగలగొట్టిచూస్తే హుస్సేన్ విగత జీవిగా కనిపించాడు. ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటిక మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం తరలించారు. విదానయర్థుల ఆత్మహత్యపై కుటుంబీకులకు సమాచారం ఇచ్చామని ఆతని మృతికి గల కారణాలపై విచారణ జరుపు తున్నామని పేర్కొన్నారు. పోటీపరీక్షలకు ప్రసిద్ధిచెందిన కోటలో పొరుగు రాష్ట్రాలనుంచి కూడా ఎంతోమంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు.

ఈక్రమంలోనే అక్కడ విద్యార్థుల ఆత్మ హత్యలు కలవరం కలిగిస్తున్నాయి. గత సంవత్సరంతోపోలిస్తే 2023లోనే అత్యధికంగా ఆత్మహత్యకేసులు 28 నమోదయినట్లు తెలిపారు. విద్యార్థుల బలవన్మరణాలను నిలిపేందుకు కోటలోని వసతి గృహాల్లో భవనాలచుట్టూ ఇనుపవలలు గదుల లోపల స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చారు. అయినా కూడా బలవన్మారణాలు ఆగడంలేదు.

## భారీగా బంగారం స్వాధీనం

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రెండు కిలోల బంగారంతో వెళుతున్న ఒక ట్రక్కును బెంగాల్ చెక్‌పోస్టు వద్ద తనిఖీ అధికారులు పట్టుకున్నారు. ఈ బంగారంవిలువ మొత్తం 1.27కోట్లవరకూ ఉంటుందని వెల్లడించారు. బంగ్లాదేశ్‌నుంచి వస్తున్నా ఖాళీ ట్రక్కుల ద్వారా బంగారాన్ని భారత్‌లోకి స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. 145వ బెటాలియన్‌కు చెందిన బిఎస్ఎఫ్ జవాన్లు ఈతనిఖీలు ముమ్మరం చేసారు. తనిఖీల్లోనే 2054.110 గ్రాముల బంగారం వివిధ సైజుల్లో పట్టుబడింది. ఐసిపి పెట్రాపోల్ వద్ద బిఎస్ఎఫ్ తనిఖీల్లో ఈ బంగారం స్మగ్లింగ్ బయటపడింది. 17 బంగారం ముక్కలతో ఉన్న స్మగ్లర్‌ను పోలీసులు పట్టుకున్నారు.ట్రక్కు కానయబిన్‌లో వాటిని దాచి ఉంచి రవాణాచేస్తున్నాడు. భారత్ బంంగ్లాదేశ్ బోర్డర్ మధ్య ఉన్న 4097.70 కిలోమీటర్ల సరిహద్దును బిఎస్ఎఫ్ పహారాకరాస్తోంది. ప్రాథమిక దర్యాప్తు తర్వాత ట్రక్కును ఐసిపి పెట్రాపోల్ చెక్‌పోస్టు ఆవరణకు తరలించారు. ఎనిమిది బంగారం బిస్కట్లుతోపాటు 17 బంగారపు కడ్డాలను స్వాధీనంచేసుకున్నామని అధికారులు తెలిపారు. బంగారం క్యూబ్‌లు, ఐదు చిన్నపాటి బార్లు విభిన్న సైజుల్లో వారికి లభించినట్లు తేలింది. స్మగ్లర్‌ను అబ్దుల్ జొహాబ్ మాలిక్‌గా గుర్తించారు.

# హత్యకేసు నిందితుడిపై లారెన్స్ గ్యాంగ్ కాల్పులు

**భివాని,నవంబరు 28:** ఒక హత్యకేసులో నిందితుడిని మట్టుపెట్టే లక్ష్యంతో నలుగురు షార్ప్‌షూటర్లు రెండు బైకులపై వచ్చి కాల్పులు జరిపిన సంఘటన భివానిలో సంచలనం కలిగించింది. తన ఇంటి బయట నిలుచుని ఉన్న ఇంటి యజమాని హారికిషన్‌పైనే ఈకాల్పులు జరిపారు. యజమాని హారికిషన్ చాకచక్యంగా తప్పించుకుని ఇంట్లోకి పారిపోయాడు. దీనితో ఇంటి బయట బలమైన ఇనుపగేటు కావడంతో హంతకులు కాల్పులు జరిపినా హారికిషన్ తప్పించుకున్నాడు. అయితే ఇంతకూ హారికిషన్‌కూడా ఒక హత్యకేసులో నిందితుడే. లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌లోని రవిబాక్సర్ హత్యకేసులో హారికిషన్ నిందితుడు.

ఇటీవలే బెయిల్‌పై వచ్చాడు. మూడునెలల క్రితమే భివానిపోలీసులు హారికిషన్ హత్యకు వేసిన పథకాన్ని భగ్నంచేసారు. ఐదుగురిని అరెస్టుచేసారు. మళ్లీ దుండగులు రెండు బైక్‌లపై వచ్చి భివానిలోని డాబర్ కాలనీలోని హారికిషన్ నివాసానికి చేరుకున్నారు. ఎప్పుడు బయటికి వస్తాడా అని ఎదురుచూసిన ఆగంతకులు బయటికి వచ్చిన హారికిషన్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో హారికిషన్‌కు నాలుగు బుల్లెట్ గాయాలయ్యాయి. రోహతక్‌లోని వైద్యసంస్థకు తరలించినట్లు పోలీసు అధికారి దీపక్ చెప్పారు. కాల్పులు జరిపిన దుండగులను సమీపంలోనే ఉన్న ఒక మహిళ చీపురుతో వెంబడించింది.

దీనితో కాల్పులు జరుపుకుంటూ దుండగులు తాము వచ్చిన బైక్‌లపై పరారయిపోయారు. దుండగుల్లో ఒకడు మహిళపైనా కాల్పులుజరిపినా ఆమె తప్పించుకోవడంతో వెనువెంటనే ప్రమాదాన్ని పసిగట్టిన దుండగులు పరారయ్యారు. అయితే ఆ మహిళ హారికిషన్ బంధువాల లేక సమీపంలో నివసిస్తున్నవారా అన్నది తెలియరాలేదు. మొత్తంగాచూస్తే ఆ మహిళ హారికిషన్ ప్రాణాలను కాపాడింది. కాల్పుల సంఘటన తర్వాత ఆ మహిళ హారికిషన్ ఇంట్లోకి వెళ్లి వాకబుచేయడం విడియోల్లో కనిపించింది.

## రాష్ట్రపతి ముర్ముకు కొత్త ఓటరు కార్డు



**న్యూఢిల్లీ, నవంబరు 28:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ఓటర్ల గుర్తింపు కార్డును ఢిల్లీ సిఇఒ పి.కృష్ణమూర్తి అందచేసారు. రాష్ట్రపతి భవనకు వెళ్లిన కృష్ణమూర్తి ద్రౌపది ముర్ముకు ఉన్న కొత్త కార్డును అందచేసారు. ఓటరు గుర్తింపు కార్డులో చిరునామాను మార్చుకోవడం కోసం కృష్ణమూర్తి ఈనెల 10వ తేదీ రాష్ట్రపతి భవన్‌కువెళ్లారు. అప్పటినుంచి ఆమె ఒడిశాలో ఓటుహక్కు కలిగి ఉన్నారు.

ఓటరు ఐడిని ఇపుడు ఢిల్లీకి మారుస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రపతి కార్యాలయం ప్రకటన జారీచేసింది. ఒడిశాకు చెందిన ద్రౌపది ముర్ము భారత 15వ రాష్ట్రపతిగా గతేడాది జులై 25న ప్రమాణ స్వీకారంచేసారు. దీనితో ఆమె తన ఓటరు గుర్తింపు కార్డులో చిరునామాను బదలీచేసుకునేందుకు నిర్ణయించి అధికారులకు సమాచారం ఇచ్చారు.

## కేజ్రీవాల్‌కు గోవా కోర్టు సమన్లు



**పనాజి,నవంబరు 28:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు గోవాకరోర్టు సమన్లు జారీచేసింది. అంతేకాకుండా ఆయన ఈనెల 29వ తేదీ అంటే బుధవారం కోర్టుకు హాజరుకావాలని ఆదేశించిద్దిఇ. ఆమ్ ఆద్మీపార్టీ గోవా యూనిట్ దీనిపై స్పందించింది. సమన్లు అందుకున్నామరని, అయితే తమ ఢిల్లీ ముఖ్యమంత్రిపై దాఖలయిన కేసు వివరాలు తెలియవని వెల్లడించింది. కోర్టు వర్గాల వివరాల ప్రకారం ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 171/ఇ, ఐపిసిలోని లంచం వ్యవహారాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచారు. పనాజిలోని జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజీస్ట్రేట్ ఈ సమన్లును జారీ చేసారు. ఆప్ గోవా చీఫ్ అమిత్ పాలేకర్ మాట్లాడుతూ మంగళవారమే తమకు సమన్లు అందాయని కేవలం ఒక్కరోజు మాత్రమే గడువు ఉన్నదని అన్నారు. 2018లోనే ఛార్జిషీటు దాఖలుచేసారని అయితే ఈకేసుకు సంబంధించిన వివరాలు తెలియవన్నారు. పాలేకర్ కూడా న్యాయవాది కావడంతో కేజ్రీవాల్ తరపున కోర్టుకు బుధవారం హాజరు కానున్నట్లు తెలిపారు.

# ఐదు రాష్ట్రాల్లో 8051 మంది అభ్యర్థులు

## 1452 మందిపై క్రిమినల్‌కేసులు

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల్లు నేరచరితులు అత్యధికంగానే ఉన్నారు. మొత్తం 8051 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం అభనయర్థుల్లో 1452 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. మరో 959 మంది తీవ్రస్థాయి నేరారోపణలు ఎదుర్కొంటున్నారనట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ బయటపెట్టింది. ఈనెల 30న జరుగుతున్న తెలంగాణతోపాటు మిజోరమ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్:; రాజస్థాన్ రాష్ట్రల్లో పోటీచేస్తున్న 89051 మంది అఫిడవిట్లను పరిశీలించిన ఎడిఆర్ వారిలో 1452 మందినేరచరితులున్నారు.మొత్తం అభ్యర్థుల్లో 2117మంది జాతీయ పార్టీలకు చెందిన వారున్నారు. 20561 మందిప్రాంతీయ పార్టీలకు చెందినవారున్నారు. ఇక ఎలాంటిగుర్తింపులేని పార్టీలకు చెందిన 537 మంది పోటీలోఉన్నారు. వీరితో పాటు స్వతంత్రులుగా మరో 3346 మంది అభ్యర్థులుగా ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలో వెల్లడించింది. ఐదు రాష్ట్రాల్లో 22మంది అభ్యర్థులపై హత్యకేసులున్నాయి. మరో 82 మందిపై హత్యాయత్నం కేసులున్నాయి. మరో 1076 మందిపై మహిళలపై నేరాలకు పాల్పడినట్లు కేసులున్నాయని ఎడిఆర్ తన నివేదికలో తెలిపింది. వీరిలో ఐదుగురు అభ్యర్థులు అత్యాచారాలకు పాల్పడినట్లు కేసులు నమోదయ్యాయని ఎడిఆర్ తెలిపింది. ప్రజాస్వామ్య విధానంలో జరుగుతున్న ఈఎన్నికల్లో కూడా నేర చరిత్ర కలిగినవాళ్లు పోటీ చేస్తుండటాన్ని ప్రజా సంఘాలు మేధావి సంఘాలు తప్పుపడుతున్నాయి. ప్రభుత్వాన్ని నడిపే పాలకులు ప్రజల్ని పాలించే ప్రజాప్రతినిధులు ఎలాంటి నేరచరిత్ర లేనివారు ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అలాంటి వాళ్లనే ఓటువేసి గెలిపించాలనికోరారు.

## రాజస్థాన్ ముఖ్య ఎన్నికల అధికారికి అస్వస్థత

**జైపూర్, నవంబరు 28:** రాజస్థాన్ ముఖ్య ఎన్నికల అధికారి ప్రవీణ్ గుప్తా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఆయన జైపూర్‌లోని సవాయి మాన్‌షింగ్‌ప్రభుత్వ ఆసుపత్రిలో చేరినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు. అనారోగ్యానికి గురైన ప్రవీణ్ గుప్తా ఆసుపత్రిలోచేరి హెల్త్‌చెకప్, ఇసిజి పరీక్షలు చేయించుకున్నారు. పూర్తి వైద్యపరీక్షలకోసం ఆయన్ను ఐసియుకి తరించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1995 బ్యాచ్‌ఐఎఎస్ అధికారి అయిన ప్రవీణ్ కుమార్ గుప్త రాష్ట్ర సిఇఒగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికిగాను అవిరళ కృషి చేసారు. రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ నియోజక వర్గాలకుగాను 199 స్థానిలో నవంబరు 25న ఎన్నికలుజరిగాయి. డిసెంబరు 3న ఓట్లలెక్కింపు జరుగుతుంది.

## భారత న్యాయవ్యవస్థకు విదేశాల్లో పెరిగిన ప్రతిష్ట

### సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ప్రపంచంలోని విభిన్నదేశాలకు చెందిన న్యాయమూర్తులు సుప్రీం కోర్టును సందర్శించడం భారత న్యాయవ్యవస్థ పట్ల వారికున్న గౌరవాన్ని సూచిస్తోందని చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. ఐవరీకోర్టు, సౌత్ సూడాన్; కామేరూన్, బోట్సావానా, ఘనా ఇతర దేశాలకు చెందిన న్యాయమూర్తులు మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం సందర్శించారు. న్యాయసహాయం అమలుతీరుపై సుప్రీంకోర్టులోజరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు వీరంతా వచ్చారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ థారిటీ, ఇంటర్నేషనల్ లీగల్ ఫౌండేషన్, యుఎన్‌డిపి, యునిసెఫ్ తదితర విభాగాలు ఈ సదస్సును పర్యవేక్షిసున్నాయి. రెండు రోజులపాటు జరిగిన ఈసదస్సులో న్యాయ వ్యవస్థకు ఎదురవుతున్న సవాళ్లు, అత్యున్నత ప్రమాణాలతో న్యాయసేవలు అందించడం వంటి అంశాలపైనే వారంతా ప్రసంగాలుచేసారు. దక్షిణాది ప్రపంచదేశాల్లో అమలవుతున్న న్యాయసేవలపైనా చంద్రచూడ్ ప్రసంగించారు. ఈ సదస్సుద్వారా ఛీఫ్ ఝస్టిస్‌లు, న్యాయశాఖ మంత్రులు,న్యాయ సహాయక అధికారులు, విధాన నిర్ణేతలు, వంటివారు సుమారు 70 మందివరకూ ఆఫ్రియా ఆసియా పసిఫిక్ దేశాలనుంచి హాజరయానయరు. సుమారు సదస్సు మొత్తంగా రెండు రోజులపాటు 200 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నట్లు సుప్రీంకోర్టు ప్రకటన విడుదలచేసింది.

# ప్రత్తిపాడులో వైఎస్సార్సీకి ఎదురుదెబ్బ

## - నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన వైఎస్సార్సీ ఎంపిపిలు

## - రాజకీయ దురంధరులకు, ప్రత్యర్థులకు షాక్ ఇచ్చిన ఇన్‌చార్జి సత్యప్రభ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 28, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసిపికి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు టిడిపి గూటికి చేరారు. ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి, రౌతులపూడి ఎంపిపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి, భద్రవరం ఎంపిటిసి కొప్పుల బాబ్జీ, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ వీరంరెడ్డి సత్యనాగ భార్గవితో పలువురు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో మంగళవారం పేరూరు విడిది కేంద్రంలో టిడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి లోకేష్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రత్తిపాడులో ఈ సారి టిడిపి భారీ మెజార్టీతో గెలవాలని ఈ సందర్భంగా లోకేష్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి స్వర్గీయ వరుపుల రాజా సతీమణి వరుపుల సత్యప్రభ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన తిరుగుతూ అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని వెళుతూ అందరి మనస్సుల్లోనూ స్థానం సంపాదించుకున్నారని గత నాలుగున్నరేళ్లుగా వైసిపి ప్రభుత్వ విధానాలు తమకు నచ్చడం లేదని స్థానిక ఎమ్మెల్యే నియంతృత్వ ధోరణి మరింత నచ్చక పార్టీ వీడినట్లు తెలిపారు.

ప్రత్తిపాడులో నియోజకవర్గ టిడిపి ఇంచార్జి సత్యప్రభ రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించి విజయదుందుభి మోగిస్తామని పార్టీలో చేరిన నేతలు హామీ ఇచ్చారు.

దీంతో టిడిపి ఇంచార్జి సత్యప్రభ రాజకీయ దురంధరులకు షాక్ ఇచ్చినట్లు అయ్యింది. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ రాజా, నియోజకవర్గం ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# వైభవంగా దర్బార్ సేవ



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 28, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో సాయం సంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళవారం వైభవంగా దర్బార్ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ జాయింట్ సెక్రటరి సూర్యనారాయణ సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఆయన శ్రీ స్వామి అమ్మవార్లకు జరిగిన సహస్ర దీపాలంకార సేవలో పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి పనులు పరిశీలించి ఇఓ కెఎస్ రామారావుకు, ఇంజనీర్లకు, ఆలయ స్థపతి పరమేశ్వరప్పలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన ఆలయ క్యూలైన్లు, ఆలయ పరిసర ప్రాంతాలన్ని పరిశీలించారు.

**- దుర్గమ్మకు బంగారు ఆభరణాల కానుక:**
దుర్గమ్మను మంగళవారం విశాఖపట్నంకు చెందిన సత్యనారాయణరెడ్డి, విజయ దంపతులు 20.8 గ్రాముల బంగారు రాళ్ళబొట్టు, 15.8 గ్రాముల బంగారు సత్తు, 10.7 గ్రాముల బులాకీలను విరాళంగా అందించారు. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యురాలు బచ్చు మాధవీ కృష్ణ ద్వారా దాతలు అందించగా, తదుపరి వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, వారికి వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందజేశారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:**
అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను మంగళవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# సుప్రీం కోర్టు వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న నీలిమీడియా

## - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలను నీలిమీడియా వక్రీకరిస్తోందని రాష్ట్రటిడిపిఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు..తమ పార్టీ అధినేత చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలన్న సిఐడి వాదనను గౌరవ న్యాయసథ్థనం తిరస్కరించిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న సిఐడి వాదనను అత్యున్నత న్యాయస్థానం తీరస్కరించిందని అచ్చెన్నాయుడు వెల్లడించారు.. అయినా నీలి మీడియా పైఅంశాలను వక్రీకరించి స్రోలింగ్ ఇచ్చిందన్నారు. చంద్రబాబు రాజకీయ కార్యకలాపాలు, ప్రజాకార్యక్రమాలపై గౌరవ న్యాయస్థానం ఆంక్షలు విధించలేదన్నారు. మంచి చేసి ఉంటే జగన్‌రెడ్డి ఎందుకు చంద్రబాబును ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రశ్నించారు.. అబద్ధపు ప్రచారాలు నీలిమీడియాలోఎందుకు వేస్తున్నారని నిలదీశారు.. చంద్రబాబు బహిరంగ సభల్లో పాల్గొనరాదని గౌరవ న్యాయస్థానంచెప్పినట్టు నీలిమీడియాలో అబద్ధపు స్క్రోలింగ్స్ ఇచ్చారన్నారు. గౌరవ న్యాయస్థానం ఆవిధంగా ఆంక్షలు పెట్టలేదనేదినిజమని అన్నారు. కేవలం స్కిల్ కేసుకు సంబంధించి మాత్రమే ఇరుపక్షాలు మాట్లాడవద్దని మాత్రమే గౌరవ కోర్టు చెప్పిందన్నారు. చంద్రబాబును రాజకీయకార్యకలాపాలకు, ప్రజా సమస్యలపై ఆయన పర్యటనలను అడ్డుకునేందుకు సిఐడి ద్వారా అడ్డుకునే కుట్ర జగన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగాఉంచాలన్న ప్రభుత్వ వాదనను అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదన్నారు. చంద్రబాబు బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న సిఐడి వాదనను గౌరవ కోర్టు తిరస్కరించిందని తెలిపారు.విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసిందన్నారు. జగన్‌రెడ్డి 99శాతం మేనిఫెస్టో హామీలు అమలు చేసి ఉంటే, లక్షల కోట్ల కుంభకోణాలు చేయకుండా ఉండి ఉంటే చంద్రబాబు ప్రజా పర్యటనలను అడ్డుకోవాల్సిన అవసరం లేదు కదా. అని అన్నారు. తన ప్రజా వ్యతిరేక విధానాలు, లక్షల కోట్ల లూఠీని కప్పిపుచ్చుకోవటానికి వ్యవస్థల్ని మేనేజ్ చేసి అక్రమ కేసులు సిఐడితో పెట్టించారన్నారు.. దొంగే ..దొంగ.. అన్నట్టు అబద్ధపు ప్రచారాలు నీలిమీడియా ద్వారాచేస్తున్నారన్నారు.. తన లవలక్షణాలన్నీ ఎదుటివారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పటం జగన్ నైజమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# మంత్రాలయం ప్రత్యేక రైల్లు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 28 ప్రభాతవార్త** దక్షిణ మద్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు-మంత్రాలయం-గుంతకల్లు మద్య ప్రస్తుతం రైల్వే శాఖ నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను డిసెంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07411 ప్రత్యేక రైలును డిసెంబర్ 01 నుంచి 31 వరకు పొడిగించారు. అలాగే తిరుగు ప్రయాణంలో మంత్రాలయం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07412 ప్రత్యేక రైలు సర్వీసును డిసెంబర్ 02 నుంచి 2024 జనవరి 01 వరకు పొడిగించామన్నారు.

# తమ్ముడిని హత్య చేసిన అన్న

## - ఆస్తి తగాదాలే హత్యకు కారణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , పెదాపురం (గండేపల్లి), నవంబర్ 28, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గుడివాడలో ఆస్తి తగాదాల నేపథ్యంలో తమ్ముడిని అన్న హత్య చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పెద్దాపురం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... పెద్దాపురం మండలం గుడివాడకు చెందిన నల్లంశెట్టి త్రిమూర్తులు అతని తమ్ముడు నల్లంశెట్టి ఉదయ భాస్కర్‌కు గత మూడు నెలలుగా ఇరువురి మధ్య ఎకరం పొలం కోసం తగాదా నడుస్తుంది. మంగళవారం ఉదయం యదావిధిగా మాటల యుద్ధం పెరగడంతో ఆగ్రహానికి లోనైన అన్న త్రిమూర్తులు తమ్ముడు ఉదయభాస్కర్‌ను అత్యంత కిరాతకంగా పదునైన ఆయుధంతో నరకడంతో ఉదయ భాస్కర్ (55), అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. హత్యా సంఘటన తెలిసిన వెంటనే పెద్దాపురం సిఐ రవికుమార్,
ఎస్సై వి సురేష్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సామాజిక న్యాయం ఇదేనా?

## సొంత సామాజిక వర్గంతో జగన్ అక్రమాలు, అరాచకాలు - అడ్డొచ్చినవారిపై ఊచకోత

### - మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోతన సామాజిక వర్గాన్నిఅడ్డుపెట్టుకుని అక్రమాలు, అరాచకాలు చేయిస్తున్న జగన్‌రెడ్డి, తనకు అడ్డొచ్చే ఇతర వర్గాల్ని ఊచకోతకోయిస్తున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు..పెరిగిన మద్యం ధరలు, కల్తీ మద్యం అమ్మకాలపై ప్రశ్నించాడన్న అక్కసుతో ఓం ప్రతాప్ అనే దళిత యువకుడినిదారుణాంగా చంపించటమేనా జగన్ అముల చేసిన సామాజిక న్యాయం? అని ప్రశ్నించారు. మంగళవారం తెదేపా జాతీయ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇసుక దోపిడీపై ప్రశ్నించిన పాపానికి వరప్రసాద్ అనే దళిత యువకుడిని ఈ ప్రభుత్వం ఇచ్చిన కానుక శిరోముండనమేనా? ఇదేనా? జగన్‌రెడ్డి చేసిన సామాజిక న్యాయమా? అని అన్నారు. తాము చేసిన తప్పులకు తమను టిడిపి ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతోనే కొందరు అధికారులు తిరిగి కేంద్రసర్వీసులకు వెళ్లటానికి వెంపర్లాడుతున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి.. అతని ప్రభుత్వం తమ మార్క్ పాలనకు విరుద్ధంగా కొత్త పల్లవి పాడుతోందన్నారు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నాబీసీలు,నా మైనారిటీలు అనే నైతిక హక్కు జగన్‌రెడ్డికి, అతని పార్టీ, ప్రభుత్వానికి లేదని ఘంటాపథంగా చెబుతున్నామన్నారు. పరిపాలన అంటేఏంటో జగన్‌రెడ్డికి తెలియదని, అధికారంలో ఉన్నానన్న అహంకారంతో జగన్‌రెడ్డి ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. ప్రజలు తనను సిఎంనిచేసింది కేవలం దోపిడీ, అవినీతి కోసమే అన్నట్టు సిఎం తీరుందన్నారు.. జగన్‌రెడ్డి తన సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలు, అరాచకాలు చేయిస్తూ, అడొచ్చేఇతర వర్గాల్ని ఊచకోతకోయిస్తున్నారని అన్నారు. మంచి అనుభవజ్ఞులైన అధికారులుకూడ స్వప్రయోజనాల కోసం జగన్ దుర్మార్గాలు, దోపిడీకి వంతపాడే దుస్థితిని రాష్ట్రంలో చూస్తున్నామన్నారు.




మంగళవారం మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు

**15 మందిలో 10 మంది తన వర్గంవారే:** జగన్ రాష్ట్రానికి 15 మంది సివిల్ సర్వీసు అధికారుల్ని కేంద్రం నుంచి డిప్యూటేషన్‌పైతీసుకొస్తే, వారిలో 10 మంది తన వర్గం వారే ఉండేలా చూసుకున్నారన్నారు. ఆ 10 మందిని కావాలనే ఎక్కువ ఆదాయం వచ్చే శాఖల్లో జగన్‌రెడ్డి నియమించారన్నారు.. ప్రజల, ప్రభుత్వ సొమ్మును..ప్రకృతి సంపదను దోచుకునేది జగన్‌రెడినడ అయితే. ఆయన దోపిడీకోసం మానప్రాణాలు పోగట్టుకోవాల్సింది దళితులు, బడుగువర్గాలా? అని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం వస్తే తమకు శిక్ష తప్పదని తెలిసి తప్పుచేసిన అధికారులు తిరిగి వెనక్కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలోని దళిత, బిసి నేతలు, ఆయా వర్గాల మంత్రులు పేరుకే నాయకులు అని అచ్చెన్నాయుడు ఎద్దేవాచేశారు. మీడియా సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 4న రాప్తాడులో సామాజిక సాధికార బస్సు యాత్ర



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** గతంలో పేపర్‌లో రాతలు, ప్రసంగాలకే పరిమితమైన సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో 100 శాతం అమలైందని ఆయా వర్గాలు చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్ర డిసెంబర్ 4న రాప్తాడు నియోజకవర్గంలో పర్యటిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కనగానపల్లి మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. బానుకోట, కెఎన్ పాళ్యం, మద్దెల చెరువు, నరసంపల్లి, తగరకుంట సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో తిరిగి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత కెఎన్ పాళ్యం సచివాలయంలో 23 కోట్ల రూపాయలు, మద్దెల చెరువు గ్రామ సచివాలయం పరిధిలో 24 కోట్ల 79 లక్షల రూపాయలు, నరసంపల్లి 15 కోట్లు, తగరకుంట సచివాలయ పరిధిలో 25 కోట్లు, లబ్ధి చేకూరిందన్నారు. నరసంపల్లిలో ఉచిత బోర్ల ద్వారా లబ్ది పొందిన రైతులు ఎమ్మెల్యేను సన్మానించారు.

**.ప్రభుత్వం మీ వద్దకే వచ్చింది.. :** వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ముంగిటకే ప్రభుత్వం వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. రాప్తాడు నియోకవర్గంలో ఇప్పటి దాకా 10 వేళ ఇళ్ల పట్టాలిచ్చాం. నియోజకవర్గ వ్యాప్తంగా 17 ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేయించామన్నారు. మరో 12 వేల ఇళ్ల నిర్మాణాలకు మంజూరు కోసం పంపామన్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం. గతంలో పథకాలు కావాలంటే గ్రామంలో ఉండే జన్మభూమి కమిటీ సభ్యులు అనుమతి తీసుకోవాల్సి ఉండేది. అధికారులకు లంచం ఇవ్వాల్సి ఉండేది. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత పూర్తిగా పరిస్థితి మారిందన్నారు. ఏ నాయకుడి ఇంటి వద్దకు వెళ్లాల్సిన పనిలేదన్నారు. ఏ అధికారి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పథకాలు పొందిన వారు ఆలోచించండి.

గత 25 ఏళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో మీకు ఏదైనా మేలు జరిగిందా..? గత ఐదేళ్లలో ఎంత మేలు జరిగిందో ఆలోచించండి, ప్రకాష్‌రెడ్డి అనే వాడికి ఒకసారి ఓటు వేసి గెలిపిస్తే 27వేల ఇళ్లను తీసుకొచ్చాడు. చరిత్ర గమనించండి, ఒకసారి ప్రకాష్‌రెడ్డికి ఓటు వేస్తే పేరూరు డ్యాంకు నీల్లు తీసుకొచ్చాడు. ఒకసారి ప్రకాష్‌రెడ్డి అనే వాడికి ఓటు వేస్తే 2 వేల బోర్లు ఉచితంగా వేయించాడన్నారు.

# పక్క రాష్ట్రాల నుంచి మద్యం రవాణా

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి భారీగా మద్యం తరలుతోంది. అక్రమ పద్ధతులలో చీప్ లిక్కర్, గుడుంబాను తరలిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిషా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి మద్యం విచ్చలవిడిగా రాష్ట్రానికి చేరుతోంది. గురువారం తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనుండటంతో బుధవారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో మద్యం షాపులు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఎక్కడా మద్యం విక్రయాలు జరుగకుండా చూడాలనీ, అక్రమంగా మద్యం విక్రయాలు జరిపే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు స్పష్టం చేసింది. దీంతో ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ నిఘా ఉంచారు. అలాగే, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు నిబంధనలు పాటించేలా ఆయా కమిషనరేట్ల పోలీసు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఎన్నికలలో పోటీ చేస్తున్న కొందరు అభ్యర్థులు మద్యం, గుడుంబా, చీప్ లిక్కర్ రవాణాపై దృష్టి సారించారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే అరటి పండ్లు, కొబ్బరి బోండాల లారీలలో గుట్టుగా గుడుంబా, చీప్ లిక్కర్‌ను తరలిస్తున్నారు. వనపర్తి జిల్లాలో అక్రమంగా తరలిస్తున్న 150 కార్టన్ల లిక్కర్ బాటిల్స్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# రాష్ట్రంలో మంటగలిసిన సామాజిక న్యాయం

## ప్రధానికి స్వాగతం పలికే అర్హత వేరే కులాలకు లేదా?

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యమా? రెడ్డిరాజుల పాలనా?

## టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య నిలదీత



**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల వెంటేశ్వరసామిని దర్శించుకునేందుకు వచ్చిన ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు వెళ్లిన వ్యక్తులనుచూసి ప్రధానమంత్రి ఆశ్చర్యానికి గురైనసంఘటన దేశం మొత్తం మీద ఎపిలోనేచోటుచేసుకుందని టిడిపిపొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు.. కేవలం ఒకే సామాజికి వర్గానికి చెందిన వారు మాత్రమే ప్రధానికి స్వాగతం పలకటంపట్ల యావత్‌రాష్ట్ర ప్రజలు విస్మయానికి గురయ్యారన్నారు. సిఎం మొదలు టిటిడి ఇఒ వరకు మొత్తం రెడ్డి సామాజికవర్గానికిచెందిన వారే ప్రధానికి స్వాగతం పలకటం వెనుక ఉన్నఆంతర్యమేంటో జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. ఓవైపు సామాజిక సాధికార బస్సు యాత్రలు చేస్తూనే.. ఇతర కులాలను ఈ విధంగా అవమానించడమేనా? సామాజిక సాధికారత అంటూ.. సిఎం మౌన బుషిలా కాకుండా దీనిపై నోరుమెదపాలన్నారు.. ప్రధానికి స్వాగతం పలకటానికి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఇతర కులాలకు అర్హత లేదా? అని ప్రశ్నించారు. నా ఎస్సీ, నాబిసి, నా ఎస్టీ, నా మైనారిటీ, నా అక్కలు, నా చెల్లెల్లు అంటూ బహిరంగసభలు, ప్రభుత్వ సభల్లో గుండెలు బాదుకునే జగన్‌కు వీళ్లెవరూ ప్రధానికి స్వాగతం పలికే సమయంలో గుర్తుకురా రాలేదా? అని ప్రశ్నించారు.. సిఎం జగన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి మాత్రమే రాష్ట్రంలో ఉన్నతమైన వారా? అని నిలదీశారు. ప్రధానికి స్వాగతం పలికే అర్హత వీళ్లకే ఉందా? అంటూ నిలదీశారు.. ఇతర కులాల వారు ఎవరూ ఉన్నతమైన వారు కాదా,. వీళ్లకు అర్హలేదా? దుయ్యబట్టారు. ప్రధానికి స్వాగతంపలకటానికి ప్రాధాన్యతనిచ్చిన సిఎం వైఖరిపై రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ మంత్రులు తమకు దక్కిన సామాజిక న్యాయంపై నోరెత్తగలరా? అని పేర్కొన్నారు.వైకాపా పాలనలోసామాజిక న్యాయం మంటగలిసిందని, 2024లో టిడిపి-జనసేన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. సామాజిక న్యాయం తిరిగి జీవం పోసుకోబోతోందని వర్ల రామయ్య పేర్కొన్నారు.

# అప్పులు, గ్యారెంటీల్లో దేశంలోనే నెం.1గా ఎపి

## - టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, అప్పుల భారం లెక్కలేనంతగా పెరిగిందని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, ఆర్థికశాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం కోరుతూ తాను రాసిన లేఖలకు ఆర్థికశాఖ మంత్రి, కార్యదర్శుల నుంచి జవాబు రాకపోవటం వల్ల మా అవగాహన సరైనదిగా భావిస్తున్నామని యనమల పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం 2024 మార్చికి 10 లక్షల కోట్ల అప్పు, ఏడాదికి రూ.50వేల కోట్ల ఆయిదా కట్టే పరిస్థితినిసిద్ధంచేస్తుందన్నారు.. దీనికి అదనంగా ఎడాపెడా ప్రభుత్వం గ్యారెంటీల పేరుతో రుణాలకు ఎగపడుతోందన్నారు.. 2018-19 నాటికి ప్రభుత్వం గ్యారెంటీలు రూ.50వేల కోట్ల లోపు ఉంటే గత ఏడాది అంతానికి రూ.1,50,000 కోట్లు దాటాయన్నారు.. ఈ ప్రభుత్వం 2024లో దిగే నాటికి 2లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందన్నారు.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలపై కూడప్రభుత్వ గ్యారెంటీలు నిర్దిష్ట ప్రాజెక్టుల కోసం మాత్రమే ఇవ్వాలని, ఈ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల పేరుతో అప్పులు తెచ్చివాటిని చెప్పిన పనరులకు వినియోగించకుండా తన రెవెన్యూ ఖర్చులకు వినియోగించుకుంటోందన్నారు. కేంద్రప్రభుత్వం, అప్పులు ఇచ్చిన బ్యాంకులు, కాగ్ వంటి సంస్థలు వీటిని నియంత్రించాలన్నారు. అప్పును తీసుకున్న పనులకు ఉపయోగించేలా అప్పు ఇచ్చిన బ్యాంకులు, సంస్థలు పర్యవేక్షణ నిర్వహించటం చేయటం వారి విధి అన్నారు. అది వారు పాటించకపోతే భవిష్యత్‌లో చాలా పర్యవసానాలు ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ గ్యారెంటీలుప్రైవేటు కంపెనీలకు , సంస్థలకు ఇవ్వటం నిషిద్ధం అన్నారు. దీన్ని ఉల్లంఘించి తమకు నచ్చిన కాంట్రాక్టు సంస్థలకు బ్యాంకు గ్యారెంటీలు ఇస్తున్నారని వస్తున్న సమాచారం ఆందోళన కల్గిస్తోందన్నారు.




బిసిల భరోసా కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

# బిసిలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలిగేది చంద్రబాబు మాత్రమే

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** వెనుకబడిన తరగతుల వారికి, సమాజంలో పేదరికంతో ఇబ్బందులపాలయ్యేవారికి మంచి చెయ్యాలంటే చంద్రబాబు నాయుడికే సాధ్యం అవుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పదమూడవ వార్డులో మంగళవారం జరిగిన బాబూ షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, బిసిల భరోసా కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి ఆత్మీయంగా పలకరించి రాబోవు ఎన్నికల్లో చంద్రబాబును సిఎం చేసేందుకు సహకరించాలని కోరారు. అనంతరం మహాత్మా జ్యోతిరావుఫూలే వర్థంతి సందర్భంగా పట్టణంలోని కమలా థియేటర్ కూడలిలోగల జ్యోతిరావుఫూలే విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారానికి అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి 512 రోజులు కాగా 1,216 మంది క్షుద్బాధ తీర్చుకున్నారు. కాగా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, పున్నా ఉపేంద్ర, పేరం సైదేశ్వరరావు, మారేపల్లి శౌరి, ఒర్సు వీరన్న, జగన్నాధం, శివ, మొగిలి శ్రీనివాసరావు, పొట్టాబత్తిన గంగాధర్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్నాటి రమేష్, మహేశ్వర దుర్గాప్రసాదు, పర్వతం అమర్‌నాథ్, దేవరశెట్టి మహేష్, తోకల సత్యనారాయణ, వల్లకాటి వెంకన్న, దువులపల్లి రామస్వామి, భారత జగన్, గోశిక శ్రీను, గాలం శ్రీను, బత్తుల శ్రీను, ఏనుగుల సాయి, తుమ్మ శారద, ఏనుగుల సీతారావమ్మ, దాసరాజు సైదులు, పున్న రాజమ్మ, పొట్టాబత్తిన రమాదేవి, బత్తుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రజలే నా బలం..బలగం

## 30న జరిగే పోలింగ్‌లో సిద్దిపేట పేరును రాష్ట్రం, దేశంలో మార్మోగేలా చేద్దాం: రోడ్ షోలో మంత్రి హరీష్‌రావు



మంగళవారం సిద్దిపేట రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అప్పుడే పుట్టిన బిడ్డా తల్లి చేతిలో ఉంటే ఎంత సురక్షితంగా ఉంటుందో తెలంగాణ రాష్ట్రం సైతం సిఎం కెసిఆర్ చేతిలో ఉంటే అంతే సురక్షితంగా ఉంటుందని పొరపాటున కాంగ్రెస్ చేతిలోకి రాష్ట్రం వెళ్తే కుక్కలు చింపిన ఇస్తార్లల్లా మారుతుందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చివరి రోజు భారీ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. నర్సాపూర్ చౌరస్తా నుంచి బయలు దేరిన రోడ్‌షో సిద్దిపేట పాత బస్టాండు వరకు సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లా డారు. అభివృద్ధి, పని చేసే వారిని చూసి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిందేమిలేదని ప్రతిపక్షలకు ఓటుతోనే గుణపాఠం చెప్పాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గ ప్రజల దయ సిఎం కెసిఆర్ అశీస్సులతో ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. దేశ వ్యాప్తంగా అభివృద్ధిలో అవార్డులు ఇస్తే సిద్దిపేట పేరులేనిది అవార్డులే లేవన్నారు. అవార్డులు అంటే సిద్దిపేట, సిద్దిపేట అంటే అవార్డులు అన్నారు. అభివృద్ధికి మారు పేరుగా సిద్దిపేట మారిందన్నారు. ఒకప్పుడు చుక్క నీరు లేని సిద్దిపేట నేడు జలశాయలుగా మారిందన్నారు. సిద్దిపేటే నా కుటుంబం బలం బలగం దేవుడి ఇచ్చిన శక్తితో మరింత సేవ చేస్తానని తెలిపారు. నా జన్మంతా సిద్దిపేట ప్రజలకే అంకింతమని మీకు ఎంత సేవ చేసిన తక్కువేనని తెలిపారు. సిద్దిపేట ప్రజల ప్రేమ అదారాభిమానులు వెలకట్టలేనివన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో సిద్దిపేట పేరును రాష్ట్రంలో దేశంలో మార్మోగేలా చేద్దామన్నారు. సభలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు రోజాశర్మ, మారెడ్డి రవీందర్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు. మంత్రినిర్వహించిన రోడ్ షోలో ప్రజలు గులాబీ పూలవర్షం కురింపించారు.

# డిసెంబర్ 1న పోలింగ్‌లో పాల్గొన్న వారికి సెలవు

## ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్లు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి డిసెంబర్ 1న ఐచ్ఛిక సెలవును ప్రకటించారు. ఈ నెల 30న పోలింగ్ ఉన్నందున పోలింగ్ పనుల్లో భాగంగా 30వ తేదీతోపాటు 29న కూడా వారు పోలింగ్ విధుల్లోనే ఉంటారు. కాబట్టి రెండు రోజులపాటు పోలింగ్ విధుల్లో ఉంటున్నందున వారికి డిసెంబర్ 1న ఐచ్ఛిక సెలవును ఇస్తున్నట్టు జిల్లా కలెక్టర్లు వేర్వేరుగా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను విద్యాశాఖు చెందిన పాఠశాల, ఇంటర్ విద్యజిల్లా అధికారులు అమలు చేయాలని ఉత్తర్వుల్లో కలెక్టర్లు పేర్కొన్నారు. పోలింగ్ విధుల్లో లేని వారు డిసెంబర్ 1న యధావిధిగా విధులకు హాజరు కావల్సి ఉంటుంది. కేవలం పోలింగ్ విధుల్లో పాల్గొన్నసిబ్బందికి మాత్రమే ఐచ్ఛిక సెలవును అమలు చేయనున్నారు. రెండురోజుల క్రితం పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి డిసెంబర్ 1నఐచ్ఛిక సెలవును ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో)కి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన సీఈవో ఇందుకు తగిన ఆదేశాలు ఇస్తామని ఉపాధ్యాయ సంఘాలనేతలకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పుడు జిల్లా కలెక్టర్లు ఇందుకు అనుగుణంగా ఉత్తర్వులను జారీ చేయడం గమనార్హం.

# విద్యా సంస్థలకు రెండు రోజులు సెలవులు

## 30న పోలింగ్ నేపథ్యంలో కలెక్టర్ల నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలకు సెలవులను ప్రకటించారు. గురువారం పోలింగ్ ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ పోలింగ్ కేంద్రాలు పాఠశాలలు, కాలేజీలను కేటాయించడంతో నేడు(బుధవారం) పోలింగ్ కేంద్రాలలో పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను చేసుకోవాల్సి ఉంటుంది కాబట్టి పోలింగ్ జరిగే గురువారంతోపాటు బుధవారం కూడా విద్యాసంస్థలకు సెలవులను ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థలకు పోలింగ్ కేంద్రాలు లేకపోయినప్పటికీ కొన్ని స్కూల్స్‌ను కొనసాగిస్తే మిగిలిన వాటికి ఇబ్బంది కలుగుతుంది కాబట్టి విద్యా సంస్థలకు అన్నింటికీ కూడా సెలవులను ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్లు ఎక్కడికక్కడ తీసుకున్నారు. దీంతో అధికారికంగా ప్రభుత్వం రెండు రోజుల సెలవులు విద్యాసం స్థలకు ప్రకటించకపోయినప్పటికీ అనివార్యంగా ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో జిల్లా కలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలింగ్ విధుల్లో ఎక్కువ మంది స్కూల్ టీచర్లతోపాటు ఇంటర్మీడియట్ విద్యకు చెందిన వారు ఉన్నారు.

# కెసిఆర్‌కు ఓటు వేస్తే కాటు ఖాయం

కామారెడ్డి భూములు కంచెవేసి కాపాడుకుంటా

మాస్టర్ ప్లాన్ మళ్లీ తెరపైకి వస్తుంది

దోమకొండ బీబీపేట కామారెడ్డిలో రేవంత్ ఎన్నికల ప్రచారం



**కామారెడ్డి(హైదరాబాద్)నవంబర్ 28,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు పాములాంటి వాడు ఓటు వేశారో మిమ్మల్ని కాటు వేస్తాడని కామారెడ్డి అభ్యర్థి టిపిసిసిఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం కామారెడ్డి నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కామారెడ్డి పట్టణంలో రోడ్‌షో వీధికూడలిలో సమావేశాలు చేశారు. దోమకొండ, బీబీనపేటలో ఆయన సభల్లో పాల్గొని ప్రజలను తనకుఓటు వేయాలనికోరారు. పదేళ్ళుగా సిఎం గా ఉన్న కెసిఆర్ ఇక్కడి ప్రజలను మోసం చేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వలేదు. భూములకు పట్టాలు ఇవ్వలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలలుఇవ్వలేదు. కానీఇప్పుడు వచ్చిఓటు వేయాలని అడుగుతుండు అని రేవంత్ విమర్శించారు. పదేళ్ళుగా గుర్తుకు రాని అమ్మగారి వూరు ఇప్పుడు ఆయనకు గుర్తుకు వచ్చింది. సిద్దిపేట సిరిసిల్ల కాదని ఇక్కడ ఆయన పోటికిదిగిండు అంటే కారణం మీ భూముల పై కన్నేసిండు కనుకనే అని ఆయన హెచ్చరించారు. ఎన్నికల తరువాత మాస్టర్ ప్లాన్ తెరపైకితెస్తాడు. మీ భూములు గుంజుకుంటడుఅని రేవంత్ జోస్యంచెప్పారు. కెసిఆర్‌నునమ్మడంల అంటే పాములను పక్కన పెట్టుకొని పడుకోవడమే అని ఆయన జాగ్రత చెప్పారు. కామారెడ్డిభూములు కంచెవేసి కాపాడుకుంటా నేను అందుకే ఇక్కడ పోటికిదిగిన అని ఆయన అన్నారు. కెసిఆర్ గెలిచినా ఓడినా ఫామ్ హౌజ్‌లో పడుకుంటారు అని అపహాస్యం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందుబాటలోకి వస్తాయి. ఇందిరమ్మరాజ్యంలో ఆరు గ్యారెంటీలు అమలులోకి వస్తాయి. బీబీపేటలో మాట్లాడుతూ గజ్వేల్‌లో భూములను పందికొక్కువలే కెసిఆర్ మేసిండు, అల్లుడికి సిద్దిపేట కొడుక్కు సిరిసిల్ల పంచిపెట్టిండు కెసిఆర్ ఉపాయంతో కామారెడ్డికి వచ్చిండుకామారెడ్డి నియోజకవర్గంలో రైతులకున్న భూములు కొల్లగొట్టడానికి కెసిఆర్ వచ్చాడు. డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. కాంగ్రెస్ వచ్చిన రైతు బంధు ఆగదు అని ఆయన భరోసా ఇచ్చారు.పాముకు ఎవరైనా పాలు పోస్తారా? మీరు కెసిఆర్‌నెత్తిన పాలు పోయకండి అది మీకే ప్రమాదం అని కామారెడ్డిలో జరిగిన వీధికూడలి సమావేశాల్లో ప్రజలకు హెచ్చరిక చేశారు.

# బిఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలను పాతరేసింది

## ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి: సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి




**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలకు పాతరేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. రేపు జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, జస్టిస్ చంద్ర కుమార్, ఓట్ నీట్ గ్యారంటీ సంస్థ అధ్యక్షురాలు సౌగ్రబేగం, తెలంగాణ ఉద్యమకారుడు పాశం యాదగిరితో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చలేదని చాడ విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయలేదన్నారు. ఆత్మగౌరవ పరిపాలన కూడా లేదన్నారు. సీఎంను మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కలిసే పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో పదేళ్లుగా రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని .. ప్రజలు మార్పు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఏపీలో రాజకీయంగా నష్టపోతామని తెలిసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని చాడ వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ గెలిసే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని చాడ ఆశాభావం వ్యక్తం చేశారు. జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2.70 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడంలో కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు.

# రాష్ట్రంలో ఎస్ఎంఎస్‌లపై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు ముగియడంతో బల్క్ ఎస్ఎంఎస్‌లపై అధికారులు నిషేధం విధించారు. పోలింగ్ ముగియనున్న ఈ నెల 30వ తేదీ సాయంత్రం వరకూ అభ్యంతరకర, రాజకీయ పరమైన, బల్క్ ఎస్ఎంఎస్‌ల ప్రసారంపై ఎన్నికల అధికారులు నిషేధం ఉన్నట్లు ప్రకటించారు. వీటిపై నిశితంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమి షన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా ఎస్ఎంఎస్‌లు పంపరాదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే విచారణ జరిపి భారత శిక్షాస్మృతి ప్రజా ప్రాతినిధ్యం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# న్యాయం జరగాలంటే ఆ నలుగురిని ఎన్నికల్లో బొంద పెట్టాలి

## దొర అహంకారానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి యుద్ధం: కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి



మంగళవారం మంథనిలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న విజయశాంతి

**మంథని - ప్రభాతవార్త:** ఎంతో మంది ప్రాణత్యాగాల తో సాధించుకున్న తెలంగాణను దొరల చేతిలో పెట్టడంతో పది సంవత్సరాలు తెలంగాణను అన్ని విధాలుగా దోచుకున్న దొర కెసిఆర్ అన్నారు. ఆ కుటుంబంలోని నలుగురిని ఎన్నికల్లో ఓట్లతో బొందపెట్టాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు దొర అహంకారానికి తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ మాజీ ఎంపి విజయశాంతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజైన మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని మంథనిలో ఆమె ఎన్నికల బహిరంగ సభలో ఆమె మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో రూపొందించిన మ్యానిఫెస్టోను తెలంగాణ ప్రజలు మనసుకు హత్తుకుంటున్నారన్నారు. ఆత్మబలిదానంపైన అధికారంలోకి వచ్చిన తెలంగాణను అన్నివిధాలుగా దోచుకున్న 420 కెసిఆర్ అని ఆమె అన్నారు. దొర అహంకారం దించాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టాలా ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. కెసిఆర్ రూ.1600కోట్ల కట్టిన సెక్రటరేట ఎవరికోసమన్నారు. సెక్రటరేట్‌కు ఎమ్మెల్యేలను ప్రజలను, ప్రతిపక్ష నాయకులకు ప్రవేశం లేకపోతే ఎందుకోసం నిర్మించినట్లని ఆమె అన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, అమరవీరుల స్తూపం ఏర్పాటులో వందల కోట్లు జేబులో వేసుకున్నాడని ఆమె అన్నారు. తెలంగాణ బతకాలంటే కెసిఆర్‌ను రాజకీయంగా సమాధి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్రంలోని అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈసారి 2023లో రాష్ట్రప్రజలు ఆలోచించి డబ్బులకు మద్యానికి లోంగకుండా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. లిక్కర్‌కేసులు కవితను జైలుకు పంపిస్తామని చెప్పిన మోడీ, అమిత్‌షా, నడ్డాలు ఎందుకు కవితను అరెస్టు చేయలేక పోతున్నారని అన్నారు. స్వయంగా ప్రధాని మోడీ కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడినా ఎందుకు కేంద్రం చర్యలు తీసుకోవటం లేదన్నారు. బిజెపికి ఓటు వేస్తే అది కెసిఆర్‌కు ఓటు వేసినట్లే నని ఆమె అన్నారు. విజయశాంతి బహిరంగ సభలో తెలంగాణ సమాజ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. వినయ్ కుమార్‌తో పాటు మంథని నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐదు రాష్ట్రాల్లో ప్రచారం చేసినా మిజోరం వెళ్లని ప్రధాని

## అవినీతిలో బిఆర్ఎస్ నంబర్ వన్: రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

**హైదరాబాద్,నవంబరు28,ప్రభాతవార్త:** మిజోరంలో నరమేధం సంభవిస్తే అక్కడికి వెళ్ళి గిరిజనులను పరమార్శించని దేశ ప్రధానమంత్రి ఇప్పుడు ఐదు రాష్ట్రాలతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ విమర్శించారు. మంగళవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి రెండు కలిసిపోయాయని అన్నారు. ఎన్నికలలో గెలవడానికి బిజెపి ఇడిని ప్రయోగిస్తుందనిఆయనతెలిపారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు బాగున్నాయని వీటి వల్ల ప్రజలు సంక్షేమంగా సంతోషంగా బ్రతుకుతారని ఆయన తెలిపారు. ఢిల్లీలో సర్కార్ ఆటోమూడ్‌లో వుంది తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నది. రాజస్థాన్‌లో పేపర్‌లీకేజి కసులో బాధ్యులను కఠినంగాశిక్షించాం. అవినీతిలో బిఆర్ఎస్ సర్కార్‌నెంబర్‌వన్ తెలంగాణలో అధికారంలోకి వస్తున్నాం అని ఆయన అన్నారు.

# హైదరాబాద్ ఆడబిడ్డ రాజస్థానీ కోడలు నీలిమను గెలిపించండి

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్



మంగళవారం రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను భారీ గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు.

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 28,ప్రభాతవార్త:** హైదరాబాద్ ఆడబిడ్డ, రాజస్థానీ కోడలు అయిన సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కోట నీలిమను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఓటర్లను కోరారు. సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట డివిజన్ డీవీ కాలనీ, గల్ఫ్‌బేకరి వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన రాజస్తాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు బుద్ది చెప్పాలని పిలుపు నిచ్చారు. రాజస్థాన్ కోడలైన నీలిమకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణా కల సాకారం చేసిన సోనియా గాంధీకి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి కానుక ఇవ్వాలని పిలుపు నిచ్చారు. అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ న్యాయాన్ని గెలిపించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపైన ఓట్లు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్క అవకాశం ఇచ్చి సనత్‌నగర్ భవిష్యత్ మార్చే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

**భారీ బైక్ ర్యాలీ:** కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముగింపులో భాగంగా రామ్‌గోపాల్ పేట లోని కిమ్స్ ఆసుపత్రి వద్ద నుంచి పద్మారావునగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.

# నేటి నుంచి మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్

## ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్న ఇసి

## వైన్స్ షాపుల ఎదుట మందుబాబుల క్యూ

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు, బార్లు మూతపడనున్నాయి. బుధవారం నుంచి శుక్రవారం వరకు మద్యం దుకాణాలను విధిగా మూసి వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు తమ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించింది. నిబంధనలు ఉల్లంఘించిన మద్యం దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలను ముమ్మరం చేశారు. అలాగే, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు నిబంధనలు పాటించేలా ఆయా కమిషనరేట్ల పోలీసు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. బెల్టు షాపులను సైతం వదలకుండా ఎక్కడా బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగకుండా చర్యలు చేపట్టాలరు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం నుంచే వైన్స్ షాపుల ఎదుట మందు బాబులు భారీగా బారులు తీరారు. ఒకరిపై ఒకరు ఎగబడి మరీ మద్యం బాటిళ్లను కొనుగోలు చేశారు. మూడు రోజులకు సరిపడా మద్యాన్ని ముందస్తుగా స్టాక్ చేసి పెట్టుకున్నారు. అయితే, కొన్ని చోట్ల మద్యం కోసం మందుబాబుల మధ్య తోపులాట కూడా జరిగింది.

# కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలి

## తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం.

**తాండూరు, నవంబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నిరుద్యోగ యువ గర్జన సభకు ముఖ్య అతిథిగా కోదండరాం హాజరయ్యారు. ఉద్యమకారులు విఠల్, అశోక్‌తో పాటు కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఉమ్మడి పోరాటాల ఫలితంగా అమరవీరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నియంతన పాలన సాగిస్తున్నారని అన్నారు. ఉద్యమ ఆకాంక్ష దిశగా అడుగులు వేయకపోగా రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి.. రాజ్యాంగ వ్యవస్థను కుప్పకూల్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబ జాగీరుగా మార్చుకున్నారని విమర్శించారు. నిధులను తన కుటుంబానికి మళ్లించుకొని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన మన నీటి ప్రాజెక్టులు కుంగిపోయి ప్రమాదంలో పడ్డాయని తెలిపారు. కాలువల్లో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి నిళ్ల పారుడేమో గాని ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ సాగించిన అవినీతి డబ్బుల కట్టలు ఎన్నికల్లో ప్రవహిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలంతా ఐక్యంగా నిలిచి కేసీఆర్ కుటుంబాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. మరోవైపు కాంగ్రెస్ పెట్టిన 6గ్యారెంటీ పథకాలు నిరుపేద ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు.


రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ తాండూరు నియోజకవర్గ కన్వీనర్ సోమశేఖర్, కాంగ్రెస్ రాష్ట్రనాయకురాలు కల్వ సుజాత, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా ప్రకటనలు ఎన్నికల ఉల్లంఘన కానేకాదు

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ వివరణ

**హైదరాబాద్,నవంబర్28,ప్రభాతవార్త:** తెలంగాణలో పత్రికా ప్రకటనలు ఇవ్వడం ఉల్లంఘన కాదని కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సమర్థించుకున్నారు. బెంగళూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం ప్రకటనలు ఆపాలని ఇచ్చిన ఉత్తర్వులు ఎన్నికల ప్రవర్తన నిబంధనలు ఉల్లంఘన కిందికి రావని ఆయన అన్నారు. ఈ ప్రకటనలో ఎక్కడ కూడా ప్రజలను ఓట్లు వేయాలని అభ్యర్థించలేదని ఇదే విషయాన్ని ఈసికి తెలియజేస్తున్నామని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఆరు నెలలుగా అమలు చేస్తున్న పథకాల గురించి తెలంగాణ వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడాన్ని నిలిపివేయాలని సోమవారం ఈసి ఆదేశించింది. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రకటనలపై సంజాయిషీ ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సోమవారం మెమోను జారీచేశారు. కర్ణాటకలో గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల నేపథ్యంలో తమ ప్రభుత్వం చేసినవే ప్రకటనలో రూపంలో ఇచ్చామని డికె అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేం ఉల్లంఘించలేదు. మేం ఏం చేశామో దాన్నే కర్ణాటకతోపాటు వేర్వేరు రాష్ట్రాలలో ప్రతిక ప్రకటన ఇచ్చాం అది కర్ణాటక తమిళనాడు, తెలంగాణ కావొచ్చుఇందులో తప్పేముందని డికె ప్రశ్నించారు ఒక వేళ ఓట్లు అభ్యర్థిస్తే తప్పు అవుతుంది.

# బూటకపు హామీలతో ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ బూటకపు హామీలితో ప్రజలను మోసం చేస్తోందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. మంగళవారం మీడియా సెంటర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత మూడు రోజులుగా బిజపి జాతీయ నాయకత్వం మోడి, అమిత్ షా, నడ్డాలు ప్రచారంలో పాల్గొన్నారని, ఈ ప్రచారానికి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. మోడిపై ప్రజలకు అపారమైన విశ్వాసాన్ని వ్యక్తంచేస్తున్నారన్నారు. బిజెపి మేనిఫెస్టో ఒక పవిత్రగ్రంథంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రధాని రోడ్ షోకు, సభలకు విశేష ఆదరణ లభించింది. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రజలు నమ్మడం లేదన్నారు. కెసిఆర్ అబద్దపు మాటలు, వాగ్దానాలు విని ప్రజలు విసిగి వేసారి పోయరన్నారు. బిజెపి మేనిఫెస్టో ప్రజలు మనోగతాన్ని ప్రభావితం చేసే సంకల్ప పత్రం అన్నారు. వేలపాట మాదిరిగా పోటీ పడి పథకాలను ప్రకటిస్తున్నారన్నారు. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలకు సంబంధించిన ఆమోదయోగ్యమైన హామీలను బిజెపి ఇచ్చిందన్నారు. అప్పుల కుప్పగా మారిన తెలంగాణ అధోగతి పాలు కావద్దు అన్నారు. కర్ణాటక ప్రజలు సొమ్ముతో తెలంగాణలో ఎన్నికల ప్రకటనలు ఇస్తున్నారు. కర్ణాటక కాంగ్రెస్‌కు ఏటిఏంగా మారిందన్నారు. బిజెపికి ఓటు వేయాలని బిసిలు, ఎస్సీలు, మహిళలు నిర్ణయించుకున్నారన్నారు. కారు షెడ్యూకు పోతుందని, కమలం వికసిస్తుందన్నారు. చరిత్రలో కాంగ్రెస్‌కు 60 సీట్లు దాటిన దాఖలాలు లేవు అన్నారు. ఇప్పుడు 60 సీట్లు వస్తాయని ఎట్లా ఊహించుకుంటున్నారని ప్రశ్నించారు. తెలంగాణప్రాంతంలో ఇప్పటి వరకు కాంగ్రెస్‌కు 60 సీట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. ఆంధ్రా ప్రాంతం ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మోడి మూడు రోజుల పర్యటన పార్టీ విజయానికి ఎంతో దోహదం చేసిందన్నారు. బిజెపి ఏ మతానికి వ్యతిరేకం కాదన్నారు.

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' విశేషాలు

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ వినోదాత్మక, వైవిధ్యమైన చిత్రాలతో తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని, భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. ఆయన తన తదుపరి చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి కోసం రచయిత, దర్శకుడు, కృష్ణచైతన్య, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు.. ప్రకటన నుంచే ఈసినిమా పట్ల ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుకుంటూ పోతోంది... ఎన్టీఆర్ జయంతి సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, అలాగే మరోగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నేహాశెట్టి ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. నటి అంజలి ఒక ముఖ్యపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రం చీకటి ప్రపంచంలో సాధారణ స్థాయినుంచి ధనవంతుడిగా ఎదిగదిన వ్యక్తి కథను వివరిస్తుంది.. అతని



కఠినమైన ప్రయాణం రాజకీయ చిక్కులను కూడ కలిగి ఉంటుంది. మేకర్స్ వాటి గురించి ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాల్లో సూచన చేశారు. ఈచిత్రంలో విశ్వక్‌సేన్ చాలా గ్రే క్యారెక్టర్‌లో కన్పిసానతరు. ఈచిత్రంపట్ల ఎంతోనమ్మకంగా ఉన్నారాయన.. ఈసినిమాను 2024 మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలచేయాలని మేకర్స్ నిర్ణయంచారు. యువన్ శంకర్‌రాజా సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెర్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి, ఇన్నమూరి గోపీచంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.

# రణ్‌బీర్ కపూర్ నా ఫేవరేట్ యాక్టర్:మహేష్ బాబు

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన చిత్రం యానిమల్.. రష్మిక మందన్న హీరోయినగా నటించింది.. అనిల్ కపూర్, బాబీడియోల్ ఇతర పాత్రల్లో నటించారు. ఈచిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలకానుంది. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. సూపర్‌స్టార్ మహేష్‌బాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ, యానిమల్‌కు మీరు ఇంతగా ఆదరణ చూపిస్తుంఏ చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా ట్రైలర్ చూశానని, మెంటలొచ్చేసిందన్నారు. ఇంత ఒరిజినల్ ట్రైలర్‌ను నేనుఇప్పటి వరకూ చూడలేదన్నారు. మన స్పూ ర్తిగా ఫీలై చెబుతున్నానని అన్నారు. రణ్‌బీర్‌కు నేను పెద్ద అభిమానిని అని అన్నారు. ఆయనతో ఈ విషయం ఎప్పుడో చెప్పాకానీ, ఆయనసీరియస్‌గా తీసుకోలేదన్నారు. అందుకే ఈ వేదికపై మరోసారి చెబుతున్నానని అన్నారు.. ఆయన ఇండియాలో ది బెస్ట్ యాక్టర్ అని నా అభిప్రాయం అని మహేష్‌బాబు ప్రశంసించారు.. తప్పకుండా బ్లాక్‌బస్టర్‌విజయాన్ని అందుకుంటుందన్నారు. రణ్‌బీర్ కపూర్ మాట్లాడుతూ, నిర్మాతలు భూషణ్, ప్రణయ్, దిల్‌రాజు యానిమల్ యూనిట్‌కు ధన్యవాదాలు అన్నారు. సందీప్‌రెడిన చాలా స్పెషల్‌డైరెక్టర్ అన్నారు.. ఆయనతో వర్క్‌చేయటం ఆనందం కల్గిందన్నారు. అనిల్‌కపూర్‌గారికి ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో సందీప్‌రెడ్డి వంగా, రష్మిక, నిర్మాత భూషణ్‌కుమార్, నిర్మాత దిల్‌రాజు,తెలంగాణ మంత్రి మల్లారెడ్డి,అనిల్‌కపూర్, బాబీడియోల్ మాట్లాడారు.





vaartha.com

లేటెస్ట్ ఫొటో షూట్ ఖుషీకపూర్

# డిసెంబర్ 7న అందరూ ఎంజాయ్ చేయాలి: నాని

నాచురల్‌స్టార్ నాని తాజా చిత్రం 'హాయ్ నాన్న'.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా శౌర్యున్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం విడుదలకు ముందే పెద్ద మ్యూజికల్ హిట్ అవుతోంది.. ఇప్పటికే ఈసినిమాలో మూడు పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి.. తాజాగా మంగళవారం నాలుగోపాట 'ఒడియమ్మను ..' వర్ధమాన్ కాలేజీలో జరిగిన ఈవెంట్‌లోవిడుదల చేశారు. స్టూడెంట్స్‌తోకలిసి హీరో నాని వేదికపై ఒడిమమ్మ పాటకు డ్యాన్స్‌చేశారు.. నాని శ్రుతి హాసన్ ఇద్దరూ తమ గ్రేస్‌ఫుల్ డ్యాన్స్‌మూమెంట్స్‌తో మెస్మరైజ్‌చేశారు. కలర్‌ఫుల్ సెట్‌లో ఈపాటను చిత్రీకరించారు. విజువల్స్ బ్రైట్‌గా ఉన్నాయి.. డిసెంబర్ 31న ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్‌ను జరుపుకునే అద్భుతమైన మూమెంట్‌ను ఈ పాట బ్యూటిఫుల్‌గా సెలబ్రేట్ చేస్తోంది.. ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ, ఇలాంటి ఎనర్జిటిక్ సాంగ్‌ను ఇంత ఎనర్జిటిక్ ఆడియెన్స్ ముందు లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ పాట అందరికీ నచ్చటం ఆనందంగాఉందన్నారు. డిసెంబర్ 7న హాయ్‌నాన్న రిలీజ్ అవుతోందని, ఇది మన సినిమా అన్నారు. అందరూ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శౌర్యున్, నిర్మాత డాక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడారు.. హాయ్ నాన్న పాన్‌ఇండియా స్థాయిలో రూపొందించారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బేబి కియారా ఖన్నా కీలకపాత్రలోనటిస్తోంది. మోహన్‌చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు. డిసెంబర్7న తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కాబోతోంది.



# పూర్వీకులకు నివాళిగా 'రజాకార్'

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్‌వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రం రజాకార్.. మంగళవారం ఈసినిమా నుంచి పోతుగడ్డ మీద.. సాంగ్‌ను విడుదలచేశారు.. హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్ పోతిరెడ్డి అంజిరెడ్డి, దర్శకుడు యాటా సత్యనారాయణ, అనుష్య త్రిపాఠి, ప్రొడక్షన్‌డిజైనర్ తిరుమల



తిరుపతి, సంగీత దర్శకుడు భీమ్స్‌సిసిరోలియో తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు యాటా సత్యనారాయణ మాట్లాడుతూ, సుద్దాల హనుమంత, జానకమ్మ వంటి పోరాట యోధుల ఉగ్గు పాటలతోపెరిగామని, సినిమా తీస్తున్నంతసేపు కళ్లలో ఎమోషన్, గుండెల్లో ఆవేశం వదలై పారుతుందన్నారు.. ఇవాళ స్టేజ్‌పై సుద్ధాల అశోక్ తేజ, బీమ్స్ గార్లు కావాలనే ఎమోషనల్ కాలేదన్నారు. మా పూర్వీకుల చరిత్రలో అంత ఆవేదన నిండిఉందన్నారు. ఈచిత్రంలో బాబీ సింహా నటన చూస్తే ఆశ్చర్యపోతారన్నారు. తనలో కొత్త నటుడినిచూస్తారన్నారు. అనుష్య త్రిపాఠి బాగా చేసిందన్నారు. సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపార.కార్యక్రమంలో బాబీ సింహా, సుద్ధాల అశోక్‌తేజ, హీరోయిన్ అనుష్య త్రిపాఠి తదితరులు మాట్లాడారు.

# రాజేంప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో 'షష్టిపూర్తి'

రూపేష్ హీరోగా ఎంఎఎ ఎఎఐ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా షష్టిపూర్తి.. రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులు. క్లాసిక్ ఫిల్మ్ లేడీస్ టైలర్ విడుదలై 37 సంవత్సరాల తర్వాత వాళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది.. ఆకాంక్షా సింగ్ హీరోయిన్. పవన్ ప్రభ దర్శకుడు.. రూపేష్‌చౌదరి నిర్మాత. సినిమా చిత్రీకరణ 80శాతం పూర్తయింది. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, పిల్లలు ఎవరైనా తమ తల్లిదండ్రులు పెళ్లి చూడలేరు. షష్టిపూర్తి ద్వారా ఆ లోటను తీర్చుకునే అవకాశాన్ని భగవంతుడు కల్పించాడని అన్నారు. ఈ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమన్నారు. కొంత టాకీ, ఇంపార్టెంట్ యాక్షన్ సీన్ ఒకటి బ్యాలెన్స్ ఉందన్నారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా షూటింగ్ జరిగిందన్నారు. కార్యక్రమంలో నిర్మాత, హీరో రూపేష్ మాట్లాడుతూ, కుటుంబ బంధాలు, విలువల గురించి రూపొందిన చిత్రమన్నారు.



# రష్మిక మందన్న 'ది గర్ల్ ఫ్రెండ్' ప్రారంభం

నేషనల్ క్రష్ రష్మికమందన్న లీడ్‌రోల్‌లో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో రాహుల్ రవీంద్రన్‌డైరెక్టు చేస్తున్న చిత్రం ది గర్ల్ ఫ్రెండ్. అనౌన్‌మెంట్ నుంచే సినీ ప్రియుల్లో ఆసక్తిని కల్గించింది.. ఈసినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో రూపొందిస్తునాననరు.. విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మాతలు..



ఈసినిమా కార్తీక పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్‌ఇచ్చారు.. స్టార్ డైరెక్టర్ మారుతి కెమెరా స్విచ్చాన్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ సాయి రాజేష్ తొలిసన్నివేశానికి దర్శకత్వం వహించారు. వైవిధ్యమైన ప్రేమకథతో తెరకెక్కుతోంది.. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.

# 'హను-మాన్' నుంచి మరోపాట

దర్శకుడు ప్రశాంత్ వర్మ, హను-మాన్‌టీం తేజ సజ్జ లీడ్‌రోల్ నటించిన ఒరిజినల్ సూపర్‌హీరో చిత్రం హను-మాన్.. రెండో పాట సూపర్‌హీరో హనుమాన్‌ను లాంచ్ చేసిప్రమోషన్స్‌లో దూకుడుపెంచారు.. బాలల దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ పాట చిన్నారులతో పాటు పెద్దలను కూడ ఆకట్టుకుంది.. మంగళవారం హనుమాన్ టీం చిత్రంలోని మూడవ సింగిల్ 'ఆవకాయ ఆంజనేయ..'సాంగ్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు.. మాసీ బీట్‌లతోకూడిన ఈ గ్రూవీ ఫోక్ సాంగ్‌ను అనుదీప్ దేవ్ అద్భుతంగా స్వరపరిచారు.. అమృత అయ్యర్‌తపాటు వయసుమళ్లిన మరో మహిళ ఆవకాయ ఊరగాయను సిద్ధం చేస్తున్న సన్నివేశంతో పాత్ర ప్రారంభమవుతుంది. హనుమాన్ చాలీసా భక్తిగీతం అయితే.. సూపర్ హీరో హనుమాన్ హిలేరియస్ సాంగ్, మూడవ పాట ఆవకాయ ఆంజనేయ..ఫోక్ నెంబర్.. ఈ ఆల్బమ్‌లో విభిన్న జానర్ల పాటలుంటాయి.. ఈసందర్భంగా హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, ఇదొక ఎమోషన్..అలాంటి కల్చర్‌ను కమర్షియల్ వేలో చాలా



గొపనపగా చూపించటానికి ప్రశాంత్‌గారు ప్రయత్నించారన్నారు. ఈసంక్రాంతికి హనుమాన్ థియేటర్ల లోకి రాబోతోందని తెలిపారు. ఈ పండక్కి హనుమాన్‌తో పండగ చేసుకుందాం అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు ప్రశాంత్ వర్మ, సంగీత దర్శకుడు అనుదీప్ మాట్లాడారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. హను-మాన్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్ సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ మూవీగా విడుదల కానుంది.

# అందరికీ నచ్చే అంశాలతో తీశాం:

**క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో క్లూస్ టీం ప్రాముఖ్యతను చూపించేలా తెరకెక్కిన చిత్రం అధర్వ... ఈమూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గోఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు.. ఈమూవీలో కార్తీక్‌రాజు, సిమ్రాన్‌చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రానికి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహించారు.. సుభాష్‌నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు.. డిసెంబర్1న ఈచిత్రం థియేటర్లలోకి రానుంది. ఈనేపథ్యంలో చిత్ర నిర్మాత సుభాష్ నూతలపాటి మీడియాతో మాట్లాడారు.**



**ఈ ప్రాజెక్టు మీ దగ్గరకు ఎలా వచ్చింది? జర్నీ ఎలా సాగింది?**

మహేష్‌రెడ్డిగారు నాకు కథ నెరేట్ చేసిన విధానం నచ్చింది.. ఎంతో థ్రిల్లింగ్‌గా అన్పించింది.. క్లూస్ డిపార్ట్‌మెంట్ గురించి బాగా చెప్పారు. కథ నచ్చటంతో సిని మాను స్టార్ట్ చేశాం.

**మీకు సినిమా నేపథ్యం ఉందా? ఇంతకు ముందు ఏమైనా సినిమాలు నిర్మించారా?**

నేను యూకెలో ఉంటాను.. వెకేషన్ కోసం వచ్చినపుడు మా నాన్న ఆల్‌రెడీన సినిమాను తీస్తున్నారు. ఇంతకు ముందు వేరే బ్యానర్‌లో ఓసినిమాను కూడ చేశాం.. మాకు అధర్వ రెండో చిత్రం.

**ఈచిత్రంలో మీకు నచ్చిన పాయింట్స్ ఏంటి?**

ప్రస్తుతం అందరూ థ్రిల్లర్ మూవీస్‌ను ఇష్టపడుతున్నారు.. ఇందులో సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలుంటాయి.. క్లూస్‌టీం డిపార్ట్‌మెంట్ మీద ఇంతవరకు సినిమా రాలేదు. వారు చేసే పనిని ఇందులో మరింత డీటైలింగ్‌గా చూపిస్తాం.. ప్రతి పది నిముషాలకు ఓ ట్విస్ట్ ఉంటుంది.

**అనుకున్న బడ్జెట్‌లో తెరకెక్కించారా?**

ప్రతిసినిమాకు బడ్జెట్ పెరుగుతూనే ఉంటుంది. అయితేసినిమాను మరింత బాగా తీయాలనే ఉద్దేశనయంతోనేఖర్చుపెడతాం.. ఈసినిమాకోసం స్పెషల్ సెట్స్ వేశాం.. వాటి గురించిఇపుడే చెప్పలేం. .సినిమా చూస్తే తెలుస్తుంది.

**మీ ఫ్యామిలీ ఈచిత్రాన్ని వీక్షించిందా? వారికి ఏ పాయింట్స్ నచ్చాయి?**

అధర్వ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి.. అన్ని రకాల జానర్లు ఇందులోఉంటాయి.. ఒక్కొక్కరికి ఒక్కో పాయింట్ నచ్చింది.. ముఖ్యంగా ట్విస్టులు అందరినీ ఆకట్టుకున్నాయి.

# 'కంటెంట్ ఉంటే ఆడియెన్స్ ఆదరిస్తారు'



**కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాష్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ఉపేంద్రగాడి అడ్డా చిత్రం డిసెంబర్ 1న విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో కంచర్ల ఉపేంద్ర మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

కొత్తగా పరిచయం కాబోతున్న నన్ను హీరోగా పెట్టి, మా నాన్న ఐదు సినిమాలు ఒకేసారి తీస్తుండటం నా అదృష్టం... తప్పకుండా నా ప్రతిభను నిరూపించుకుంటాను.. ఒక కొత్త హీరో ప్రేక్షకులకు దగ్గరయ్యే అన్ని అంశాలు ఇందులోఉన్నాయి.. ఓరోజు వైజాగ్ కళాకారుల పిక్నిక్‌కు చీఫ్ గెస్ట్‌గావెళ్లాను.. అక్కడ నన్నుచూసి ఓ దర్శకుడు కథ చెప్పటం, సినిమా లోకి రావటం జరిగింది.. సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టినరోజు నాడు నా మొదటి సినిమామొదలైంది.. ఆ తర్వాత అక్టోబర్‌లోమరో సినిమా స్టార్ట్ అయ్యింది. ఇక ఉపేంద్రగాడి అడ్డా యూత్‌ఫుల్ మాస్ ఎం టర్‌టైనర్‌గా రూపొందించాం.. ప్రతిఒక్కరూ కనెక్ట్ అవుతారు. సోషల్ మీడియాను యూజ్ చేసేవారు కూడ ఈసినిమా గురిం చి తెలుసు కుంటారు. నా సినిమాలో నా పేరు ఉపేంద్ర. నను పుట్టిన అడ్డాలో కథ మొదలవుతుంది.. అందుకే ఆ టైటిల్‌పెట్టాం.. కథ పరంగా డిమాండ్ కూడ చేసింది.. నాచుట్టూనే కథ తిరుగుతుంది.. ఇందులో ఓ చక్కటి సందేశం కూడ ఉంది. ఫోన్ ఉంటే, దాన్ని యూజ్ చేసుకునే విధానంలో ఎటువంటి మంచి చెడులు అనేవిచూశాం. మహిళలు ఏవిధంగా వీటిని యూజ్ చేస్తున్నారు. ఇక సమాజంలో విలువలు ఏ విధంగా ఉటాయి అనేవి చూపించాం.. వైజాగ్‌సత్యానంద్‌గారి వద్ద నటన కొద్దిగా నేర్చుకున్నా.. ఆ తర్వాత నా కొచ్చిన కాన్ఫిడెంట్‌తో ముందుకు సాగాను.. 11 సినిమాలు చేయాలని నాన్నగారు నియమం పెట్టుకున్నారు. ఇప్పటికే నాలుగు సినిమాలు 70శాతం పూర్తయ్యాయి.. కొత్త దర్శకులను, నటీనటులను ప్రోత్సహించాలనే నిర్మాణ సంస్థను స్థాపించాం..

# 'ఎం4ఎం' (మోటివ్ ఫర్ మర్డర్) టైటిల్ టీజర్

నిర్మాత మెహన్ వడ్లపట్ల దర్శకులుగా మారి ఎం4ఎం అనేసినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంలో హీరోయిన్‌గా జో శర్మ (యుఎస్ఎ), సంబీత్ ఆచార్య హీరోగా నటిస్తున్నారు.. ఈసినామాకు మోహన్ వడ్లపట్ల, జోశర్మ, రాహుల్ అడబాల కథను అందించారు.. మోహన్ మీడియా క్రియేషన్స్ జో శర్మ మెక్విన్ గ్రూప్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మించారు.. తాజాగా ఈచిత్రం నుంచి టైటిల్ టీజర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. ఇండస్ట్రీలో సక్సెస్,ఫెయిల్యూర్‌లు అనేది కామన్ అన్నారు. దర్శకుడిగా మారి మోహన్ తెరకెక్కించిన ఈచిత్రాన్ని తీశారన్నారు. టీజర్ ఆసక్తిగా ఉందన్నారు. మంచి సినిమాలను ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తూనే ఉన్నారని తెలిపారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. జోశర్మ, ఎంఆర్‌సి చౌదరి, మోహన్ వడ్లపట్ల, రాహుల్ అడబాల తదితరులు మాట్లాడారు..





# జీవితానికి లక్ష్యం ఉండాలి..

**జీవితానికి లక్ష్యం ఉండాలి..దాన్ని చేరుకునే దారి ఎంత కష్టమైనా సరే! కష్టపడే తత్వం, మన మీద మనకి నమ్మకం ఉంటే చాలు.. విజయంమనదే అంటోంది దుగ్గిరాలకు చెందిన**

కొలగాని అపూర్వ.

ఆడపిల్లవు..వ్యాపారమెందుకు హాయిగా ఉద్యోగం చేసుకో అని సలహా ఇచ్చారందరూ! అమెరికానో, ఆస్ట్రేలియానో వెళ్తే.. జీవితంలో స్థిరపడిపోవచ్చనీ సూచించారు. కానీ, ఆమె మాత్రం తనకాళ్లపై తాను నిలబడాలనుకుంది. చేసే పని నలుగురికి ఉపయోగపడాలనుకుంది. ఆ ప్రయత్నంలోనే 'భ్రమరి' పేరుతో సహజ సౌందర్య ఉత్పత్తుల తయారీ మొదలుపెట్టింది. ఆ ప్రయాణం.. అందంగా కనిపించాలని ఎవరికుండదు చెప్పండి! అలాగని ఏది పడితే అది వాడేస్తే.. ప్రయోజనం మాట అటుంచి ఆరోగ్యానికి ప్రమాదం తప్పదు. ఈ ఆలోచనే రసాయనరహిత సౌందర్య ఉత్పత్తుల తయారీలోకి అడుగుపెట్టడానికి కారణమైంది.

అయితే, అది అనుకున్నంత సులువేం కాదని అర్థం చేసుకోవడానికి నాకు ఎక్కువ కాలమేమీ పట్టలేదు. నేను ఎం.ఫార్మసీ పూర్తి చేశా. చదువయ్యాక కుటీర పరిశ్రమ ప్రారంభించాలనుకుంటున్నా అన్న ఆలోచన

**ఇంటి నుంచే...** అందుకే అమ్మానాన్నలకు స్పష్టంగా నా భవిష్యత్తు లక్ష్యాలను చెప్పా. ఇక కాదనేక చెప్పినప్పుడు 'వ్యాపారంలో బోలెడు సవాళ్లు ఉంటాయి. ఏ అమెరికాలో, ఆస్ట్రేలియాలనో వెళ్తే మంచి భవిష్యత్తు ఉంటుంది. ఇదంతా వద్దు' అంటూ కుటుంబ సభ్యులూ, స్నేహితులూ నాకు నచ్చజెప్పడానికి చాలా ప్రయత్నించారు. నాకు ఏ మాత్రం ఆసక్తి లేదు. ఎందుకంటే ఈ ఆలోచనకు బీజం బీఫార్మసీ చదివే రోజుల్లోనే పడింది. అప్పట్లో ప్రాజెక్టు కోసం ఓ మాత్ర తయారు చేయాల్సి వచ్చింది. ఆ సందర్భంలోనే సౌందర్య ఉత్పత్తుల్లో ఉండే రసాయనాలు శరీరానికి ఎంత హాని చేస్తాయో తెలుసుకున్నా. భవిష్యత్తులో ప్రకృతిహిత పదార్థాలతోనే బ్యూటీ ప్రొడక్ట్స్ చేయాలనీ, అందులోనే కెరియర్ వెతుక్కోవాలనీ నిర్ణయించుకున్నా

పోయారు. నాన్న రాధాకృష్ణ పెట్టుబడికోసం మూడు లక్షల రూపాయలను ఇచ్చి మరీ ప్రోత్సహించారు. వ్యాపారంలో ఒడుదొడుకులు ఎలా ఉంటాయో సూక్ష్మంగా చెప్పారు. దాంతో నాకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లు అయ్యింది. ఆ వెంటనే తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆయూష్ సంస్థ నుంచి లైసెన్సు పొందా. అలా మూడేళ్ల క్రితం 'భ్రమరి' పేరుతో సంస్థని నమోదు చేయించా. ఆపై ఇంటి నుంచే సహజ సౌందర్య ఉత్పత్తుల తయారీ మొదలుపెట్టా. సబ్బులూ, షాంపూలతో పాటు హెయిర్ ఆయిల్, ఫేస్‌వాష్ వంటివెన్నో చేస్తున్నా. వివిధ ప్రయోగాల అనంతరం ఒక్కో ప్రొడక్ట్‌ని అమ్మకానికి తీసుకురావడానికి మూడు నుంచి ఆరునెలల సమయం పడుతుంది. ఇందుకు అవసరమైన ముల్తానీమట్టి, వేప,



బొప్పాయి, కరివేపాకు, గులాబి రేకలు, చార్‌కోల్‌ఖ, స్ట్రాబెర్రీ వంటి వాటిని సేంద్రియంగా సాగుచేసే వివిధ ప్రాంతాల నుంచి తెప్పించుకుంటున్నా. ఇదంతా ఒకెత్తయితే, మార్కెటింగ్ మరో ఎత్తు. వీటిని ప్రజలకు పరిచయం చేయడానికి దాదాపు ఏడాది పాటు కష్టపడ్డా. లాభాలూ అందుకుంటున్నా. ఆడపిల్లలకు చదువయ్యాక ఉద్యోగం ఒకటే కెరియర్ ఆప్షన్ కాదు మరెన్నో లక్ష్యాలు ఉంటాయి. వాటిని అర్థం చేసుకుని ప్రోత్సహిస్తే.. సాధ్యం కాదన్నవన్నీ సాధించి చూపిస్తారు. ❑



# జుట్టు కోసం ఉసిరి !

చలికాలంలో కేవలం చర్మానికే కాదు.. జుట్టుకూ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఈ కాలంలో జుట్టు రాలిపోవడం కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఈ క్రమంలో కింది చిట్కా పాటించాలి.

ఆరు ఉసిరి కాయలు, కప్పు పాలు తీసుకుని బాగా మరిగించాలి. ఉసిరి మెత్తగా అయిన తర్వాత గింజలు తీసేసి ముద్దలూ చేసుకోవాలి. ఈ గుజ్జును జుట్టు కుదుళ్లకు పట్టించాలి. 15 నిమిషాల తర్వాత గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ చిట్కాను పాటిస్తే షాంపూ కూడా అవసరం ఉండదు. ఎందుకంటే పుల్లటి ఉసిరి జుట్టులో ఉండే ధూళి కణాలను పూర్తిగా శుభ్రం చేస్తుంది. అంతేకాదు జుట్టు కొత్త మెరుపుని సంతరించుకుంటుంది. వారానికి కనీసం రెండుసార్లు ఈ ఉసిరి ప్యాక్‌ను జుట్టుకుదుళ్లకు పట్టిస్తే మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

**చుండ్రుకు చెక్ !** చలికాలంలో విరివిగా లభించే వాటిలో ఉసిరి కూడా ఒకటి. ఇందులో విటమిన్‌-సి, ఈ, ఫాస్ఫరస్, ఐరన్, క్యాల్షియం, పీచు, యాంటీ ఆక్సిడెంట్లు.. తదితర పోషకాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇందులోని విటమిన్‌-ఈ జుట్టు పెరుగుదలకు సహకరిస్తే, విటమిన్‌-సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. తద్వారా చుండ్రు లాంటి సమస్యలు తగ్గిపోయి జుట్టు నల్లగా నిగనిగలాడుతుంది. ❑

# అంచనాలొద్దు.. అవకాశం ఇవ్వండి

**పిల్లల భవిష్యత్తుని ఎంతో అందంగా ఊహించుకుంటారు తల్లిదండ్రులు. తమ అంచనాలకు తగ్గట్లు వారు ఉండాలని చిన్నవయసు నుంచే ఎన్నో నేర్పిస్తుంటారు. అయితే, ఇలా భారీగా ఆశలు పెట్టుకుని, ఒత్తిడి చేస్తే మొదటికే మోసం వచ్చే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మరేం చేయాలంటారా?**

అభిరుచుల్ని అలవాటు చేయడం, డ్యాన్సులూ, పాటలు, ఆటలు వంటివి బలవంతంగా అయినా నేర్పించాలనుకోవడం చేస్తుంటారు. ఇవి పిల్లలపై ఒత్తిడిని పెంచేస్తాయి. అందరిమధ్య ఆడుతూ పాడుతూ చిన్నారులు పొందాల్సిన సంతోషాన్ని కోల్పోయిన బాధ వారిని వెంటాడుతుంది. విద్య, వినోదం మధ్య పిల్లలు ఆరోగ్యకరమైన సమతుల్యతను సాధించ గలిగేలా తగిన సమయం ఇస్తే చాలు. సంతోషంగా నేర్చుకుంటారు.



- పిల్లల వయసు, సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకోకుండా మీరు కోరుకున్నట్లు వారు మారిపోవాలనుకోవడం పొరపాటు. అంతే కాదు, స్వయంగా ఆలోచించుకోవడం, ఎదుటివారిని అర్థం చేసుకొనే సామర్థ్యం, భావోద్వేగాల స్వీయ నియంత్రణ వంటివి పిల్లలు ప్రీ స్కూల్ స్థాయిలోనే కలిగి ఉండాలని తల్లిదండ్రులు ఎదురు చూడకూడదు. అభివృద్ధి దశకు మించి వారు భావోద్వేగ పరిపక్వతను ప్రదర్శించాలని కోరుకుంటే మాత్రం పిల్లలపై తీవ్ర ఒత్తిడిని తెచ్చినట్లే స్వేచ్ఛగా గడిపేలా చేస్తూ సరైన పోషణ అందిస్తూ వారి ఎదుగుదలకు తోడ్పడ గలిగితే చాలు విజేతలైనట్లే.
- తమ బిడ్డలు వయసుకు మించిన అద్భుతాలు చేయాలనుకుంటారు కొందరు అమ్మానాన్నలు. ఇందుకోసం కొత్తకొత్త
- కొందరు పెద్దలు పదే పదే తాము చిన్నప్పుడు ఇవన్నీ చేయలేకపోయామనీ, ఒకవేళ పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోలేకపోతే.. పరిణామాలు మారిపోతాయనీ చెబుతూ భయపెడుతుంటారు. ఇలా పదే పదే చెబితే ఏ అంశం పట్లా వారికి ఆసక్తి ఉండదు సరికదా! మీ మాట కూడా వినరు. ఏ పని చేసినా వారి ఇష్టాయిష్టాలనూ తెలుసుకోండి. వయసుకి తగ్గట్లు వారు ఒక్కో మైలు రాయిని చేరుకునేందుకు చేయూతనివ్వండి. శారీరక, మానసిక పరిపక్వత దానంతటదే వస్తుంది. ❑

# శివ తత్వమే జీవిత పరమావధి



'శివ శివ శంకరా! బోళా శంకరా! అది శంకరా! అభయాంకర'! అని శివ నామము పఠిస్తే ఆ బోళాశంకరుడు కనికరిస్తాడు. జీవితంలో కష్టాలు, నష్టాలు దాటి ఆధ్యాత్మిక జీవనం అనే నావలో విహరించాలంటే శివ నామస్మరణే మూలం. శివ నామం సకల పాపహరం. శివుని స్మరించడం వలన పాపాలు తొలగుతాయి. మనసులోని మురికి పోయి ప్రశాంతత వస్తుంది. ప్రతి సోమవారం శివనామం మనసా, వాచా స్మరిస్తూ ఆ భగవంతుని చెంతకు వెళ్లితే ఆయన కోరికలన్నీ ఈడేరుస్తాడు. శివునికి నీవు ఖరీదైన ఏవి చెల్లించవలసిన అవసరం లేదు. ఆయన దగ్గరకు కోరికలు లేని నిండైన మనసుతో వెళ్లి మోకరిస్తే చాలు. అదే ఆయనకు అభిషేకంగా మారుతుంది. నీ నిండైన మనసే ఆయనకు పాలాభిషేకం. శివరాత్రి పర్వదినాన కోవెలలోని శివలింగాన్ని తాకాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతుంటారు. ఆరోజు కోవెలలోని శివలింగాన్ని తాకితేనే పుణ్యం అనే విషయంలో చాలా మంది ఉంటారు. అయితే అది కేవలం భ్రమ. శివుడిని మన ఇళ్లలో ఉండే శివలింగంను కూడా తాకవచ్చు, అభిషేకం చేయవచ్చు. మన తాహతుకు తగ్గట్లు ఓ వెండి, రాగి, స్టీల్ పాత్రలో శివలింగం ఉంచి నోరారా శివ, శివ అని తలుస్తూ ఆ లింగం పై అభిషేకం చేస్తూ ఉంటే చాలు. ఆయన ప్రసన్నుడు అవుతాడు. అసలు పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవడం చాలా సులువు. మనం పెద్ద, పెద్ద మొక్కులు మొక్కనవసరం లేదు. హృదయం నిండా శివుణ్ణి నింపుకుని, శివ అని స్మరిస్తూ చెంబుడు నీరు ఆయన శిరస్సు పై పోసి చేతికందిన పత్రిని ముఖంపై వేస్తేచాలు, ఆ భక్తిత్వరణకు ఆయన ఉప్పొంగిపోయి ప్రసన్ను డవుతాడు. సంతోషంతో కామధేనువును పెరట్లో కట్టేసి, కల్పవృక్షం ఇంటి ముందు పాతేసి వెళతాడట. ఈ విషయం ధూర్జటి తన కాళహస్తీశ్వర మహాత్యంలో ప్రస్తావించాడు. కనుక శివ, శివ అంటూనే ఆయన్ని సంతోషపెట్టవచ్చు. ప్రతి ఒక్కరికి శివతత్వమే జీవిత పరమాధిగా, శివనామ స్మరణే జీవిత లక్ష్యంగా, శివుణ్ణి ప్రసన్నం చేసుకోవడమే నిజమైన జీవిత పరమావధిగా భావించవచ్చు. ❑

ఆధ్యాత్మికం

# హెయిర్ వాష్‌లో జాగ్రత్తలు



ఈ తరహా సిండ్రోమ్ పార్లర్‌లో హెయిర్ వాష్ చేయించుకునేటప్పుడు మాత్రమే కాదు.. దంత పరీక్షలు చేయించుకునేటప్పుడు, టెన్నిస్ ఆడే క్రమంలో, కొన్ని రకాల యోగాసనాలు చేసేటప్పుడు, మధుమేహం-హైపర్‌టెన్షన్.. వంటి అనారోగ్యాలున్నప్పుడు, వంశపారంపర్యంగా.. ఇలాంటి సందర్భాల్లో కూడా ఈ సమస్య తలెత్తచ్చంటున్నారు నిపుణులు. అందుకే ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం అని చెబుతున్నారు. అవేంటంటే..

- మెడను ఎక్కువ సమయం వెనక్కి వంచే పనులు, హెయిర్ వాష్‌లు, మసాజ్‌లకు దూరంగా ఉండడం మంచిది.
- ఒకవేళ పార్లర్లో హెయిర్ వాష్, ఇతర సౌందర్య చికిత్సలు చేసేటప్పుడు మెడను ఎక్కువసేపు మంచాల్సి వస్తే.. దాని న్నసౌకర్యవంతమైన సపోర్ట్‌ని అందించడం, మధ్యమధ్యలో సాధారణ స్థితికి వచ్చి రిలాక్స వడం.. వంటివి చేయడం తప్పనిసరి.
- తలస్నానానికి మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. గోరువెచ్చగా ఉండే నీళ్లను ఉపయోగించాలి.
- పైనపేర్కొన్న అనారోగ్యాలున్న వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడడం మంచిది. ❑





# మనసు దోచే స్టోన్ జ్యుయెలరీ

ఆభరణాలలో రాళ్లు అనగానే మనకు వజ్ర వైఢూర్యాలు గుర్తుకు వస్తుంటాయి. సంప్రదాయ ఆభరణాలలో పొదిగిన రత్నాలు కళ్లముందు కనిపిస్తుంటాయి. కానీ, వేషధారణలో ఇండోవెస్ట్రన్ స్టైల్‌ని ఇష్టపడినట్టే ఆభరణాలనూ వెస్ట్రన్ లుక్‌ను తీసుకువస్తున్నారు డిజైనర్లు. ధరించిన వెస్ట్రన్ డ్రెస్‌కు మరిన్ని హంగులు తీసుకురావడానిక ఇరంగు రంగుల రాళ్లతో ఫ్యాషన్ జ్యువెలరీ రూపుదిఉద్దకుంటోంది. స్టోన్ జ్యువెలరీని ధరించినవారు వెడుకలో ఎక్కడ ఉన్నాస్టార్‌లలా మెరిసిపెతున్నారు.














# ఒంటరి ప్రయాణానికి ప్రణాళిక..

**ఈ తరం ఆడపిల్లల్లో స్థైర్యం కాస్త ఎక్కువే. తమ కాళ్లపై తాము నిలబడాలనుకునేవారి సంఖ్యే కాదు.. ఒంటరి ప్రయాణాలు చేసే మహిళా పర్యటకుల శాతమై పెరిగింది. ఇది మంచి విషయమే అయినా, మన భద్రత విషయంలో మాత్రం ముందు చూపు తప్పనిసరిగా ఉండాల్సిందే. మీ కోసమే ఈ జాగ్రతలు.**

- మీరు విహారానికి ఎక్కడికి వెళ్లాలనుకున్నా సరే, దానికి ముందస్తు ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలి. ఆ ప్రాంతం గురించి మొత్తం సమాచారాన్నీ, ఆన్‌లైన్‌లో సమీక్షలను, ట్రావెల్ గ్రూపుల్లో వివరాలన్నీ గమనించుకోండి. ఇందుకు ఆన్‌లైన్ మ్యాప్‌లు ఉపయోగపడతాయి. కానీ, అక్కడ ఇంటర్నెట్ సౌకర్యం లేకపోతే ఇబ్బంది పడాలి. ఇందుకోసం ముందుగానే రూట్ వివరాలు అర్థమయ్యేలా వాటి ప్రింట్లను వెంట ఉంచుకోండి. వాటిమీద స్థానికంగా ఉండే ఆసుపత్రులు, పోలీస్‌స్టేషన్‌లు. స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన ఫోన్ నంబర్లూ వేసి పెట్టుకోండి.
- . కొత్త ప్రదేశాలకు వెళ్లేటప్పుడు.. మీరు అక్కడికి చీకటిపడకుండానే చేరుకునేలా జాగ్రత్త పడండి. రాత్రివేళ అనుకోని ప్రమాదాలు పొంచి ఉండొచ్చు. ఎక్కడైనా రాత్రి పూట చేయాల్సి వస్తే హాస్టల్స్‌ని ఎంచుకోండి. ఖర్చూ తక్కువ భద్రతా ఉంటుంది.
- మీరెక్కడకు వెళ్లినా.. మీరు ఏ ప్రదేశంలో ఉన్నారు? ఎక్కడ బస చేస్తున్నారు? క్యాబ్ డ్రైవర్ నంబరు, ఫొటో, లైవ్ లొకేషన్.. వంటివాటిని తప్పనిసరిగా ఇంట్లో వాళ్లకు చెప్పండి.
- ఒంటరి ప్రయాణాలు చేసేవారు బస్సు, రైళ్లు.. వంటి ప్రజా రవాణా మార్గాల్ని ఎంచుకోవడం మేలు. ఇక, శానిటరీ ప్యాడ్స్, పవర్ బ్యాంక్, వాటర్ బాటిల్, పెప్పర్ స్ప్రే, అవసరమైన మందులు, తేలికైన దుస్తుల్ని వెంట ఉంచుకోండి. అలానే, నగదు లావాదేవీలకోసం పూర్తిగా కార్డుల మీదే ఆధారపడకుండా.. చేతిలోనూ కొంత మొత్తాన్ని ఉంచుకోండి. ❑



# చన్నీటి స్నానం.. ఎంతో ప్రయోజనం



స్పందన కలిగించి...

రక్త నాళాలను స్పందించేలా చేసే చన్నీటి స్నానం శరీరానికి మనసుకు ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఈ స్పందనతో గుండెకు రక్త సరఫరా చేసే నాళాల్లో పేరుకుపోయే కొవ్వు నిల్వల శాతం తగ్గుముఖం పడుతుందంటున్నారు నిపుణులు. మానసికంగానూ చాలా రకాల ప్రయోజనాలున్నాయి. చన్నీటి స్నానం అలవాటున్నవారు అనారోగ్యానికి దూరంగా ఉన్నట్లు ఎన్నో అధ్యయనాల్లో తేలింది.

సమన్వయం :... మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి పరిస్థితులను ఈ స్నానం మెరుగుపరుస్తుంది. చన్నీటి స్నానంతో శరీరంలో డోపమైన్, సెరటోనిన్ స్థాయులు పెరిగినట్లు పలు అధ్యయనాలు కూడా తేల్చాయి. చన్నీళ్లను ఒంటిపై వేసుకున్న వెంటనే రక్తనాళాలు శరీరాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావడానికి, వెచ్చగా మార్చడానికి ప్రయత్నిస్తాయి. ఇలా చేయడంతో శరీరం అదనపు శక్తిని పొందడమే కాదు, జీవక్రియలన్నీ సమన్వయమడానికి తోడ్పడతాయి.

వ్యాధినిరోధక శక్తి.... నెదర్లాండ్స్‌లో జరిపిన ఓ అధ్యయనం చన్నీటి స్నానం వ్యాధినిరోధక శక్తిని పెంచి, అనారోగ్యాలు దరిచేరకుండా కాపాడుతుందని తేల్చి చెప్పింది. అలాగే ఒత్తిడిని దూరం చేసే హార్మోన్లను విడుదల య్యేలా చేసి మనసు ఉల్లాసంగా మారుసు_ందని మెడికల్ హైపోథీసిస్ జర్నల్‌లో ప్రచురించారు. అయితే ఎక్కువ సమయం చన్నీళ్లలో ఉండకుండా అయిదు నుంచి పది నిమిషాల్లో ప్రచురించారు. అయితే ఎక్కువ సమయం చన్నీళ్లలో ఉండకుండా అయిదు నుంచి పది నిమిషాల్లో స్నానాన్ని ముగిస్తే శారీరక, మానసికారోగ్యాలు మెరుగ్గా ఉంటాయంటున్నారు నిపుణులు. ❑

# వడ్ల ఊకతో అందం



**పాల వర్ణంలో మెరుపులీనే జపాన్ అమ్మా యిల సౌందర్యం వెనుక రహస్యమే. వడ్ల ఊక అట. వందల సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ఆ దేశమహిళల ఆరోగ్యకరమైన చర్మం, అందానికి వారు పాటిస్తున్న మరిన్ని చిట్కాలను కూడా తెలుసుకుందాం.**

- యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉండే వడ్ల ఊక పొడిని జపాన్ మహిళలు ముఖానికి స్క్రబ్బింగ్ చేయడానికి వాడతారు. సౌందర్య లేపనాల్లోనూ విని యోగి స్తారు. ఇది చర్మాన్ని ఆరో గ్యంగా ఉంచు తుంది. వృద్ధా ప్యపు ఛాయల నుదరికి చేరనీయదు.
- ఆహారంలో వాడే రాజ్మా గింజలను అందాన్ని పెంపొందించుకోవడానికి కూడా మీరు ఉపయోగిస్తారు. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ గింజల్లోని సపోనిన్ చర్మ రంధ్రాల్లో మురికిని శుభ్రపరుస్తుంది. రాజ్మా గింజల పేస్ట్‌ని ముఖానికి రాసి రుద్దితే మురికితోపాటు మృతకణాలు దూరమవుతాయి. అలానే ముఖంపై మొటిమలు, నల్లని మచ్చలు వంటివీ తగ్గుతాయి. ❑

# ఐపిఎల్ తరహాలో కొత్త క్రికెట్ లీగ్

## మార్చి 2 నుండి 9 వరకూ జరగనున్న టోర్నీ




**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త:** ఇండియన్ క్రికెట్‌లోకి మరో కొత్త లీగ్ రాబోతున్నది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తరహాలోనే ఈ కొత్త లీగ్ ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది 2024 నుండి లీగ్ ప్రారంభమవుతుందని సంబంధిత వర్గాలు ప్రకటించాయి. టీ 10 ఫార్మాట్‌లో టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్‌ను తీసుకొస్తున్నారు. దీనికి ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పీఎల్) గా పేరు పెట్టారు. ఇందులో ఆరు ఫ్రాంచైజీలు పాల్గోబోతున్నాయి. మహారాష్ట్రకు చెందిన ముంబై, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హైదరాబాద్, కర్నాటకకు చెందిన బెంగుళూరు, తమిళనాడులోని చెన్నై, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, జమ్మూ అండ కశ్మీర్‌కు చెందిన శ్రీనగర్ ఫ్రాంచైజీలు ఇండియన్ సిట్ ప్రీమియర్ లీగ్‌లో ఉండనున్నాయి. ఈ 6 టీములు మొత్తం 19 మ్యాచ్‌లను ఆడతాయి. ప్రతీ జట్టులో 16 మంది ప్లేయర్లు, మరో 6 గురు సపోర్ట్ స్టాఫ్ ఉంటారు. స్టాఫ్‌కు 10 లక్షల రూపాయలను ఫీజుగా నిర్ణయించారు. ప్రతీ ఫ్రాంచైజీ పర్స్ కోటి రూపాయలుగా పేర్కొంది. వేలంలో ప్లేయర్ బేస్ ప్రైస్ 3 లక్షల రూపాయలుగా ఉంటుంది. వచ్చే ఏడాది ఫిబ్రరి 24వ తేదీన వేలం నిర్వహించనున్నారు. మార్చి 2 నుండి 9వ తేదీ వరకూ టోర్నీ జరగనుంది. ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ వెల్లడించిన వివరాల ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడే క్రికెటర్ల మాదిరిగా ఆడాలని కలలు కనే పదుల సంఖ్యలో యువకుల కోసం ఈ చొరవను తీసుకున్నారు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కోశాధికారి ఆశిష్ షెలార్, ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమోల్ కాలేలు ఈ కొత్త ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్‌లో కమిటీ సభ్యులుగా ఉన్నారు.




# సయ్యద్ మోడీ టోర్నీ నుండి వైదొలగిన భారత్ షట్లర్లు

**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త:** భారత్ స్టార్ షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ కీలక టోర్నీ నుండి తప్పుకున్నారు. మంగళవారం ప్రారంభమైన సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నుండి ఈ ఇద్దరూ వైదొలగడం విశేషం. ప్యారిస్ ఒలింపిక్స్-2024 బెర్తుపై గురిపెట్టిన ప్రణయ్, లక్ష్యసేన్‌లు తీరిక లేని షెడ్యూల్ ఉండటంతో దాని నుండి కాసింత విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్న మీదట సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నుండి వైదొలగారు. వచ్చే సీజన్‌లో ప్రణయ్, లక్ష్యసేన్‌లు తమ ర్యాంక్ మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టనున్నారు. మరోవైపు గాయం నుండి కోలుకుంటున్న పివీ సింధు కూడా ఈ టోర్నీలో ఆడటం లేదు. భారత్ నుండి ఆరో సీడ్ కిదాంబి శ్రీకాంత్, ప్రియాన్షు రజావత్, బి సాయి ప్రనీత్, సమీర్ వర్మలు పురుషుల సింగిల్స్‌లో పోటీ పడనున్నారు. శ్రీకాంత్ తొలి రౌండ్‌లో చియా హావో లీ (చైనీస్ తైపీ)తో, దిమిత్ర పనరిన్ (కజకిస్థాన్)తో తలపడనున్నారు. మాజీ వరల్డ్ నంబర్ వన్ సమీర్ వర్మ తొలి మ్యాచ్‌లో వాంగ్ జూ వీ (చూనీస్ తైపీ)ని ఢీకొట్టనున్నాడు. 19వ ఆసియా గేమ్స్ టీమ్ విభాగంలో ప్రణయ్, లక్ష్యసేన్, శ్రీకాంత్ రజతం గెలిచిన విషయం తెలిసిందే. ఫైనల్‌కు ముందు వెన్ను నొప్పితో బాధపడిన ప్రణయ్, తాజగా చైనా మాస్టర్స్ సూపర్ 750 టోర్నీలో సెమీస్ వరకూ వెళ్లాడు. ఇక కెనడా ఓపెన్ విజేత లక్ష్యసేన్ వచ్చే సీజన్‌లో రాణించాలనే పట్టుదలతో ఉన్నాడు.

# అలుపెరుగని వీరుడు

## వెయ్యి వికెట్ల క్లబ్‌లో భారత్ బౌలర్ చావ్లా అరుదైన ఘనత

**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త:** టీమిండియా వెటరన్ ఆటగాడు, స్పిన్నర్ పీయూష్ చావ్లా క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. పోటీ క్రికెట్‌లో 1,000 వికెట్లు తీసి భారత్ గొప్ప బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. ప్రస్తుతం విజయ్ హాజరే ట్రోఫీ ఆడుతున్న ఈ సీనియర్ స్పిన్నర్ అరుణాచల్‌ప్రదేశ్‌తో మూడు వికెట్లు తీసి ఈ మైలు రాయిని అందుకున్నాడు. ఈ రికార్డును ముంబై ఇండియన్స్ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది.




మెగా మైల్ స్టోన్-1001 వికెట్లు పీసీ భాయ్ అంటూ పోస్ట్‌లో పేర్కొన్నారు. 2005 నుండి చావ్లా పోటీ క్రికెట్‌ను ఆడుతున్నాడు. గుజరాత్‌కు చెందిన ఈ లెగ్ స్పిన్నర్ ఫస్ట్ క్లాస్, లిస్ట్ ఎ గేములు ఆడాడు. మొత్తం ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 445 వికెట్లు, లిస్ట్ ఏ క్రికెట్‌లో 254 వికెట్లు, టీ20 క్రికెట్‌లో 302 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం చావ్లా ఖాతాలో 1,001 వికెట్లు ఉన్నాయి. 2006లో ఇంగ్లాండ్‌పై టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్ లోడి అడుగుపెట్టిన చావ్లా, జట్టులో పెద్దగా ప్రభావం చూపించ లేదు. టీమిండియాలో చోటు కోల్పోయినా 17 ఏళ్లుగా తన క్రికెట్ ప్రస్తానాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు. 3 టెస్ట్‌ల్లో 7 వికెట్లు, 25 వన్డేల్లో 35 వికెట్లు తీసుకున్న చావ్లా 7 టీ20లో 4 విరుటేకల సడగొట్టాడు. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మాత్రం చావ్లాకు మంచి రికార్డ్ ఉంది. అలాగే 181 మ్యాచ్‌ల్లో 179 వికెట్లు తీసి టాప్ 5 బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. కోల్ కత్తా నైట్ రైడర్స్ తరపున ఈ లెగ్ స్పిన్నర్ ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్నాడు. 2023లో జరిగిన ఐపీఎల్‌లో చావ్లా 22 వికెట్లు తీసి ముంబై తరపున టాప్ బౌలర్‌గా నిలిచాడు.

# ఆసిస్‌కు పెద్ద షాక్

## టి20 మధ్యలోనే స్వదేశానికి 6గురు ప్లేయర్స్




**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త :** భారత్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో మధ్యలోనే ఆస్ట్రేలియాకు పెద్ద షాక్ తగిలింది. వరుస ఓటములను చవిచూస్తున్న ఆసిస్‌కు ఇది మరో షాక్ తగిలినట్లయింది. సిరీస్ డిసైడర్ అయిన మంగళవారం జరుగుతున్న మూడో టీ20కి ఇద్దరు ఆస్ట్రేలియాకు చెందిన స్టార్ ఆటగాళ్లు దూరం అయ్యారు. వరల్డ్ కప్ జట్టులోని ఆరుగురు ప్లేయర్లు స్వదేశానికి బయలుదేరాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే స్టీవ్ స్మిత్, అడం జంపా మంగళవారమే ఆస్ట్రేలియాకు బయలుదేరగా, మ్యాక్స్‌వెల్, జోష్ ఇంగ్లీష్, మార్మస్ స్టోయినిస్, సియాన్ అబాట్‌లు మంగళవారం జరిగిన మ్యాచ్ తరువాత, ఇంకా రెండు మ్యాచ్‌లు జరగాల్సి ఉండగానే బుధవారం ఆస్ట్రేలియా విమానం ఎక్కనున్నారు. దీంతో భారత్, ఆసిస్ మధ్య జరగాల్సిన రెండు టీ20లకు మంగళవారం ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇప్పటికే రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి 2-0 ఆధిక్యంలో ఉన్న సూర్యకుమార్ సేన సిరీస్‌పై నజర్ వేసింది. గువాహటిలోని బర్సపర స్టేడియంలో మంగశారం 3వ సిరీస్ మ్యాచ్ జరిగింది. కాగా ఆస్ట్రేలియా స్క్వాడ్‌లో మాథ్యూ వేడ్ (కెప్టెన్), టిమ్ డేవిడ్, బెహ్రన్‌డార్ఫ్, తన్వీర్ సంగా, కేన్ రిచర్డ్‌సన్, బెన్ డ్వార్షుస్, నాథ్ ఎల్లిస్, క్రిస్ గ్రీన్, అరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, బెన్ మెక్‌డెర్మాట్, జోష్ ఫిలిపేస ఉన్నారు. కాగా వరల్డ్ కప్ ఫైనల్లో ఓటమి నుండి తెరుకున్న భారత జట్టు టీ20 సిరీస్‌లో ఆసిస్ ఆటగాళ్లను హడలెత్తిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని యువకులతో నిండిన టీమిండియా ఇప్పటికే రెండు టీ20ల్లో ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించింది. ప్రస్తుతం మూడో మ్యాచ్ జరుగుతుండగా, మధ్యలోనే ప్లేయర్లు ఈ నిర్ణయం తీసుకోవడం సంచలనమైంది. వైజాగ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆఖరి బంతికి గెలుపొందిన భారత్, తిరువనంతపురంలో రెండో మ్యాచ్‌ను సైతం ఇరగదీసింది. ఈ నేపథ్యంలో 6 గురు ప్లేయర్లు ఆస్ట్రేలియాకు పయనమవడం చర్చనీయాంశమైంది.

# చాంపియన్స్ ట్రోఫీకి మేమే ఆతిథ్యమిస్తాం

## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు ఐస్‌లాండ్ క్రికెట్ బోర్డు లేఖ

**హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త :** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నేతృత్వంలో జరగనున్న ప్రతిష్టాత్మక చాంపియన్ ట్రోఫి-2025 కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్‌తో సహా పలు దేశాలు ఇష్టపడటం లేదు. దాంతో ఈ టోర్నీ వేదికను పాక్ నుండి తరలిస్తారనే వార్తలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ తమ జట్టును పాక్‌కు పంపించకపోయినట్లయితే అందుకు తమకు తగిన నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ విధంగా పాక్‌లో జరగనున్న చాంపియన్స్‌ట్రోఫి విషయమై రోజు రోజుకూ వివాదాస్పదం కావడంతో ఐస్‌లాండ్ క్రికెట్ బోర్డు దీనిపై స్పందించింది. చాంపియన్ ట్రోఫీ 2025కు తాము ఆతిథ్యాన్ని ఇస్తామని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు ఐస్‌లాండ్ క్రికెట్ బోర్డు మంగళశారం లేఖ రాసింది. చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ హక్కులు తమకు ఇవ్వాలని ఎక్స్ వేదికగా క్రికెట్ కౌన్సిల్‌ను కోరింది. మేము వెనక్కి తగ్గేవాళం కాదు. ఈ రోజు మేము ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చాంపియన్ ట్రోఫీ-2025 ఆతిథ్యం కోసం బిడ్ వేశాం. గ్రెగ్ బార్‌క్లే బృందం ఏం చెప్పుందనే దాని కోసం ఎదురు చూస్తున్నాం అని పేర్కొంది. కాగా షెడ్యూల్ ప్రకారం చాంపియన్స్ ట్రోఫీ-2025కి పాక్ ఆతిధ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ భద్రతా కారణాల దృష్ట్యా భారత్ జట్టును పాకిస్థాన్‌కు పంపబోమని బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) తేల్చిచెప్పింది. మరికొన్ని జట్లు కూడా పాక్ గడ్డపై ఆడేందుకు సిద్ధంగా లేవు. దాంతో అంతర్జాయతీయ క్రికెట్ మండలి ఈ సారి చాంపియన్స్ టోర్నీని తటస్థ వేదికై నిర్వహించే ఆలోచన చేస్తోంది. ఇక వన్డే వరల్డ్ కప్ పాయింట్ల పట్టికలో టాప్-7 స్థానాల్లోని జట్లు నేరుగా చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. వీటిలో భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్ క్రికెట్ జట్లు క్వాలిఫై అయ్యాయి. చివరి రెండు బెర్తుల కోసం శ్రీలంక, నెదర్లాండ్స్ పసికూనలతో పోటీపడనున్నాయి. ఈఏడాది ఆసియా కప్‌నిర్వహణలోనూ అనిశ్చితి నెలకొంది. చివరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి హైబ్రిడ్ మోడల్‌లో శ్రీలంక, పాక్‌లో కొన్ని మ్యాచ్‌లు ఇప్పటికే నిర్వహించింది. ఈ నేపథ్యంలో పాక్‌లో జరపతలపెట్టిన ఛాంపియన్స్‌టోర్నీ నిర్వహణపై సందిగ్ధత నెలకొంది.

# రిలయన్స్ రిటైల్ టర్నోవర్ రూ.8 లక్షల కోట్లు!

**ముంబై, నవంబరు 28:** ఆసియాలోనే సంపన్నుడైనముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్‌ను విస్తరిస్తూ మార్కెట్‌ను ఏలుతున్నారు. నెమ్మదిగా ఆయన వ్యాపార బాధ్యతలు తన పిల్లలకు అప్పగిస్తున్నారు. అందులో ఇషా అంబానీ తండ్రికి తగ్గ తనయగా గుర్తింపు పొందుతోంది. ఇషా రిలయన్స్ రిటైల్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి కంపెనీని దశల వారీగా విస్తరిస్తూ ప్రస్తుతం రూ.8 లక్షల కోట్ల కంపెనీగా మలిచింది. కంపెనీ అనేక ప్రఖ్యాత విదేశీ బ్రాండ్లను దేశీయ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. దాదాపు 7వేల టౌన్‌ల్లో సుమారు 18వేల స్టోర్లతో దూసుకెళ్తున్న రిలయన్స్ రిటైల్ అభివృద్ధి వెనుక ఇషా అంబానీతో పాటు కంపెనీలో ఉన్నత స్థానంలోని వ్యక్తుల కృషి ఎంతో ఉందని ఆమె తెలిపారు. ఇప్పటికే బర్‌బెరీ, స్టీవ్ మాడెన్, అర్మానీ, బాలెన్సియాగా వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లతో రిలయన్స్ జతకట్టడానికి ఇషా అంబానీ ఎంతో కృషి చేసింది. రోజూ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ కంపెనీకి సారథిగాఉండడం కొంత కష్టమైన పని. అయితే కంపెనీలో కీలక నిర్ణయాలు తీసుకునే కొందరు విశ్వసనీయ సహాయకులను ఆమె నియమించుకున్నారు. రిలయన్స్ రిటైల్ కన్జూమర్ ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్, గ్రాసరీ, ఫార్మా రిటైల్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ తన మొదటి స్టోర్‌ను హైదరాబాద్‌లోనే ప్రారంభించింది. 2020లో అమెరికా పెట్టుబడి సంస్థ సిల్వర్‌లేక్ 1.75 శాతం వాటాను రూ.7500 కోట్లకు కొనుగోలు చేసింది. కంపెనీలో కెకెఆర్ సంస్థ 1.28 శాతం వాటా కలిగి ఉంది. 2021లో ఫ్యూచర్‌గ్రూప్‌నకు చెందిన రిటైల్, హోల్‌సేల్, లాజిస్టిక్స్, వేర్‌హౌజింగ్ బిజినెస్‌ను రూ.24,713 కోట్లకు కొనుగోలు చేసింది. రిలయన్స్ రిటైల్ గత సంవత్సరం ఏకంగా 3,300 స్టోర్లను ప్రారంభించింది. 78 కోట్ల మంది ఈ స్టోర్లను కస్టమర్లు సందర్శిస్తుండగా, 100 కోట్ల లావాదేవీలు జరుగుతు న్నాయి. దీంతో కంపెనీ ప్రపంచంలో అత్యధికంగా ప్రజలు సందర్శిస్తున్న టాప్-10 రిటైల్ కంపెనీల్లో ఒకటిగానిలిచింది. రిలయన్స్‌రిటైల్ గత రెండేళ్ల కాలంలో ఏకంగా రూ.82,646 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. ప్రస్తుతం దేశంలో 7వేల టౌన్‌ల్లో మొత్తం రూ.18వేల రిటైల్ స్టోర్లను కలిగి ఉంది. కంపెనీల్లో 2.45 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్లు సమాచారం. ఇషా కంపెనీ పగ్గాలు చేపట్టిన తర్వాత రిలయన్స్ రిటైల్ విలువ భారీగా పెరిగింది.




# వాహన విక్రయాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఈ పండుగ సీజన్లో వాహన రిటైల్ విక్రయాలు రికార్డుస్థాయిలో నమోదయ్యాయని ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య 'ఫాడా' వెల్లడించింది. ఒక్క ట్రాక్టర్లు మినహాయించి అన్ని విభాగాల అమ్మకాల్లో గణనీయ వృద్ధి నమోదైనట్లు తెలిపింది. నవరాత్రితో మొదలై ధన త్రయోదశి తర్వాత 15 రోజుల వరకు కొనసాగే 42 రోజుల పండుగ సీజన్‌లో మొత్తం వాహన విక్రయాలు 19 శాతం పెరిగాయి. క్రితం యేడాది 31,95,213 యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈ సారి ఆ సంఖ్య 37,93,584 యూనిట్లకు చేరింది. ప్రయాణికుల వాహన విక్రయాలు 4,96,047 యూనిట్ల నుంచి 10 శాతం పెరిగి 5,47,246 యూనిట్లకు చేరాయి. సీజన్ మొదట్లో ఈ విభాగంలో విక్రయాలు స్తబ్దుగా ఉన్నప్పటికీ, దీపావళి నుంచి పుంజుకున్నాయని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. ఈ విభాగంలో ఎస్‌యువిలకు అత్యధిక గిరాకీ లభించినట్లు పేర్కొన్నారు. కొత్త ద్విచక్ర వాహన విక్రయాల్లోనూ 21శాతం వృద్ధి నమోదైంది. క్రితం యేడాది 23,96,665 యూనిట్లు అమ్ముడుకాగా, ఈసారి 28,93,107 యూనిట్లకు చేరాయి. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకోవడంతో ఈ విభాగంలో రికార్డు స్థాయి విక్రయాలు నమోదైనట్లు ఫాడా తెలిపింది. వాణిజ్య వాహన విక్రయాలు ఎనిమిది శాతం పెరిగి 1,23,784 యూనిట్లకు చేరాయి. త్రీవీలర్ల రిజిస్ట్రేషన్లు 1,01,052 యూనిట్ల నుంచి 41శాతం పెరిగి 1,4,875 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల విక్రయాలు 86,951 యూనిట్ల నుంచి 86,572 యూనిట్లకు తగ్గాయి. ఈ ఒక్క విభాగపు అమ్మకాల్లోనే స్వలనప క్షీణత నమోదైంది. నవరాత్రి సమయంలో 8.3శాతం తక్కువ విక్రయాలు జరిగినప్పటికీ, క్రమంగా పుంజుకున్నాయి.



# డిసెంబర్ నుంచి మారిపోతున్న సిమ్‌కార్డు రూల్స్..

**ముంబై, నవంబరు 28:** మారిన ఆధునిక జీవితంలో మొబైల్ ఫోన్ అంతర్గత భాగంగా మారిపోయింది. ప్రతి ఒక్కరి ఇంట్లో మనుషుల కంటే ఫోన్ల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. పైగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు పొందాలన్నా అందుకు మొబైల్ నంబర్ తప్పనిసరిగా మారిపోయింది. ఈ క్రమంలో డిసెంబరు 1, 2023 నుంచి దేశంలో సిమ్ కార్డు నియమాలు మారిపోతున్నాయి. మీరు కొత్త సిమ్‌కార్డు కొనాలనుకుంటున్నట్లయితే ఈ మారిన నిబంధనలు తప్పక తెలుసుకోవాలి. దేశంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న నకిలీ సిమ్ మోసాలను అరికట్టేందుకు టెలికమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ వీటిని ప్రవేశపెడుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న స్కామ్ కేసులను అరికట్టేందుకు ఇవి డిసెంబర్ నుంచి అమల్లోకి వస్తున్నాయి. ఈ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు, జైలు శిక్ష నుంచి చర్యలను ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తోంది. సిమ్ కార్డులను విక్రయించే డీలర్లు దీనికోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అలాగే వీరి పోలీస్ వెరిఫికేషన్ బాధ్యత సంబంధిత టెలికం ఆపరేటర్‌పైనే ఉంటుంది. దీనిని గనుక పాటించకపోతే రూ.10లక్షల జరిమానా విధించబడుతుంది. కస్టమర్లు తమ ప్రస్తుత నంబర్‌ల కోసం సిమ్‌కార్డ్‌లను కొనుగోలు చేస్తే, ఆధార్ స్కానింగ్, డెమోగ్రాఫిక్ డేటా సేకరణ తప్పనిసరి. కొత్త నిబంధనల ప్రకారం, పెద్ద మొత్తంలో సిమ్‌కార్డుల జారీ వ్యాపార కనెక్షన్లపై మాత్రమే ఉంటుంది. ఇదే క్రమంలో ఒక వ్యక్తి గతంలో మాదిరిగా ఒక ఐడిపై 9 సిమ్ కార్డులను పొందేందుకు అనుమతి ఉంటుంది. ఎవరిదైనా కార్డు సేవలను పూర్తిగా నిలిపివేసినట్లయితే ఆ నంబరు 90 రోజుల వ్యవధి తర్వాత మాత్రమే మరొక వ్యక్తికి ఇవ్వడం జరుగుతుంది. కొత్త నిబంధనలకు లోబడి ఉండడానికి సిమ్ అమ్మకం విక్రేతలు నవంబరు 30లోపు నమోదు చేసుకోవాలి. వీటిని ఉల్లంఘిస్తే రూ.10 లక్షల వరకు జరిమానా, జైలు శిక్షపడే అవకాశం ఉంది.



# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 28:** ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు సమయం గడిచేకొద్దీ లాభాల బాటపట్టాయి. అదానీగ్రూప్ షేర్ల విజృంభణతో సూచీలు సూపర్ ర్యాలీని కొనసాగించాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 204 పాయింట్లు, సూచి నిఫ్టీ 95 పాయింట్ల లాభంలో నిలిచాయి. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 112పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 228పాయింట్ల లాభంతో తమ ప్రయాణాన్ని ముగించాయి. అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీలు సుప్రీంకోర్టు ప్రకటన తర్వాత భారీ ర్యాలీని నమోదు చేశాయి. దీంతో ఒక్కరోజులోనే అదానీ గ్రూప్ మార్కెట్ విలువ దాదాపు 15 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ఇదే సమయంలో రాజీవ్ జైన్ జిక్యూజి పార్ట్నర్స్ కొన్నిగంటల్లోనే రూ.3వేల కోట్ల లాభాన్ని పొందింది. ఎన్ఎస్ఇలో అదానీఎంటర్‌ప్రైజెస్, అదానీపోర్ట్స్, టాటామోటార్స్, బిపిసిఎల్, కోల్ ఇండియా, ఓఎన్‌జిసి, బజాజ్ ఫిన్ సర్వ్, హీరో మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, గ్రాసిమ్ ఇండియా, హిండాల్కో, బజాజ్ ఆటో, బ్రిటానియా, ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, యుపిఎల్, విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ సహా మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో సిప్లా, అపోలో హాస్పిటల్స్, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, ఐటిసి, ఐషర్‌మోటార్స్, పవర్‌గ్రిడ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, దివీస్‌ల్యాబ్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం


# ఆన్‌లైన్ మోసాలకు చెక్!

**న్యూఢిల్లీ, నవంబరు 28:** పెరుగుతున్న ఆన్‌లైన్ లావాదేవీల మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం సరికొత్త వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇద్దరు వ్యక్తుల మధ్య ఒకస్థాయి మొత్తానికి మించి జరిగే తొలి లావాదేవీని నిర్దిష్ట సమయం పాటు నిలిపి ఉంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏమైనా తప్పు జరిగినట్లు గుర్తిస్తే ఆ సమయంలో ట్రాన్సాక్షన్‌ను రద్దు చేసుకునే వెసులుబాటు ఉంటుందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు కీలక ప్రభుత్వ అధికారులు వెల్లడించినట్లు ఒక నివేదిక తెలిపింది. ఈ కొత్త విధానం వల్ల డిజిటల్ లావాదేవీల విషయంలో కొంత జాప్యం జరిగే అవకాశం ఉంది. అయినప్పటికీ సైబర్ మోసాలను అరికట్టేందుకు ఈ చర్య తప్పదనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు నాలుగు గంటల వ్యవధి తర్వాతే ట్రాన్సాక్షన్‌ను ప్రాసెస్‌చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే రిటైల్ లావాదేవీల్లో ఇబ్బందిలేకుండా రూ.2వేల కంటే ఎక్కువ మొత్తం చెల్లింపులకు మాత్రం నాలుగు గంటల వ్యవధి నిబంధనను వర్తింపచేయనున్నట్లు తెలుస్తోంది. ఐఎంపిఎస్, ఆర్‌టిజిఎస్, నెఫ్ట్‌తో పాటు యుపిఐ చెల్లింపులకు కూడా ఈ కొత్త నిబంధనను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటికే కొత్తగా క్రియేట్ చేసిన అకౌంట్‌లకు ఈ నిబంధన అమల్లో ఉన్న విషయం విదితమే. కొత్తగా యుపిఐ ఖాతా తెరిచినప్పుడు తొలి 24 గంటల్లో రూ.50వేలు మాత్రమే పంపగలం. కానీ తాజాగా ప్రభుత్వ యోచనలో ఉన్న ప్రణాళిక ప్రకారం గత చరిత్రతో సంబంధం లేకుండా ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే తొలి లావాదేవీలన్నింటికీ నాలుగు గంటల వ్యవధి నిబంధనను వర్తింపచేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ నిబంధనపై ఎప్పటి నుంచో చర్చ జరుగుతోందని అధికారులు తెలిపారు. కానీ ఇటీవల యూకో బ్యాంకు ఖాతాదారుల అకౌంట్లలో పొరపాటున రూ.820 కోట్లు జమ అయిన ఉదంతంతో ప్రభుత్వం అప్రమత్త మైనట్లు పేర్కొంది.



# 5యేళ్ల తర్వాత లాభాల్లోకి భారత్ పే..

**ముంబై, నవంబరు 28:** ప్రారంభమైన 5యేళ్ల తర్వాత ఫిన్ టెక్ పేమెంట్స్ స్టార్టప్ కంపెనీ భారత్ పే తొలిసారిగా లాభాలను నమోదు చేసింది. అక్టోబరులో కంపెనీ ఎబిటా పాజిటివ్ అంకెలను నమోదు చేసింది. అంటే పన్నులు, వడ్డీలు, డిప్రీసియేషన్ తగ్గింపులకు ముందు లాభాలు నమోదయ్యాయి. కంపెనీ చెల్లింపుల వ్యాపారంలో గణనీయమైన వృద్ధి కారణంగా గత యేడాదితో పోలిస్తే 31శాతం పెరిగింది. దీంతో వార్షిక ఆదాయం రూ.1500 కోట్లకు చేరుకున్నట్లు యూనికార్న్ ప్రకటించింది. 2023లో నెలకు సగటున రూ.60 కోట్లు నగదు కరిగిపోవటాన్ని కంపెనీ గణనీయంగా తగ్గించుకున్నట్లు తెలుస్తోంది. రాబోయే నెలల్లో సైతం కంపెనీ ఇదే వేగంతో వృద్ధిని కొనసాగిస్తుందని యాజమాన్యం ఆశాజనంగా ఉంది. ఈ విజయంపై భారత్‌పే సిఎఫ్ఒ స్పందిస్తూ అక్టోబరు తమకు గొప్ప నెలగా నిలుస్తుందని అన్నారు. ప్లాట్‌ఫారమ్‌లో రుణాలను అందించడం ద్వారా గణనీయమైన వృద్ధిని సాధించగలిగినట్లు పేర్కొన్నారు. అక్టోబర్‌లో కంపెనీ దాని ఎన్‌బిఎఫ్‌సి భాగస్వాముల ద్వారా వ్యాపారులకు రూ.640 కోట్లకు పైగారుణలను అందించింది. రుణ సేవలను తొలిసారిగా కంపెనీ 2019లో ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తంగా రూ.12,400 కోట్లకుపైగా రుణాలను అందించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.